


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 14 జనవరి 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 81
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుద్ధ తదియ మ.12.19, ధనిష్ఠ మ.2.52 వర్జ్యం రా.9.34 నుండి 11.03 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు, దుర్ముహూర్తం సా.4.12 నుంచి 4.56 వరకు

## విజయవాడ సీఐడీ కార్యాలయానికి
# చంద్రబాబు



2 లో

### స్కిల్ కేసులో ఈ నెల 16న సుప్రీంకోర్టు తీర్పు

● టీడీపీ అధినేతపై స్కిల్ కేసు ● ఐఆర్ఆర్, మద్యం, ఉచిత ఇసుక కేసుల్లో అధికారులకు ష్యూరిటీ, బాండ్స్ సమర్పణ ● గత అక్టోబర్ 20న తుది విచారణ ● సెక్షన్ 17ఏ వర్తింపుపై వాదనలు విన్న సుప్రీంకోర్టు ● తీర్పును రిజర్వ్‌లో ఉంచిన అత్యున్నత న్యాయస్థానం

టీడీపీ అధినేత చంద్రబాబు శనివారం విజయవాడ సీఐడీ కార్యాలయానికి వెళ్లారు. హైదరాబాద్ నుంచి గన్నవరం చేరుకున్న ఆయనకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. అనంతరం నేరుగా ఏపీ సీఐడీ కార్యాలయానికి వెళ్లారు. ఇన్నర్ రింగ్ రోడ్డు , మద్యం, ఉచిత ఇసుక కేసుల్లో చంద్రబాబుకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. వారంలోపు రూ.లక్ష చొప్పున ఇద్దరు పూచీకత్తు సమర్పించాలని ఆదేశించింది. దర్యాప్తును ప్రభావితం చేసేలా వ్యాఖ్యలు చెయ్యొద్దని సూచించింది. ఈ క్రమంలో చంద్రబాబు ఉచిత ఇసుక కేసులో సీఐడీ కార్యాలయానికి వెళ్లి అధికారులు పూచీకత్తు, బాండ్ సమర్పించారు.



2 లో


## తైవాన్‌లో అధ్యక్ష ఎన్నికలు

● చైనాతో ఉద్రిక్తతల వేళ ● ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్న ఎన్నికలు

శాశ్వత స్వతంత్ర దేశంగా ప్రకటించుకునేందుకు ప్రయత్నిస్తున్న తైవాన్‌లో అధ్యక్ష ఎన్నికలు జరిగాయి. శనివారం ఉదయం 8 గంటలకు పోలింగ్ మొదలై.. సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది.

# త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్

● మంత్రి బొత్స వెల్లడి ● సంక్రాంతి కానుకగా డీఎస్సీ ప్రకటన ఉంటుందన్న బొత్స ● సీఎం జగన్‌తోనూ మాట్లాడామని వెల్లడి ● సంక్రాంతి తర్వాత ప్రకటన ఉంటుందని స్పష్టీకరణ



ఏపీలో నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సంక్రాంతి తర్వాత డీఎస్సీ ప్రకటించనున్నట్టు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ కు సంబంధించిన వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. సీఎం జగన్ తోనూ నోటిఫికేషన్ గురించి మాట్లాడామని, పోస్టుల సంఖ్యపై స్పష్టత రాగానే, నోటిఫికేషన్ ఉంటుందని అన్నారు. ఏ ఏ జిల్లాల్లో ఖాళీలు ఉన్నాయి, వాటి భర్తీ విధానాలను ఖరారు చేయాల్సి ఉందని బొత్స పేర్కొన్నారు. ఏపీలో గత కొన్నాళ్లుగా డీఎస్పీ ప్రకటన లేకపోవడంతో ఉపాధ్యాయ అభ్యర్థులు తీవ్ర నిరుత్సాహానికి లోనై ఉన్నారు. ఈ నేపథ్యంలో, త్వరలో నోటిఫికేషన్ వస్తే వారికి ఇది కచ్చితంగా తియ్యని వార్తే కానుంది.

## రైతులకు సాగునీరు
# అందించాలి

● ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలి ● జలసౌధలో ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష

కాళేశ్వరం అందుబాటులో లేకపోవడంతో ఎస్సారెస్పీ స్టేజ్ 2 నీళ్లు ఇవ్వలేకపోతున్నామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర నీటి పారుదల ప్రాజెక్టులు, నీటి విడుదల అంశాలపై జలసౌధలో ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.



3 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## నూతన పారిశ్రామిక కారిడార్‌ను
# ఆమోదించండి

● హైదరాబాద్-నాగ్‌పూర్ కారిడార్‌కు తుది అనుమతులు ఇవ్వండి ● రాష్ట్రానికి ఎన్టీసీ, మెగా లెదర్ పార్క్, ఐఐహెచ్‌టి మంజూరు చేయండి ● కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

హైదరాబాద్ వయా మిర్యాలగూడ -విజయవాడ నూతన పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఆమోదం తెలపాలని కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-నాగ్పూర్ పారిశ్రామిక కారిడార్కు కేంద్ర ప్రభుత్వం తుది అనుమతులు మంజూరు చేయాలని కోరారు. కేంద్రం తుది అనుమతులు మంజూరు చేస్తే రాష్ట్రానికి రూ.2,300 కోట్లు విడుదలవుతాయన్నారు.



3 లో



సూర్య పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
భోగి పర్వదిన
శుభాకాంక్షలు
-సూర్య యాజమాన్యం

SAI KIRAN HOSPITAL
(A UNIT OF KIRAN INFERTILITY CENTER PVT LTD)
KIRAN GROUP
ALL YOUR FERTILITY NEEDS UNDER ONE ROOF
Treatments Offered:
IUI
IVF
ICSI



Hyderabad:
Khairatabad: 078771 11333
Manikonda: 090305 49313
Bengaluru: 073063 51351
Chennai: 078762 47247

సూర్య
విజయవాడ
ఆదివారం
14 జనవరి 2024





## 16న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సత్యసాయి జిల్లా పర్యటన

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఈనెల 16న శ్రీ సత్యసాయి జిల్లా పాల సముద్రంలో పర్యటించ నున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు పటిష్టమైన భద్రతా చర్యలతో పాటు పర్యటన విజయవంతానికి కట్టుదిట్టమైన విస్తృత ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తాత్కాలికంగా ఖరారైన ప్రోగ్రాం ప్రకారం ఈనెల 16న మధ్యాహ్నం ప్రధాని పాలసముద్రం చేరుకుని స్థానిక కార్యక్రమాల్లో పాల్గొన్న పిదప అదే రోజు సాయంత్రం తిరిగి వెళ్ళనున్నారని తెలిపారు. కావున ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేని విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సత్యసాయి జిల్లా కలెక్టర్,ఎస్పీలను సిఎస్ ఆదేశించారు.అదే విధంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాల్సిందిగా వర్చువల్ గా పాల్గొన్న డిజిపి రాజేంద్ర నాథ్ రెడ్డికి చెప్పారు. ప్రధాన మంత్రి పర్యటనలో రాష్ట్ర గవర్నర్,ముఖ్యమంత్రి వర్యులు కూడా పాల్గొనే అవకాశం ఉన్నందున వారికి కూడా తగిన పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సిఎస్ డా.జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా ప్రధాని పర్యటనకు సంబంధించి భద్రత,రవాణా, వసతి,వైద్య సేవలు వంటివి పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సమాచార శాఖ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# తైవాన్‌లో అధ్యక్ష ఎన్నికలు

**● చైనాతో ఉద్రిక్తతల వేళ ● ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్న ఎన్నికలు**



తైపీ: శాశ్వత స్వతంత్ర దేశంగా ప్రకటించుకునేందుకు ప్రయత్నిస్తున్న తైవాన్ లో అధ్యక్ష ఎన్నికలు జరిగాయి. శనివారం ఉదయం 8 గంటలకు పోలింగ్ మొదలై.. సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. ఆ తర్వాత ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించే అవకాశాలున్నాయి. ఈ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొంది. అధికార డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ తరవున లాయ్ చింగ్ తె, ప్రతిపక్ష కుమోమింగ్‌తాంగ్ పార్టీ తరవున హు యు ఇయ్, తైవాన్ పీపుల్స్ పార్టీ నుంచి కో వెన్ జె.. అధ్యక్ష బరిలో ఉన్నారు. తొలి గంటల్లోనే ఈ ముగ్గురు తమ ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. నూతన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడితో పాటు 113 చట్టసభ్యులను ఎన్నుకోనున్నారు. చైనా తో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ.. తైవాన్‌లో అధ్యక్ష ఎన్నికలు జరుగుతుండటంతో వీటిపై ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ ద్వీప దేశం తమ భూభాగమేనంటూ డ్రాగన్ గత కొన్నేళ్లుగా వాదిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తరచూ ఈ ద్వీపం చుట్టూ చైనా యుద్ధ విన్యాసాలు చేపడుతోంది. ఈ మధ్యే దీన్ని తమ భూభాగంలో విలీనం చేసుకునేందుకు ప్రణాళికను కూడా ఆవిష్కరించింది. ఈ పరిణామాల వేళ.. తైవాన్ భవిష్యత్తుకు ఈ ఎన్నికలు కీలకం కానున్నాయి. ఇక్కడి ప్రధాన ప్రతిపక్షమైన కుమోమింగ్‌తాంగ్ పార్టీకి చైనాతో మంచి అనుబంధం ఉంది. అధ్యక్ష ఎన్నికల్లో ఈ పార్టీ గెలిస్తే.. తమ ప్రణాళికను సులువుగా అమలు చేయొచ్చని డ్రాగన్ భావిస్తోంది.

# విజయవాడ సీఐడీ కార్యాలయానికి చంద్రబాబు

**● టీడీపీ అధినేతపై స్కిల్ కేసు ● ఐఆర్‌ఆర్, మద్యం, ఉచిత ఇసుక కేసుల్లో అధికారులకు ష్యూరిటీ, బాండ్స్ సమర్పణ ● గత అక్టోబరు 20న తుది విచారణ ● సెక్షన్ 17ఏ వర్తింపుపై వాదనలు విన్న సుప్రీంకోర్టు ● తీర్పును రిజర్వ్‌లో ఉంచిన అత్యున్నత న్యాయస్థానం**



విజయవాడ ,,టీడీపీ అధినేత చంద్రబాబు శనివారం విజయవాడ సీఐడీ కార్యాలయానికి వెళ్లారు. హైదరాబాద్ నుంచి గన్నవరం చేరుకున్న ఆయనకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. అనంతరం నేరుగా ఏపీ సీఐడీ కార్యాలయానికి వెళ్లారు. ఇన్నర్ రింగ్ రోడ్డు , మద్యం, ఉచిత ఇసుక కేసుల్లో చంద్రబాబుకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. వారంలోపు రూ.లక్ష చొప్పున ఇద్దరు పూచీకత్తు సమర్పించాలని ఆదేశించింది. దర్యాప్తును ప్రభావితం చేసేలా వ్యాఖ్యలు చెయ్యొద్దని సూచించింది. ఈ క్రమంలో చంద్రబాబు ఉచిత ఇసుక కేసులో సీఐడీ కార్యాలయానికి వెళ్లి అధికారులు పూచీకత్తు, బాండ్ సమర్పించారు. అనంతరం ఐఆర్‌ఆర్ కేసులో కుంచనపల్లి, మద్యం కేసులోనూ గుంటూరు సీఐడీ కార్యాలయాలకు వెళ్లి బాండ్లు సమర్పించేందుకు వెళ్లారు.

చంద్రబాబు రాకతో విజయవాడ కార్యాలయం వద్ద టీడీపీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ప్రభుత్వం ఆయనపై తప్పుడు కేసులు పెట్టిందంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అక్రమ కేసులు ఎత్తివేయాలంటూ ఆందోళనకు దిగారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. పోలీసులు బారికేడ్లు అడ్డం పెట్టి టీడీపీ శ్రేణులను అడ్డుకున్నారు. ఈ క్రమంలో బారికేడ్లు తోసుకుంటూ లోపలికి చొచ్చుకు వెళ్లేందుకు యత్నించడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితి చక్కదిద్దారు. పెనుమలూరు సీటును పార్థసారథికి ఇస్తారన్న ప్రచారం నేపథ్యంలో బోడె ప్రసాద్ అభిమానులు చంద్రబాబు ఎదుట నిరసన తెలిపారు. సీఐడీ కార్యాలయం వద్ద ఆయనకు అనుకూలంగా నినాదాలు చేశారు.

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేసిన తర్వాత.. మరికొన్ని కేసులు తెరపైకి వచ్చాయి.. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు, మద్యం కేసు, ఇసుక కేసు.. ఇలా పలు కేసుల్లో సీఐడీ వరుసగా కేసులు నమోదు చేసింది. ఈ 3 కేసుల్లోనూ చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మొదట మధ్యంతర బెయిల్ పొందిన చంద్రబాబుకు ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ కూడా మంజూరు చేసింది ఏపీ హైకోర్టు. మిగిలిన కేసుల్లో విచారణ పూర్తి చేసి తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు ఈ నెల 10న తీర్పు వెలువరించింది. 3 కేసుల్లోనూ బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఆయనకు బిగ్ రిలీఫ్ లభించినట్లయింది.

### *16న చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తీర్పు*

ఢిల్లీ: తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్కిల్ డెవలపెమెంట్ కేసు లో సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువడనున్నది. స్కిల్ కేసులో ఎఫ్ఐఆర్ రద్దు చేయాలంటూ సుప్రీం కోర్టులో చంద్రబాబు పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. 17ఏ వ్యవహారంలో చంద్రబాబు పిటిషన్‌పై.. సుప్రీంకోర్టు మంగళవారం తీర్పు ఇవ్వనున్నది.

ఈ తీర్పును జస్టిస్ అనిరుద్ధ్ బోస్, జస్టిస్ బేలా త్రివేదీ ధర్మాసనం ఇవ్వనున్నది. అక్టోబర్ 20వ తేదీన తుది విచారణ జరిపి తీర్పును సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది. స్కిల్ కేసులో ఎఫ్ఐఆర్ రద్దు చేయాలంటూ సుప్రీంలో చంద్రబాబు పిటిషన్ వేశారు. 17ఏ ప్రకారం గవర్నర్ ముందస్తు అనుమతి లేకుండా..కేసు నమోదు చేయడం కుదరదని చంద్రబాబు పిటిషన్ వేశారు. 16వ తేదీ న ఉదయం 10:30 గంటలకు సుప్రీం ధర్మాసనం తీర్పు ఇవ్వనున్నది. మరోవైపు సుప్రీంకోర్టులో చంద్రబాబు ఫైబర్‌నెట్ కేసు విచారణ ఇంకా పెండింగ్‌లోనే ఉంది. ఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును చంద్రబాబు ఆశ్రయించారు. 17ఏపై తీర్పు తర్వాత ఫైబర్‌నెట్ కేసు విచారణ చేపడతామని.. అంతవరకూ చంద్రబాబును అరెస్ట్ చేయవద్దని గతంలో సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# రెండు రాష్ట్రాలను వణికించిన భూకంపాలు

రెండు రాష్ట్రాలను భూకంపాలు వణికించాయి. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ కశ్మీర్‌లో శనివారం మధ్యాహ్నం భూకంపాలు సంభవించాయి. శనివారం మధ్యాహ్నం 1.16 గంటల సమయంలో హిమాచల్‌ప్రదేశ్ చంబాలో రిక్టర్ స్కేల్‌పై 3.1 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయి. భూమికి తొమ్మిది కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. అయితే, భూకంపం కారణంగా ఎలాంటి నష్టం జరుగలేదని అధికార వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా ప్రకంపనలు రావడంతో జనం ఇండ్ల నుంచి బయటకు పరుగులు పెట్టారు. అలాగే, మధ్యాహ్నం 1.55 గంటల సమయంలో జమ్మూ కశ్మీర్‌లోని కిష్టావర్‌లోనూ ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేల్‌పై 3.1 తీవ్రతతో ప్రకంపనలు రాగా.. భూమికి 20 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం గుర్తించినట్లు ఎన్‌సీఎస్ తెలిపింది. ఇదిలా ఉండగా.. ఇటీవల ఆఫ్ఘనిస్థాన్‌లో 6.1 తీవ్రతతో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. ప్రకంపనల ధాటికి దేశ రాజధాని ఢిల్లీతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ ప్రకంపనలు వచ్చిన విషయం తెలిసిందే. భూకంపాలకు ప్రధాన కారణం భూమిలోపల ప్లేట్లు ఢీకొట్టడమే కారణమని భూగర్భ శాస్త్రవేత్తలు పట్టున్నారు. భూమిలోపల ఏడు పలకలు నిరంతరం కదులుతూ ఉంటాయి. ఈ ప్లేట్లు ఏదో ఒక ప్రదేశంలో ఢీకొట్టుకుంటాయి. అక్కడ ఫాల్ట్‌లైన్ జోన్ ఏర్పడుతుంది. అక్కడ ఒత్తిడి పెరిగి.. ప్లేట్స్ విరిగిపోతాయి. దాంతో ఏర్పడిన శక్తి బయటకు వచ్చేందుకు మార్గం ఏర్పరచుకుంటుంది. దాంతోనే భూకి కంపిస్తుంది. దీన్నే భూకంపంగా పిలుస్తామని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా రిక్టర్ స్కేల్‌పై 8వేల భూకంపాలు రిక్టర్ స్కేల్‌పై 2 తీవ్రతతో వస్తుంటాయని నిపుణులు పేర్కొన్నారు. 4.0 నుంచి 4.9 తీవ్రతతో వచ్చే భూ ప్రకంపనలు



ప్రపంచవ్యాప్తంగా సంవత్సరానికి 6200 వరకు వస్తుంటాయని నిపుణులు పేర్కొన్నారు. వీటితో తక్కువ నష్టం వాటిల్లుతుందన్నారు.

### గుడివాడలో ఈనెల 18న చంద్రబాబు రా.. కదిలిరా..బహిరంగ సభను జయప్రదం చేయండి




విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఈ నెల 18న గుడివాడ లో నిర్వహించనున్న రా.. కదలి రా. .బహిరంగ సభకు శనివారం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భూమి పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వై వి బి రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం ఎన్నో కష్ట నష్టాలను ఎదురొన్న నారా చంద్రబాబు నాయుడు కి మద్దతుగా నిలిచి ఈ నెల 18న నిరహించనున్న రా.. కదలిరా..బహిరంగ సభలో భారీగా ప్రజలు పాల్గొని న భూతో న భవిష్యత్ అన్న రీతిలో జయప్రదం చేయాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ ,మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, మండలి బుద్ధ ప్రసాద్,పిన్నమనేని వెంకటేశ్వరరావు,ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు, జిల్లా లోని నియోజక వర్గాల టిడిపి ఇంచార్జి లు వెనిగండ్ల రాము, కేశినేని చిన్ని ,బొడే ప్రసాద్,కాగిత కృష్ణ ప్రసాద్, వర్లకుమార్ రాజా, రావి వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్ , బీసీ నాయకులు కొనకళ్ళ బల్లయ్య టిడిపి,జనసేన నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి బొత్సకు జేడీ ఫోన్ కాల్

**● అంగన్ వాడీల సమస్యపై రెండు దఫాల చర్చ ● పండగ పూట అమ్మల సమస్య తీర్చాలని వినతి ● సీఎం దృష్టికి తెస్తామన్న మంత్రి బొత్స సత్యనారాయణ**

విజయవాడ : దీర్ఘకాలంగా నడుస్తున్న అంగన్వాడీల సమ్మె పరిష్కారానికి సీఎం జగన్మోహన్ రెడ్డి చొరవ చూపాలని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ కోరారు. విజయవాడలో శనివారం ధర్నా చౌక్ వద్ద అంగన్వాడీల కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న అనంతరం జేడీ నేరుగా విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణకు సెల్ ఫోనో కాల్ చేసి మాట్లాడారు. సంక్రాతి పండుగ పూట అమ్మలు ధర్నా చౌక్ లో అలమటిస్తూ, ఉద్యమి స్తున్నారని జేడీ తన ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్ వాడీల న్యాయపరమైన కోర్కెలను వెంటనే తీరుస్తూ, పెంచిన జీతాల జీవోని తక్షణం విడుదల చేయాలని ఆయన మంత్రి బొత్స సత్యన్నారా యణను కోరారు. అవసరం అయితే, తాను నేరుగా సీఎంను కలిసి, ఈ సమస్యపై చర్చిస్తానని జేడీ లక్ష్మీనా రాయణ మంత్రికి స్పష్టం చేశారు. దీనిపై సాను కూలంగా స్పందించిన మంత్రి, తాను ఈ విష యాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళతానని చెప్పారు. జేడీ లక్ష్మీన



ారాయణతోపాటు, ప్రత్యేక హోదా పోరాట సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్, జేబీఎన్పి ప్రధాన కార్యదర్శి పోతిన వెంకట రామారావు ఉన్నారు.

# అధ్యాపకులు పునశ్చరణకు పెద్దపీట వేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దాలి

**● సాంకతిక విద్యా శాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి**

**● ముగిసిన వారం రోజుల పాలిటెక్నిక్ అధ్యాపకుల అవాశ శిక్షణ**



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : శిక్షణ పూర్తి చేసుకున్న అధ్యాపకులు పునశ్చరణకు పెద్దపీట వేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దాలని సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్, సాంకేతిక విద్యా శాఖ సంయిక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పాలిటెక్నిక్ అధ్యాపకుల కోసం ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం వేదికగా చేపట్టిన వారం రోజుల రెసిడెన్షియల్ శిక్షణా తరగతులు శనివారం ముగిసాయి. ముగింపు కార్యక్రమంలో నాగరాణి మాట్లాడుతూ అధ్యాపక శిక్షణా ఫలాలు విద్యార్ధులకు చేరేలా అయా కళాశాలల్లో యాడ్అన్ కోర్సులను తక్షణమే ప్రారంభించాలన్నారు. అధ్యాపకులు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను నిరంతరం అధ్యయనం చేసినప్పుడే తరగతి గదిలో విద్యార్ధులకు మంచి బోధన అందించగలుగుతారన్నారు. విద్యార్థులలో అసక్తిని పెంపొందించేలా నూతన ఆవిష్కరణల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధితో సంపూర్ణ శక్తి సామర్థ్యాలను ప్రదర్శించగలిగేలా తీర్చిదిద్దవలసిన బాధ్యత అధ్యాపక బృందంపై ఉందన్నారు. పరిశ్రమ అవసరాలను గుర్తించి తదనుగుణంగా విద్యాబోధనను మెరుగుపర్చుకోవాలని, ప్రపంచీకరణ పరిస్థితులను నిశితంగా గమనిస్తూ ఉండాలని నాగరాణి స్పష్టం చేసారు. ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల నుండి సివిల్, ఎలక్ట్రికల్ , ఎలక్ట్రానిక్, మెకానికల్ బ్రాంచ్ లకు చెందిన 123 మంది అధ్యాపకులకు అవకాశం కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్, కార్యక్రమ సమన్వయకర్తలు సుబ్బారెడ్డి, ఓఎస్డి నాగేశ్వరావు, సాంకేతిక విద్య, శిక్షణా మండలి కార్యదర్శి రమణబాబు, సంయిక్త కార్యదర్శులు సత్యన్నారాయణ మూర్తి , జానకి రామయ్య, ఉప సంచాలకులు డాక్టర్ ఎంవివి రామకృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

### ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్

## సంక్రాంతి శుభాకాంక్షలు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటేనే అచ్చ తెలుగు పండుగ. గ్రామానికి నూతన శోభను తెచ్చే పండుగ. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ. పల్లెల పండుగ.. రైతుల పండుగ..మన పాడిపంటల పండుగ. తమ స్వగ్రామాలకు తిరిగి వెళ్ళి, తమ కుటుంబ, సాంస్కృతిక మూలాలకు విలువనిచ్చే పెద్ద పండుగ. భోగి మంటలు.. రంగ వల్లులు.. హరిదాసుల కీర్తనలు.. గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్ళు, పైరు పచ్చల కళకళలు... రైతు లోగిళ్ళలో ధాన్యం రాసులు.. పిండి వంటల ఘుమఘుమలు.. బంధు మిత్రుల సందళ్ళతో కనువిందు చేసే మనందరి పండుగ సంక్రాంతి. మనందరి ప్రభుత్వం ఈ 56 నెలల్లోనే ప్రతి గ్రామంలోనూ గ్రామ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ లు, గవర్నమెంటు బడి, గవర్నమెంటు ఆసుపత్రిలో నాడు-నేడు, ఇంగ్లీషు మీడియం స్కూళ్ళు, బ్రాడ్ బ్యాండ్ సదుపాయంతో అక్కడే కడుతున్న డిజిటల్ లైబ్రరీలు, ఒక్క రూపాయి లంచం, వివక్ష లేకుండా ప్రజలకు అందిన రూ. 2.46 లక్షల కోట్ల డీబీటీ, ఇంటింటికీ, ప్రతి పేద సామాజికవర్గానికి చరిత్రలో ఎన్నడూలేనంతగా అందిన లబ్ధి. ఇవన్నీ పల్లెలు మళ్ళీ కళకళలాడేందుకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఇంటింటా, రాష్ట్రంలోని ప్రతి ప్రాంతంలోనూ, ప్రతి మారుమూల పల్లెలోనూ, ప్రతి ఒక్క సామాజికవర్గంలోనూ నిన్నటి కంటే నేడు, నేటి కంటే రేపు, రేపటి కంటే భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించగలం అన్న భరోసా ఇవ్వగలిగితేనే ఇంటింటా సంక్రాంతి అని నమ్ముతూ ఆచరిస్తున్న ప్రభుత్వంగా రాష్ట్ర ప్రజలందరికీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

### భోగి మంటల కార్యక్రమంలో పాల్గొననున్న


## చంద్రబాబు, పవన్ కళ్యాణ్



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదివారం భోగి వేడుకల్లో ఉమ్మడిగా పాల్గొననున్నారు. తెలుగు జాతికి స్వర్ణయుగం-సంక్రాంతి సంకల్పం కార్యక్రమం పేరిట అమరావతి రాజధాని పరిధి గ్రామమైన మందడంలోని గోల్డెన్ రూల్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న భోగి వేడుకల్లో ఉదయం 7 గంటలకు పాల్గొంటారు. జగన్ ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల ప్రతులను భోగి మంటల్లో దహనం చేస్తారు. జగన్ మోసపు హామీలు, పెత్తందారి పోకడలు, నిరుద్యోగ సమస్య, గంజాయి మాఫియా, అధిక ధరలు పన్నుల బాదుడు, జె.బ్రాండ్స్, రైతు సంక్షోభం, అహంకారం నశించాలి వంటి అంశాలతో రూపొందించిన ప్లకార్డులను భోగి మంటల్లో వేసి దహనం చేయనున్నారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన రైతులతో చంద్రబాబు, పవన్ ముచ్చటిస్తారు.

### ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్

## సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు



విజయవాడ , సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ తెలుగు ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి అతి ముఖ్యమైన సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మూడు రోజుల పాటు జరువుకునే 'సంక్రాంతి' పండుగకు మన సంస్కృతి సంప్రదాయాలలో ముఖ్యమైన స్థానం ఉంది. కొత్త ఆశయాలకు నాంది పలుకుతూ ఈ పండుగను సమృద్ధిగా, ఆనందంతో ఉత్సాహంగా జరువుకుంటారు. 'సంక్రాంతి' పండుగ వేడుకలు మన ప్రాచీన సాంప్రదాయాలను, సంస్కృతిని, సమసామాజిక స్ఫూర్తిని గుర్తుకు తెస్తాయి. ఈ శుభ సందర్భం మనందరిలో ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వం పెంపొందిస్తుంది.

## చంద్రబాబును తొలిసారి కలిసిన షర్మిల



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబుతో కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిల సమావేశమయ్యారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన షర్మిల తన కుమారుడి వివాహానికి రావాలని బాబు కుటుంబాన్ని ఆహ్వానించారు. వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. షర్మిల కాంగ్రెస్ లో చేరిన తర్వాత చంద్రబాబును కలవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. తమ నివాసానికి వచ్చిన షర్మిలను చంద్రబాబు దంపతులు సాదరంగా ఆహ్వానించారు. ఏపీలో ఇప్పటికే టీడీపీ, జనసేన పొత్తులో ఉన్నాయి. బీజేపీ కూడా వీరితో చేతులు కలిపే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు, షర్మిల మధ్య ఎలాంటి రాజకీయ చర్చ జరిగిందన్న అంశం ఆసక్తిని రేకెత్తిస్తోంది. చంద్రబాబుతో భేటీ అనంతరం మీడియాతో షర్మిల మాట్లాడారు.

### పోలవరం ప్రాజెక్టులో చంద్రబాబు అవినీతిపై సిబిఐ విచారణ చేయాలి

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : పోలవరం ప్రాజెక్టులో అవినీతికి పాల్పడ్డ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ మంత్రి దేవినేని ఉమా అవినీతిపై సిబిఐ విచారణ చేయాలని వైసిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం భవానిపురం లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.గత తెలుగుదేశం పరిపాలనలో పోలవరం , పట్టిసీమ లాంటి ప్రాజెక్టులలో జరిగిన పనుల్లో కోట్ల రూపాయలు చంద్రబాబు కుటుంబ సభ్యులు దోచుకున్నారని ట్రాన్స్ ట్రాయ్ కంపెనీ అధినేత, తెలుగుదేశం నాయకులు రాయపాటి రంగారావు చేసిన వ్యాఖ్యల ఆధారంగా సిబిఐ ఎంక్వైరీ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

# అయోధ్య అక్షింతలకు రాజకీయాలకు ముడి పెట్టవద్దు..!

### కేటీఆర్ ను హెచ్చరించిన వి హెచ్ పి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామా రావు అయోధ్య అక్షింతల విషయంలో రాజకీయాలు మాట్లాడడం సరికాదని విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అయోధ్య రాముల వారి అక్షింతలను రాజకీయాలకు ముడిపెట్టడం కేటీఆర్ అవగాహన రాహిత్యానికి, అహంకారానికి నిదర్శనమని ఆరోపించింది. పవిత్రమైన అయోధ్య శ్రీ రాముల వారి మందిర ప్రారంభం శ్రీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ ఈ మహా కార్యంలో భాగస్వాములను చేసేందుకు శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రతి ఇంటికి వెళ్లి అయోధ్య రాముల వారి అక్షింతలు అందజేసి, రామకార్యంలో పాలు పంచుకునేందుకు అందరినీ ఆహ్వానిస్తున్నామని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కార్యదర్శి పండరినాథ్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అయితే రాజకీయాలకు అయోధ్య రాముడు అక్షింతలకు సంబంధం లేదనే విషయం కేటీఆర్ తెలుసుకోవాలన్నారు. యాదాద్రి నరసింహ స్వామి అక్షింతలను మేము కూడా రాష్ట్రంలో పంచి ఉంటే ఎన్నికల్లో గెలిచే వాళ్ళముఅని కేటీఆర్ మాట్లాడడం తప్పు పట్టారు. శ్రీ రాములవారి అక్షింతల విషయంలో రాజకీయాలను పోల్చి మాట్లాడడం పవిత్రమైన రమకార్యాన్ని అవమానించినట్లేనని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదు శతాబ్దాలుగా , లక్షలాదిమంది రామ భక్తులు, కర సేవకుల త్యాగఫలమే అయోధ్య రామ మందిరం అని వారు గుర్తు చేశారు.

---



# ప్రగతి పథమే
# అభివృద్ధికి అండగా నిలవండి

- నూతన పారిశ్రామిక కారిడార్ ప్రతిపాదనను ఆమోదించండి
- హైదరాబాద్-నాగ్‌పూర్ కారిడార్‌కు తుది అనుమతులు ఇవ్వండి
- రాష్ట్రానికి ఎన్డీసీ, మెగా లెదర్ పార్క్, ఐఐహెచ్‌టీ మంజూరు చేయండి
- కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి
- పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి బాలాజీ, కేంద్ర జౌళి శాఖ అదనపు కార్యదర్శి రోహిత్ కన్సల్, రాష్ట్ర జౌళి, చేనేత శాఖ డైరెక్టర్ అలుగు వర్షిణి, టీఎస్ఐఐసీ సీఈవో మధుసూదన్, ఢిల్లీ తెలంగాణ భవన్ ఓఎస్డీ సంజయ్ జాజు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: హైదరాబాద్ వయా మిర్యాల గూడ -విజయవాడ నూతన పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఆమోదం తెలపాలని కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-నాగ్పూర్ పారిశ్రామిక కారిడార్కు కేంద్ర ప్రభుత్వం తుది అనుమతులు మంజూరు చేయాలని , రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. కేంద్రం తుది అనుమతులు మంజూరు చేస్తే రాష్ట్రానికి రూ. 2,300 కోట్లు విడుదలవుతాయన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్తో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆయన కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలను ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్లో ప్రాధాన్య అంశంగా ఫార్మా సిటీని గత ప్రభుత్వం ప్రతిపాదించిందని, దానిని ఉప సంహరించుకొని నూతన ప్రతిపాదనలు పంపేందుకు అనుమతించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్కు నేషనల్ డిజైన్ సెంటర్ (ఎన్ఐడీ) మంజూరు చేసిందని, నాటి కేంద్ర మంత్రి ఆనంద్ శర్మ దానికి శంకుస్థాపన చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి గోయల్కు గుర్తు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఎన్ఐడీని విజయవాడకు తరలించారని, ఈ నేపథ్యంలో తెలంగాణకు ఎన్ఐడీ మంజూరు చేయాలని కోరారు.

ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లాకు మెగా లెదర్ పార్క్ మంజూరు చేసిందని కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి అన్నారు. కరీంనగర్, జనగాం జిల్లాల్లో లెదర్ పార్క్ ఏర్పాటుకు అవసరమైన భూములున్నాయని, కేంద్ర ప్రభుత్వం మెగా లెదర్ పార్క్ మంజూరు చేస్తే వెంటనే భూమి కేటాయిస్తామని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలిపారు. ఇది మంచి ప్రతిపాదన అని, ఇందుకు సంబంధించిన అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలంటూ కేంద్ర మంత్రి సమావేశంలో పాల్గొన్న కేంద్ర అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం మిత్ర పథకంలో భాగంగా వరంగల్లోని మెగా టెక్స్టైల్ పార్క్కు బ్రౌన్ ఫీల్డ్ హోదా ఇచ్చిందని, దానికి గ్రీన్ఫీల్డ్ హోదా ఇవ్వాలని కేంద్ర మంత్రిని ముఖ్య మంత్రి అభ్యర్థించారు. బ్రౌన్ఫీల్డ్ నుంచి గ్రీన్ ఫీల్డ్కు మార్చితే పార్క్కు గ్రాంట్ల రూపంలో అదనంగా రూ. 300 కోట్ల నిధులు వస్తాయని, ఇది అక్కడి పరిశ్రమలకు ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

టెక్నికల్ టెక్స్ టైల్స్ (బుల్లెట్ప్రూఫ్ జాకెట్లు, కన్వేయర్ బెల్టులు, ఎయిర్ బ్యాగ్లు తదితరాలు) టెస్టింగ్ సెంటర్ల ఏర్పాటుకు సుముఖంగా ఉన్నామని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ విషయంలో తెలంగాణ ఇప్పటికే సంసిద్ధత వ్యక్తం చేసినందున రాష్ట్రానికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ టెక్నికల్ టెక్స్టైల్స్ ,టెస్టింగ్ సెంటర్ మంజూరు చేయాలని కోరారు. తెలంగాణకు జాతీయ చేనేత సాంకేతిక కేంద్రం మంజూరు చేయాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో ఏడు చేనేత క్లస్టర్స్ ఉన్నాయని, ఐఐహెచ్ మంజూరు చేస్తే నేత కార్మికులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ఆదాయాలు పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ఐఐహెచ్టీ ఎక్స్టెన్షన్ సెంటర్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి సానుకూలత వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి కేంద్రానికి రాష్ట్రానికి రావల్సిన నిధులు విడుదల చేయాలని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రిని కోరారు. రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తామని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు కేంద్ర మంత్రి అభినందనలు తెలిపారు. సమావేశంలో కేంద్ర పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి బాలాజీ, కేంద్ర జౌళి శాఖ అదనపు కార్యదర్శి రోహిత్ కన్సల్, రాష్ట్ర జౌళి, చేనేత శాఖ డైరెక్టర్ అలుగు వర్షిణి, టీఎస్ఐఐసీ సీఈవో మధుసూదన్, ఢిల్లీ తెలంగాణ భవన్ ఓఎస్డీ సంజయ్ జాజు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి శుభాకాంక్షలు

### రాజ్‌భవన్‌లో సంక్రాంతి సంబురాలు

హైదరాబాద్లోని రాజ్భవన్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. గవర్నర్ తమిళి సై సౌందరరాజన్ ఈ వేడుకలో పాల్గొని ప్రజలందరూ బాగుండాలని కోరుకున్నారు. ఈ ఏడాది సంక్రాంతి సమయంలో అయోధ్యలో రామ మందిరం ప్రారంభం అవుతుందని అందుకే ఈ సంక్రాంతి పండుగ అందరికి ప్రత్యేకమేనని చెప్పారు. రామ్ మందిర్ పాటను తెలుగు, హిందీలో విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు.

### సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుని కొత్త ప్రయాణం కొత్త మార్పుకు నాంది పలకాలని, రాష్ట్రమంతటా సంక్షేమంతో పాటు అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలని అన్నారు.

భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలు.. అందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. తెలంగాణలో మొదలైన ప్రజా పాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు. సకల జన హితానికి, ప్రగతి పథానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు.

### కేసీఆర్



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే చంద్రశేఖరరావు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమన్నారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలన్నారు

### హరీష్‌రావు



తెలంగాణ ప్రజలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్రావు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని కోమటి చెరువు పై కైట్ ఫెస్టివల్నీ శనివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్రావు మాట్లాడుతూ... పతంగుల పండగ అంటే ఆనందం, ఆహ్లాదంతో పాటు సూర్యరశ్మి ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుతుందన్నారు. పతంగులకి దారం ఆధారం అయితే పిల్లలకు తల్లిదండ్రులు ఆధారమని చెప్పారు. సిద్దిపేటలో మూడు రోజుల పాటు కన్నుల పండువగా పతంగుల పండగ జరుగుతుందని హరీష్రావు పేర్కొన్నారు.

---

# సాగునీటికి అధిక ప్రాధాన్యం

- ఏడాది చివరి నాటికి 5 లక్షల ఎకరాల్లో కొత్త ఆయకట్టును సృష్టిస్తాం
- సీనియర్ అధికారులతో నీటిపారుదల శాఖ మంత్రి సమీక్ష సమావేశం
- కర్ణాటక నుండి 10 కృష్ణా నీటిని కోరుతున్నాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: ఈ ఏడాది చివరి నాటికి దాదాపు 5 లక్షల ఎకరాల్లో కొత్త ఆయకట్టును సృష్టించాలనే లక్ష్యంతో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై పూర్తి స్థాయిలో వ్యయం చేయబోతోందని నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్కుమార్రెడ్డి అన్నారు. శనివారం జలసౌధలో నీటి పారుదల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం మీడియా ప్రతినిధుల సమావేశంలో ఉత్తమ్కుమార్రెడ్డి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెద్దఎత్తున వృధా మరియు అనుత్పాదక వ్యయాన్ని సమీక్షా సమావేశంలో బహిర్గతం చేశామని వివరించారు. పర్యవసానంగా, ప్రస్తుత ప్రభుత్వం నీటిపారుదల కింద కొత్త ఆయకట్టును పెంచడంపై దృష్టి సారించి, సరైన వ్యయానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. కొత్త ఆయకట్టును వేగంగా ఉత్పత్తి చేయగల ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన నొక్కి చెప్పారు. మేము సమావేశంలో ప్రాజెక్టు వ్యయం గురించి చర్చించామని 6 నెలల్లో మరియు సంవత్సరంలోపు కొత్త ఆయకట్టు లను సృష్టించగల వాటిని గుర్తించాము.

మేము ఆరు నెలల్లో ఈ లక్ష్యాన్ని సాధించే ప్రాజెక్టుపై ఖర్చును పెంచాలనే నిర్ణయంతో కొత్త ఆయకట్ సృష్టికి కృషి చేస్తున్నామని సంవత్సరంలో డిసెంబర్ 2024 నాటికి 4.5 నుండి 5 లక్షల ఎకరాల్లో కొత్త ఆయకట్టులను సృష్టించడం మా లక్ష్యం అని ఆయన నొక్కి చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీ కుప్పకూలిన ఘటనపై విజిలెన్స్ విచారణ ప్రారంభించిన విషయాన్ని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించగా, బాధ్యులపై తగిన చర్యలు తీసు కుంటామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై న్యాయ విచారణకు సిట్టింగ్ జడ్జిని నియమించాలని కోరుతూ తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ముఖ్యమంత్రి రేవంతడ్డి రాసినట్టు చెప్పారు. నీటి హక్కుల సమస్యను ప్రస్తావిస్తూ, తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతతో ఉందని అన్నారు. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి జాతీయ ప్రాజెక్టు హోదా కల్పించాలని కోరుతూ ఇటీవల ముఖ్యమంత్రితో కేంద్ర జల వనరుల శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ను కలిశామని. జాతీయ ప్రాజెక్టు హోదా కోసం నిర్దిష్ట పథకం లేదని కేంద్ర మంత్రి స్పష్టం చేసినా, నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని వివరించారు వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల కింద పాలమూరు రంగారెడ్డి నిధులు ఇస్తాని, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ హామీ మేరకు ప్రాజెక్టు నిధుల కోసం ఈ వారంలో భారత ప్రభుత్వానికి ప్రతిపాదన పంపుతామని ఆయన తెలిపారు. అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కాళేశ్వరం ప్రాజెక్టుగా మార్చారని మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్రావు విమర్శించారు. అసలు ఈ ప్రాజెక్టు కాళేశ్వరం ఖర్చులో నాలుగో వంతుతో 16 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టును సృష్టించేదని అన్నారు.



సాగు నీటి ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ చేసిన తప్పిదాలపై ఆయన విచారం వ్యక్తం చేస్తూ, తెలంగాణ ప్రజలు తరతరాలుగా దుష్పరిణామాలను చవిచూడాల్సి వస్తోందన్నారు. సరైన ఖర్చుతో త్వరితగతిన కొత్త ఆయకట్టులను సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. వేసవిలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నీటి చెరువులను పూడిక తీసి జంగిల్ క్లియర్ చేసే పనులు చేస్తామని ఆయన ప్రకటించారు. ప్రస్తుత నీటి కొరత దృష్ట్యా, రాబోయే తాగునీటి అవసరాలను తీర్చడానికి 10 టీఎంసీల కృష్ణా నీటిని కోరేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం కర్ణాటకలో పర్యటించనుందని ఆయన వివరించారు.

# ప్రతి ఇంట్లో గాంధీ మాటలను గుర్తు చేసుకోవాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మహాత్మా గాంధీ చెప్పిన మాటలను 22వ తేదీన ప్రతి ఇంట్లో గుర్తు చేసుకోవాలని మాజీ ఎంపీ మల్లు రవి పిలుపునిచ్చారు. శనివారం నాడు గాంధీభవన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాముడి గుడికి రాజీవ్ హయాంలోనే ఫౌండేషన్ వేశామని.. కోర్టు కేసుల కారణంగా కట్టలేదని చెప్పారు. తమ డిఎన్ఏ లోనే రాముడి సందేశం ఉందన్నారు. మహాత్మా గాంధీ ఏం చెప్పారో ఒక్కసారి ఆలోచన చేయాలని సూచించారు. రఘుపతి రాఘవ రాజారామ్ పతీత పావన సీతారాం అని గాంధీ చెప్పిన విషయం గుర్తుచేస్తున్నామన్నారు. భద్రాచలంలో ప్రతి ఏడాది సీతారాముల కళ్యాణం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రాముడిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బేగంబజార్లో మొన్న తాము ఏపీ డిప్యూటీ సీఎంపై చేసిన ఫిర్యాదుకు నమోదయిందని చెప్పారు. అధిష్ఠానం ఆదేశిస్తే నేను నాగర్ కర్నూల్ నుంచి ఎంపీగా పోటీ చేస్తానని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ 16 సీట్లను గెలుస్తుందని మల్లు రవి తెలిపారు.

## అసత్యాలు మాట్లాడడంలో
# కేసీఆర్ కుటుంబానిది ఓ చరిత్ర

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు నిరంజన్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: అసత్యాలు మాట్లాడడంలో మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఒక చరిత్ర ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు నిరంజన్ తెలిపారు. శనివారం నాడు గాంధీభవన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్సీ నోటిఫికేషన్పై కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కైందని మాజీమంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కేటీఆర్ ఒక అబద్ధాల కోరని మరోసారి నిరూపితమైందన్నారు. సీఎం రేవంత్రెడ్డి కేంద్ర హోంమంత్రి అమిత్ షాని కలవకముందే ఎమ్మెల్సీ ఎన్నికలు వేర్వేరుగా జరగనున్నాయని కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రెస్ నోట్ విడుదల చేసిందని తెలిపారు.

---



## ప్రతి పౌరుడి అభ్యున్నతి కోసమే
# వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

### హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

ఢిల్లీ బ్యూరో, ప్రతినిధి: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రూపకల్పన చేసిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రతి పౌరుడు అభ్యున్నతే లక్ష్యంగా సాగుతుందని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండా రు దత్తాత్రేయ అన్నారు. హర్యానాలో జరుగుతున్న వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ను పరిశీలిం చానికి వచ్చిన తెలంగాణ జర్నలిస్ట్ లు బృందంతో ఆయన కాసేపు మాట్లాడారు. గురుగ్రామ్ లోని పిడబ్ల్యుడి గెస్ట్ హౌస్లో జరిగిన ఈ సమావేశంలో గవర్నర్ తెలంగాణ జర్నలిస్ట్ లు యశోద, కవిత, రవి, బాలరాజ్, నబీందర్ లను అభినందించారు. నాలుగు రోజుల పాటు హర్యానాలో పర్యటించి తాము గమనించిన విషయాలను ఈ సందర్భంగా గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రతి పౌరుడి అభ్యున్నతి కోసం పాటుపడుతున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ కల సాకారం చేయడంలో విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర ఒక కీలకమైన చొరవ అని గవర్నర్ ప్రశంసించారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో అమలు చేసిన అనేక పథకాలు ఈ యాత్ర ద్వారా తెలియజేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారని ఆయన అన్నారు. బలహీన వర్గాల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని, నిబద్ధతతో పనిచేస్తుందని గవర్నర్ పునరుద్ఘాటించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రభుత్వ చురుకైన విధానాన్ని గవర్నర్ ప్రశంసించారు. ఈ యత్రలో ఇప్పటి వరకు 40 లక్షల మంది ప్రజలు చేరారని హర్యానా అడిషినల్ డిజి రాజేందర్ చౌదరి చెప్పారు. ఈ యాత్రలో భాగంగా నిర్వహించిన ఆరోగ్య శిబిరాల్లో దాదాపు 8 లక్షల మంది స్క్రీనింగ్ పరీక్షలకు హాజరయ్యారని అన్నారు. ఈ సమావే శంలో హర్యానా ఉన్నతాధికారు, పిఐబి అధికారులు పాల్గొన్నారు.

## ఇంకెంత కాలం..?
# బీసీలపై కక్ష్య సాధింపు తగునా



తెలంగాణ బ్యూరోప్రతినిధిః పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని, జనగణలో కులగణన చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర బడ్జెటులో బి.సి అభివృద్ధికి 2 లక్షల కోట్లు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీల హక్కుల సాధనకై ఫిబ్రవరి 5,6వ తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేసి పార్లమెంట్ వద్ద వేలాదిమంది భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ చలో ఢిల్లీ ఆందోళన కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాది మంది బీసీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. ప్రతి బి.సి ఈ ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం కాచిగూడలోని హోటల్ అభినందన్లో బీసీ సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సమన్వయం చేశారు. ఈ సందర్భంగ కృష్ణయ్య మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీ బీసీ కులగణన, పార్లమెంటులో బీసీ బిల్లు పెడతామని ప్రకటిస్తుందో ఆ పార్టీకే బీసీలు మద్దతు ఇస్తారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత 76 సంవత్సరాలుగా బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించకుండా అన్యాయం చేస్తున్నాయి. 76 సంవత్సరాలుగా బీసీలకు అన్యాయం జరుగుతుంది. బీసీలకు చట్టసభలలో బి.సి బిల్లు పెట్టాలని ఉద్యమాలు చేస్తుంటే బీసీ వర్గానికి చెందిన ప్రధానమంత్రి యుండి కూడా బీసీ బిల్లు పెట్టకపోతే చరిత్రలో ఎవరు కూడా చేయరని అన్నారు. అందుకే బీసీలు ఉద్యమాలను ఉదృతం చేయాలని పిలువునిచ్చాం. ప్రతి బీసీ బీసీ ఉద్యమాలలో పాల్గొనాలని పిలువునిచ్చారు. బిజెపి పార్టీ బీసీ వర్గానికి చెందిన నరేంద్ర మోడీని ప్రధానమంత్రిని చేస్తుంది. కానీ దేశంలోని 75 కోట్ల మంది బీసీ ప్రజల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదు. కనీసం ప్రధానమంత్రి అంగీకరించిన ప్రత్యేక మంత్రిశాఖ ఇంత వరకు ఏర్పాటు చేయక పోవడం అన్యాయం.

ఈ దేశంలో కేంద్ర ప్రభుత్వాలు గత 75 సంవత్సరాల గా బీసీలకు ఏ రంగంలో కూడా జనాభా ప్రకారం వాటా ఇవ్వలేదు. ఉద్యోగ రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలలో కనీస ప్రాతినిధ్యం లభించలేదు ఇది ప్రజాస్వామ్య దేశం ప్రజాస్వామ్యంలో అన్ని సామాజిక కులాలకు వారి వారి జనాభా ప్రకారం అన్ని రంగాలలో వాటా ఇవ్వాలి కానీ 70 సంవత్సరాలు గడిచిన వాటా ఇవ్వడం లేదు. బి.సి లంటే ఉత్పత్తి కులాలు. దేశ సంపద సృష్టిస్తున్నారు. కాని సంపద అనుభవించే హక్కు లేదు. అవకాశం లేదు. పన్నులు కట్టే దేశ బడ్జెట్ ఇస్తున్నారు. కాని బడ్జెట్ లో కనీస వాటా లేదు. ఓట్లు వేసి అధికారం ఇస్తున్నారు. కాని అధికారులు బి.సి లకు వాటా ఇవ్వడం లేదు. ఈ దేశం లో బి.సిలకు ఇలా అన్యాయం జరుగుతుందన్నారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టారని గత 30 సంవత్సరాలుగా ఢిల్లీ పార్లమెంటు వద్ద 102 సార్లు ధర్నాలు జరిపాము. 66 సార్లు ప్రధాన మంత్రులను కలిసి చర్చలు జరిపాం. వందలాది పార్లమెంటు సభ్యులను, ప్రతిపక్ష పార్టీలను కలిసి విజ్ఞప్తి చేశాము. కేంద్ర ప్రభుత్వానికి 18 డిమాండ్లు సమర్పించగా 2 డిమాండ్లను 1. జాతీయ బిసి కమిషన్ కు రాజ్యాంగబద్ధమైన హోదా, 2. కేంద్ర ఓబిసి రిజర్వేషన్లను గ్రూపులుగా వర్గీకరించడానికి అంగీకరించారు. జీవోలు జారీ చేశారు. ఇంకా అంగీకరించిన నాలుగు డిమాండ్లలో రెండు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, కేంద్ర బడ్జెటు బీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్ పూర్తి ఫీజురియంబర్స్ మెంట్ డిమాండ్లు పరిష్కారం కాలేదు. బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు. కేంద్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్ లో 2 లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాలని కోరారు. జాతీయస్థాయి తెలుగు రాష్ట్రాలలో ఉన్న మాదిరిగా పూర్తి ఫీజుల రియంబర్స్ మెంట్, ప్రతి విద్యార్థికి 20వేల స్కాలర్ షిప్ పథకం పెట్టాలి. అలాగే నాణ్యమైన విద్య కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ రెసిడెన్షియల్ పాఠశాల స్కీం, హాస్టళ్ళు మంజూరు చేయాలని కోరారు.

అలాగే ప్రతి బీసీ కుటుంబానికి 10 లక్షల సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. బీసీల అభివృద్ధికి ఎలాంటి పథకం పెట్టకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు ఇది ప్రజస్వామ్యదేశం అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి, వారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలి. అప్పుడు దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి ఉంటుంది. అందుకోసం బి.సి లకు రావలసిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరుగాలి. బి.సి లకు రాజ్యాంగబద్ధమైన హక్కులు-వాటా కల్పించవలసిన సమయం ఆసన్నమైనది. రాజకీయ రంగంలో బి.సి ల ప్రాతినిధ్యం 14శాతం దాటలేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ద్వార తెలిసింది. కేంద్రమంత్రి వర్గంలో, రాష్ట్ర మంత్రి వర్గంలో, లోక్ సభ, రాజ్య సభ, రాష్ట్ర అసెంబ్లీ లు, కౌన్సిల్ల లో 75 సంవత్సరాల బి.సి ల ప్రాతినిధ్యం సర్వే చేసి లెక్కించగా, 14 శాతం దాటలేదంటే బి.సి లకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారింది. డబ్బుల ప్రభావం ఎన్నికల మీద విపరీతంగా ఉంది. ఇలాంటి పరిస్థితులలో డబ్బులు లేని బి.సి లు ఎన్నికలలో గెలవలేరు. 75 సంవత్సరాల ప్రజాస్వామ్య వ్యవస్థలో 56 శాతం జనాభా గల బి.సి లకు రాజకీయ రంగంలో 14 శాతం, ఉద్యోగ రంగంలో 9 శాతం. పారిశ్రామిక రంగంలో ఒక శాతం, ప్రైవేటు రంగంలోని ఉద్యోగాలలో 5 శాతం ప్రాతినిధ్యం లేదంటే చట్ట సభలలో బి.సి లకు జనాభా ప్రకారం వాటా ఇవ్వవలిసిన ఆవశ్యకతను తెలుపుతుంది. ఈ సమావేశానికి ఎర్ర సత్య నారాయణ, నీల వెంకటేష్, జి. కృష్ణయ్య యాదవ్, అనంతయ్య, పి. సుధాకర్, కోట్ల శ్రీనివాస్, టి. రాజ్ కుమార్, నందా గోపాల్ లింగయ్య యాదవ్, రాజేందర్, నరసింహ గౌడ్, వేముల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌పై 42 మంది ఎమ్మెల్యేల తిరుగుబాటు?

● అసమ్మతికి చెక్ చెప్పేందుకు జగన్ జిల్లాల పర్యటన ● మూడో జాబితాతో మరింత రగిలిన అసంతృప్తులు
● పార్టీని వీడుతున్న కీలక నేతలు ● పిఠాపురం ఎమ్మెల్యే బలప్రదర్శన ● తిరువూరు ఎమ్మెల్యే పక్కచూపు
● చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా సంచలన వ్యాఖ్యలు ● హైకమాండ్ బుజ్జగించినా మెత్తబడని విష్ణు



బి.వి. రమణ
9449749915

ఆంధ్రప్రదేశ్ రాజకీయం హీటెక్కుతోంది. వైసీపీలో టికెట్ పోరు అసమ్మతికి దారి తీస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఎన్నికల్లో గెలువు గుర్రాలను సిద్ధం చేస్తున్న తరుణంలో టికెట్ దక్కని సిట్టింగ్లు ఒక్కసారిగా భగ్గుమంటున్నారు. అసమ్మతి గళం విప్పుతున్నారు. ఇది ఇప్పుడు పార్టీకి పెద్ద తలనొప్పిగా మారింది. దీన్ని విపక్షాలు సైతం క్యాష్ చేసుకునే పనిలోపడ్డాయి. ఈ డ్యామేజ్ ఎన్నికల సమయానికి మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వైసీపీలో అసమ్మతిని రూపుమాపేందుకు ఇతర పార్టీలకు అవకాశం ఇవ్వకుండా ఉండేందుకు సీఎం వైఎస్ జగన్ ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ప్రతీ జిల్లాలో బహిరంగ సభలు నిర్వహించాలని తలపెట్టారు. అందుకు ముహూర్తం సైతం ఫిక్స్ చేశారు. ఈనెల 25 నుంచి ప్రజల్లోకి వెళ్లాలని సీఎం జగన్ భావిస్తున్నారు. 26 జిల్లాలో బహిరంగ సభల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు రూట్ మ్యాప్ సైతం సిద్ధం చేసినట్లు సమాచారం. కేడర్ను ఎన్నికలకు సమాయత్తం చేయడంలో భాగంగానే ఈ జిల్లాల పర్యటనలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ రాజకీయం హీటెక్కుతోంది. వైసీపీలో టికెట్ పోరు అసమ్మతికి దారి తీస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఎన్నికల్లో గెలువు గుర్రాలను సిద్ధంచేస్తున్న తరుణంలో టికెట్ దక్కని సిట్టింగ్లు ఒక్కసారిగా భగ్గుమంటున్నారు. అసమ్మతి గళం విప్పుతున్నారు. ఇది ఇప్పుడు పార్టీకి పెద్ద తలనొప్పిగా మారింది. దీన్ని విపక్షాలు సైతం క్యాష్ చేసుకునే పనిలోపడ్డాయి. ఈ డ్యామేజ్ ఎన్నికల సమయానికి మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వైసీపీలో అసమ్మతిని రూపుమాపేందుకు ఇతర పార్టీలకు అవకాశం ఇవ్వకుండా ఉండేందుకు సీఎం వైఎస్ జగన్ ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ప్రతీ జిల్లాలో బహిరంగ సభలు నిర్వహించాలని తలపెట్టారు. అందుకు ముహూర్తం సైతం ఫిక్స్ చేశారు. ఈనెల 25 నుంచి ప్రజల్లోకి వెళ్లాలని సీఎం జగన్ భావిస్తున్నారు. 26 జిల్లాలో బహిరంగ సభల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు రూట్ మ్యాప్ సైతం సిద్ధం చేసినట్లు సమాచారం. కేడర్ను ఎన్నికలకు సమాయత్తం చేయడంలో భాగంగానే ఈ జిల్లాల పర్యటనలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలుస్తోంది.

శ్రీకాకుళం జిల్లా ఉత్తరాంధ్ర నుంచి ఈ పర్యటన జరగబోతుందని... శ్రీకాకుళం జిల్లాలో మొదటి సభ జరగనుందని వైసీపీ కార్యాలయం నుంచి సమాచారం అందు తోంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో మూడు నెలల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. వచ్చే ఎన్నికల్లో గెలుపొందితే పర్వాలేదు ఎక్కడైనా ఓడిపోయామో ఇక చంద్రబాబు చేతిలో చుక్కలు చూడాల్సిందే. అందుకే వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా గెలుపొందితే మరో20 ఏళ్లు అధికారం మనదే అని సీఎం వైఎస్ జగన్ భావిస్తున్నారు. ఇందులో భాగంగా అధికారమే పరమావధిగా పావులు కదుపుతున్నారు. అభ్యర్థుల ఎంపికను పకడ్బందీగా.. అత్యంత జాగ్రత్తగా ఎంపిక చేస్తున్నారు. రాష్ట్రంలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఆశావాహులు టికెట్ దక్కకపోవడంతో పెద్ద ఎత్తున అసమ్మతి గళాన్ని వినిపిస్తున్నా సీఎం జగన్ మాత్రం వాటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

తన రూటే సెపరేటు అన్నట్లు వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా తనపని తాను చేసుకుపోతున్నారు. అయితే ఈ అసమ్మతి అంతా ఒక్కటై ఏదో ఒకరోజు కొంపముంచుతుందని కూడా తెలుసు. అంతలా బరస్ట్ అవ్వకుండా ఉండేలా సీఎం జగన్ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగాంగా ఈనెల 25 నుంచి ప్రజల్లోకి వెళ్లాలని సీఎం వైఎస్ జగన్ భావిస్తున్నారు. ఇందుకు సంబం ధించి రూట్ మ్యాప్ సైతం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. కేడర్ను ఎన్నికలకు సమాయత్తం చేయడమే లక్ష్యంగా ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తలపెట్టారు. ప్రతీ పార్లమెంట్ పరిధిలో ఒక బహిరంగ సభను ఏర్పాటు చేసి ఆ బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించనున్నారు. లోక్సభ ఇన్చార్జితోపాటు అసెంబ్లీ ఇన్చార్జిలను వచ్చే ఎన్నికలకు సమాయత్తం చేయనున్నారు. గడచిన ఐదేళ్లలో ప్రభుత్వం ఎలాంటి పరిపాలన చేసింది.. ఎంతమందికి యేలు చేసింది.. ప్రజల్లోకి ఎలా వెళ్లాలి వంటి అంశాలపై బహిరంగ సభ వేదికపైనా సీఎం జగన్ వెల్లడించనున్నారు. అయితే ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఉత్తరాం ధ్ర నుంచే ప్రారంభించాలనే నిర్ణయించారు. ఈనెల 25న జరగబోయే తొలిసభ ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళంలో జరగనున్నట్లు వైసీపీ నుంచి సమాచారం అందుతుంది. 25 పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి రోజుకు రెండు జిల్లాలు చొప్పున సీఎం జగన్ బహింగర సభలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. దాదాపు రెండు వారాలపాటు ఈ కార్యక్రమం ఉండేలా కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు వెల్లడిస్తోంది. అంతేకాదు ఈ పర్యటనలలో కొత్త ఇన్చార్జిల నియామకం వెనుక ఉద్దేశం... సిట్టింగ్లను ఎందుకు పక్కకు పెట్టాల్సి వచ్చింది వంటి అంశాలపై కూడా సీఎం జగన్ వివరణ ఇచ్చే అవకాశం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఎంపీ అభ్యర్థి తన పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేల బాధ్యతలను సైతం పర్యవేక్షించాలని సీఎం జగన్ పలు సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది.అదే సమయంలో సీట్లు కోల్పోయిన సిట్టింగ్లకు సైతం భరోసా ఇస్తారనే ప్రచారం జరుగుతుంది. త్యాగాలు చేసిన వారికి అటు పార్టీ పరంగా ఇటు పాలన పరంగా ఎలాంటి బాధ్యతలు అప్పగించబోతున్నారో కూడా తెలియజేయనున్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా వైనాట్ 175 అంటూ వచ్చే ఎన్నికలకు సిద్ధమవుతోన్న వైసీపీకి అసమ్మతుల రగడ రాజుకుంటూనే ఉంది. గురువారం విడుదల చేసిన మూడో జాబితాతో మరింత చిచ్చు రగిలింది. పలు నియోజకవర్గాల్లో టికెట్లు కోల్పోతున్న ఎమ్మెల్యేలు బహిరంగ విమర్శలకు దిగుతున్నారు. ముఖ్య అనుచరులు, కార్యకర్తలతో భేటీ అవుతున్నారు. భవిష్యత్ రాజకీయ కార్యాచరణకు సిద్ధమవుతూ సీఎం జగన్కు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకత ఉన్నదన్న స్పష్టమైన సంకేతాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ అధిష్ఠానం పలు స్థానాల్లో మార్పులు, చేర్పులు చేస్తోంది. ఈ క్రమంలో కొన్ని నియోజకవర్గాల్లో అసంతృప్తి మొదలైంది. కొందరు కీలక నేతలు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా 42 మంది ఎమ్మెల్యేలు జగన్పై తిరుగుబాటు జెండా ఎగరేసేందుకు సిద్ధమయ్యారని తెలుస్తోంది. వాళ్లను శాంతింపజేసేందుకు తన దూతల ద్వారా జగన్ చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయని సమాచారం. ఈ నేపథ్యంలో వైసీపీ నాలుగో జాబితాపై కసరత్తు చేస్తున్నది.

పిఠాపురంలో ఎమ్మెల్యే పెండెం దొరబాబు వైసీపీ అధిష్ఠానంపై గుర్రుగా ఉన్నారు. మార్పులు, చేర్పుల్లో భాగంగా పిఠాపురం అసెంబ్లీ స్థానాన్ని సీఎం జగన్ ఆయనకు నిరాకరించారు. ప్రస్తుత ఎంపీ వంగా గీతకు ఈ స్థానాన్ని కేటాయించారు. ఈ వ్యవహారాన్ని దొరబాబు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ క్రమంలో బలప్రదర్శన చేపట్టి, తన రాజకీయ కార్యాచరణను ప్రకటించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. శుక్రవారం దొరబాబు బర్త్ వేడుకలు జరగ్గా, ఈ వేదికగా బల నిరూపణ చేస్తూ, రాజకీయంగా ఎటువంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. తిరువూరు నుంచి రెండుసార్లు విజయం సాధించిన వైసీపీ ఎమ్మెల్యే రక్షణ నిధికి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చేది లేదని ముఖ్యమంత్రి చెప్పినట్లు సమాచారం. దీంతో ఎమ్మెల్యే ఆగ్రహంతో రగిలిపోతున్నారు. దీంతో జగన్ సూచనల మేరకు రక్షణనిధితో పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ అయోధ్య రామిరెడ్డి, మర్రి రాజశేఖర్ చర్చలు జరిపారు. అయినప్పటికీ రక్షణ నిధి వెనక్కు తగ్గినట్లు కనిపించడం లేదు. పార్టీలో కొనసాగేందుకు నిరాకరించినట్లు తెలుస్తోంది. తిరువూరు టికెట్ ఇవ్వకుంటే మరోపార్టీ చూసుకుంటాననంటూ తెగేసి చెప్పినట్లు సమాచారం.

వైసీపీలో సీట్ల మార్పులు, చేర్పులు కొన్ని స్థానాల్లో చిచ్చుపెడుతున్నాయి. చింతలపూడి ఎమ్మెల్యే ఎలిజాకు కూడా టికెట్ లేదంటూ సంకేతాలు పంపారు. దీంతో రగిలిన ఎలిజా.. పార్టీ తనను మోసం చేసిందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అధిష్ఠానం ఆదేశిస్తే ఉన్నత ఉద్యోగాన్ని వదులుకున్నానని, నిత్యం జనంలో ఉన్నా.. పెత్తందార్ల మాట కోసం తనను పక్కనబెట్టారని అసహనం వ్యక్తం చేశారు. చింతలపూడిలో పెత్తందార్లకు, పేదలకు మధ్య యుద్ధం జరిగితే.. జగన్ పెత్తందారులకే ప్రాధాన్యం ఇచ్చారని ఘాటుగా స్పందించారు. ఎంపీ కోటగిరి శ్రీధర్కు, తనకు విభేదాలున్నాయని, పెత్తందారుల కాళ్లపై పడలేదు కాబట్టి తనను పక్కనబెట్టారని ఎలిజా ఫైర్ అయ్యారు.

మరోవైపు వైసీపీలో కుటుంబపరంగా సీట్లు ఇవ్వడం లేదంటూనే.. బీసీలకు ప్రాధాన్యం ముసుగులో ఉత్తరాంధ్రలో విశాఖ ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీకి అవకాశం కల్పించారు.

విజయవాడ సెంట్రల్ టికెట్ కోసం వైసీపీలో రగడ కొనసాగుతూనే ఉంది. ఈ స్థానాన్ని మంత్రి వెల్లంపల్లికి కేటాయిస్తూ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. దీంతో రగిలిన మల్లాది విష్ణు.. సీఎం జగన్పై గుర్రుగా ఉన్నారు. కొత్త ఇన్చార్జ్ వెల్లంపల్లికి సహకరించేది లేదని విష్ణు ఇప్పటికే స్పష్టం చేశారు. దీంతో విష్ణుని పక్కన పెట్టిన వెల్లంపల్లి.. నియోజకవర్గంలో తన పని మొదలు పెట్టారు. శుక్రవారం నియోజకవర్గంలో అభివృద్ధి, ఇతర కార్యక్రమాలపై చర్చించేందుకు సెంట్రల్ నియోజకవర్గ కార్పొరేటర్లతో వెల్లంపల్లి సమావేశమయ్యారు. సమావేశానికి పిలిచినా విష్ణు హాజరుకాలేదు. మేయర్ భాగ్యలక్ష్మి మాత్రం పాలుపంచుకున్నారు. హైకమాండ్ బుజ్జగించినా విష్ణు మెత్తబడలేదని ఈ పరిణామంతో తెలుస్తోంది. విజయవాడ సెంట్రల్ సీటు వ్యవహారం మల్లాది విష్ణు వర్సెస్ వెల్లంపల్లిగా మారిందన్న చర్చ జోరందుకుంది.

పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి వైసీపీ అధిష్ఠానంపై అలక వీడలేదు. ఈ స్థానాన్ని మంత్రి జోగి రమేశ్కు జగన్ కేటాయించారు. పార్థసారథిని పెనమలూరు నుంచి కాకుండా మచిలీపట్నం ఎంపీగా పోటీ చేయాలని వైసీపీ పెద్దలు కోరగా ఆయన తిరస్కరించారు. పలు దఫాలుగా ఎమ్మెల్యేతో వైసీపీ పెద్దలు జరిపిన చర్చలు విఫలమైన క్రమంలో.. పార్థసారథి పార్టీ వీడేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది. శుక్రవారం సాయంత్రం ఆయన టీడీపీ నేత నారా లోకేశ్ ను కలవనున్నట్లు ప్రచారం జరిగింది. ఆ తర్వాత చంద్రబాబుతో కూడా పెనమలూరు ఎమ్మెల్యే పార్థసారథి భేటీ అవుతారని సమాచారం. వరుస రాజకీయ పరిణామాలపై పెనమలూరు స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగుతున్న మంత్రి జోగి రమేష్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పెనమలూరు నుంచి చంద్రబాబు బరిలోకి దిగినా తాను పోటీకి సిద్ధమని మీడియా వేదికగా తేల్చి చెప్పారు. ప్రకాశంలో పొలిటికల్ హీట్ ప్రకాశం జిల్లా వైసీపీలో మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమైన నేత. జిల్లాలో ఆయన సూచించిన అభ్యర్థులకు పార్టీ పెద్దలు టికెట్లు కేటాయించడం లేదని బాలినేని అలకపాన్పు ఎక్కారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డికి టికెట్ కేటాయించాలని బాలినేని పలు సందర్భాల్లో వైసీపీ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. అయితే గురువారం వైసీపీ ప్రకటించిన మూడో జాబితాలో మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేరు ఖరారు కాలేదు. దీంతో మరోసారి ప్రకాశం జిల్లా వైసీపీలో అనిశ్చితి నెలకొంది. మాగుంట కోసం బాలినేని పట్టుబట్టారు. ఆ మధ్య సీఎంవోకు వెళ్లి కలిశారు. మాగుంటకు సీటు ఫైనల్ అని ప్రచారం సాగినా... వైసీపీ ఇప్పటికీ ఆయన పేరును ప్రకటించలేదు. మార్కాపురం ఇంచార్జిగా మాజీ ఎమ్మెల్యే జంకే వెంకటరెడ్డి పేరు కూడా కనిపించలేదు. దీంతో బాలినేని మరోసారి అలకబూనినట్లు ప్రచారం సాగుతోంది. బాలినేనితో సంప్రదింపుల కోసం అధిష్టానం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే సందర్భంగా శుక్రవారం కొండేపిలో నూతన వైసీపీ నియోజకవర్గ ఇంచార్జిగా మంత్రి ఆదిమూలపు సురేష్ పరిచయ కార్యక్రమం జరిగింది. వైసీపీ విజయసాయి రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకాగా... బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఇంచార్జి మాదాసి వెంకయ్య ఈ కార్యక్రమానికి దూరంగా ఉండడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ప్రకాశం జిల్లాలో పొలిటకల్ హీట్ తారస్థాయికి చేరగా.. ఇదే సమయంలో బాలినేని హైదరాబాద్ లోని ఏఎంబీ మాల్లో కొందరు తన సహచరులతో కలిసి సూపర్ స్టర్ మహేష్ బాబు నటించిన గుంటూరు కారం సినిమా చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. సమావేశంలో మాట్లాడిన వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్, ఎంపీ విజయసాయి రెడ్డి.. బాలినేనికి పార్టీలో ప్రాధాన్యం తగ్గలేదు.. ఆయన స్థానం ఆయనకు ఉంటుందని కేడర్ ను సంతృప్తి పరిచినా స్పందన రాలేదు. కాగా ఇప్పటికే ఇన్చార్జ్ మార్పుపై వైసీపీలో ధిక్కార స్వరం పెరుగుతోంది. కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్తగా ఆదిమూలపు సతీష్ను ప్రకటించడంతో మాజీ ఎమ్మెల్యే మురళీ కృష్ణ అభిమానులు, మద్దతుదారులు కర్నూలులో ఆందోళనకు దిగారు. అదే విధంగా కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గంలో స్థానిక ఎమ్మెల్యే పెండెం దొరబాబు అసంతృప్తితో ఉన్నారు. నియోజవర్గ ఇన్చార్జ్ మార్పుపై సీఎం పునరాలోచన చేయాలని కోరారు. మరోవైపు దొరబాబు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి జగన్ ఫోటో లేకపోవడంతో ఆయన జనసేనలో చేరతారని ప్రచారం జరుగుతోంది. కానీ ఈ వ్యాఖ్యలను దొరబాబు ఖండించారు.ఇక మంత్రి గుమ్మనూరు జయరాంను ఎంపీగా పోటీ చేయాలని పార్టీ నిర్ణయించడంపై ఆయన పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశమయ్యారు.ఆలూరు ఎమ్మెల్యేగానే పోటీ చేయాలని కార్యకర్తలు, నాయకులు మంత్రికి స్పష్టం చేశారు. కార్యకర్తల నిర్ణయాన్ని గౌరవిస్తానని, ఎన్నికలకు రెండు నెలల సమయం ఉందని, ఏదైనా జరగొచ్చని గుమ్మనూరు తెలిపారు.

బాలినేని జిల్లాకు వైసీపీలో అత్యంత విలువైన నాయకుడని చెప్పుకొచ్చారు. ప్రకాశంలో పొలిటికల్ హీట్ పెరిగిపోయిన వేళ వైసీపీ సందిగ్ధాన్ని ఎదుర్కొంటోంది. ఆలూరు టికెట్ కోసం జయరాం అనుచరుల పట్టు ఆలూరు టికెట్ ను సిటింగ్ ఎమ్మెల్యే, మంత్రి జయరాంకు వైసీపీ అధిష్ఠానం నిరాకరించింది. ఆయన్ను కర్నూలు ఎంపీగా పోటీకి దింపింది. ఈ క్రమంలో శుక్రవారం జయరాం ఆలూరులో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాంకు ఎంపీ టికెట్ వద్దు.. ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని అనుచరులు డిమాండ్ చేశారు. జయరాం సమక్షంలోనే అసంతృప్తి వెళ్లగక్కారు. ఆలూరు టికెట్ జయరాంకే ఇవ్వాలని పట్టుబట్టారు. లేనిపక్షంలో ఆత్మహత్య చేసుకుంటామని పలువురు వైసీపీ అధిష్ఠానానికి హెచ్చరికలు పంపారు. ఈ సందర్భంగా మాట్లాడిన జయరాం... సీఎం జగన్కు పరోక్ష హెచ్చరిక చేస్తూ.. కార్యకర్తల అభీష్టం మేరకే నడుచుకుంటానని చెప్పారు. అభ్యర్థులను ఖరారు చేసినంత మాత్రాన ఆందోళనచెందాల్సిన అవసరం లేదని, నామినేషన్లు వేసిన తర్వాత కూడా అభ్యర్థులను మార్చిన ఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. కర్నూలు ఎంపీ టికెట్ జేబులో పట్టుకుని వచ్చాను.. పోటీ చేయాలా? వద్దా? అంటూ కార్యకర్తలను కోరడం కొసమెరుపు.

వైసీపీకి ఎంపీ బాలశౌరి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆయన మచిలీపట్నం నుంచి ఎంపీగా ఉన్నారు. వైసీపీ ఇంఛార్జుల మార్పులతో మరోసారి సీటు దక్కడం కష్టమని భావించిన ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఎంపీ బాలశౌలి వైఎస్ జగన్కు సన్నిహితుడు. వచ్చే ఎన్నికల్లో తనకు టికెట్ ఇస్తానని సీఎం జగన్ స్పష్టత ఇవ్వకపోవడంతో బాలశౌలి సంచలన నిర్ణయం తీసుకున్నారు. మరి కాసేపట్లో వైసీపీ నాలుగో లిస్టు విడుదల చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో ముందుగానే ఎంపీ బాలశౌరి తన ఎంపీ పదవికి రాజీనామా చేశారు. ఇప్పటికే ఆరుగురు ఎంపీ అభ్యర్థులను వైసీసీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఎంపీ బాలశౌరి రాజీనామాతో ఆ స్థానంలో ఎవరి పేరు ఉండబోతుందో చూడాలి. మరోవైపు ఎంపీ బాలశౌరి రాజీనామాతో మచిలీపట్నం వైసీపీ నేతలు, కార్యకర్తల్లో ఆందోళన నెలకొంది.

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ – ఐ యల్ ఒ) వరల్డ్ ఎంప్లాయ్మెంట్ అండ్ సోషల్ ఔట్లుక్ (ట్రెండ్స్) (ప్రపంచ ఉపాధి మరియు సామాజిక దృక్పథం పోకడలు) 2024 నివేదికను ఈ నెల 9 న విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం ప్రపంచంలోని శ్రామిక శక్తిలో ఐదు శాతం మందికి ఉద్యోగం లేదు. ఉద్యోగం మరియు ఉపాధి కోసం వెతుకుతున్న నిరుద్యోగుల సంఖ్య రెండూ కోవిడ్ మహమ్మారి ముందు స్థాయి కంటే తగ్గాయి. మహమ్మారి ముందు కంటే ఇది మెరుగైన పరిస్థితి. కానీ ఇది కొనసాగేలా ఇంకా పరిస్థితులు నెలకొల్పబడలేదు. 2023 సంవత్సరంలో పని కోసం వెతుకుతున్న నిరుద్యోగుల సంఖ్య ధనిక దేశాల్లో 8.2 శాతం ఉండగా, పేద దేశాల్లో ఇది 20.5 శాతంగా ఉంది. రాబోయే 12 నెలల్లో అదనంగా రెండు మిలియన్ల మంది ప్రజలు ఉద్యోగం కోసం వెతుకుతారని అంచనా. ప్రపంచంలోని అత్యధిక ధనిక దేశాలు ద్రవ్యోల్బణం కారణంగా జీవన ప్రమాణాలు క్షీణించడాన్ని చవిచూశాయి. ఈ క్షీణత అనేది త్వరగా కోలుకునే అవకాశం కనిపించడం లేదు. అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదికలు అధిక మరియు తక్కువ ఆదాయ దేశాల మధ్య గణనీయమైన వ్యత్యాసాలు ఉన్నాయని చెప్పారు. 2022 సం.లో 5.3 శాతంగా ఉన్న నిరుద్యోగిత రేటు 2023 సంవత్సరం లో

## ప్రపంచ ఉపాధి మరియు సామాజిక దృక్పథం పోకడలు 2024

కొద్దిగా మెరుగుపడి 5.1 శాతంగా నమోదైంది. ఈ రేటు సంపన్న దేశాలలో 4.5 శాతంగా ఉండగా, తక్కువ ఆదాయ దేశాలలో ఇది 5.7 శాతంగా ఉంది. 2024 సం.లో ఈ నిరుద్యోగిత రేటు 5.2 శాతానికి పెరగవచ్చని తెలిపింది. భవిష్యత్తులో ప్రపంచ నిరుద్యోగం పెరగనుంది. 2023లో అత్యంత పేదరికంలో జీవిస్తున్న వారు దాదాపు పది లక్షల మంది పెరిగారు. మితమైన పేదరికంలో జీవించే కార్మికుల సంఖ్య 2023 లో 84 లక్షల మంది పెరిగారు. దీని మూలాన ఆదాయ అసమానత కూడా పెరిగింది. పన్నుల అనంతర ఆదాయక్షీణత యాగ్రిగేట్ డిమాండ్ మరియు మరింత స్థిరమైన ఆర్థిక పునరుద్ధరణకు హానికరం అని నివేదిక పేర్కొంది. ప్రభుత్వ, వినియోగ, పెట్టుబడి వ్యయాల మరియు నికర ఎగుమతుల మొత్తాన్ని యాగ్రిగేట్ డిమాండ్ అని మాంద్యం నుండి ఆర్థిక వ్యవస్థ పుంజుకొని తిరిగి విస్తరించడాన్ని ఆర్థిక పునరుద్ధరణ అని అంటారు. అనధికార ఆర్థిక వ్యవస్థను పరిష్కరించడానికి వివిధ విధాన కార్యక్రమాలు ఉన్నప్పటికీ అనధికారికంగా ఉపాధి పొందుతున్న వ్యక్తుల సంఖ్య స్థిరంగా కొనసాగుతుందని భావిస్తున్నారు. ఇలాంటి వారు 2024లో ప్రపంచ శ్రామిక శక్తిలో దాదాపు 58 శాతం మంది ఉంటారని అంచనా వేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గత సంవత్సరం మే నెలలో ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి కోవిడ్–19 కి ముగింపుగా ప్రకటించినప్పటికీ మహమ్మారి యొక్క ప్రకంపనలు ఇప్పటికీ అవగతం చెందుతున్నాయని ఈ నివేదిక వెల్లడించింది. ఇప్పటికీ దీర్ఘకాలిక కోవిడ్ తో బాధపడుతున్న వారిలో20 శాతం లేదా అంతకంటే ఎక్కువ మంది పోస్ట్ కోవిడ్ లక్షణాలు, ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నారని, వీరి వలన ఉత్పాదకత తగ్గుముఖం పట్టిందని నివేదిక పేర్కొంది. కోవిడ్ మహమ్మారి తర్వాత లేబర్ మార్కెట్లోకి తిరిగి ప్రవేశించిన చాలా మంది మునుపటిలా అదే సంఖ్యలో పని చేయలేక పోతున్నారని, కోవిడ్ అనంతరం అనారోగ్యం కారణంగా పనిచేయని రోజుల సంఖ్య గణనీయంగా పెరిగాయని తెలిపింది. ఉద్యోగ మార్కెట్లో మహిళల భాగస్వామ్యం త్వరగా పుంజుకున్నా కూడా లింగ అంతరం కూడా కొనసాగుతోందని పేర్కొంది. ముఖ్యంగా ఇప్పుడిప్పుడే వృద్ధిని నమోదు చేసే దేశాలు మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలలో యువత నిరుద్యోగిత రేట్లు ఒక సవాలుగా కొనసాగుతున్నాయి. ఏ ఉద్యోగంలో లేదా చదువులో లేదా శిక్షణా కార్యక్రమంలో లేని యువకుల సంఖ్య ఎక్కువగా ఉంది. ముఖ్యంగా యువతులలో దీర్ఘకాలిక ఉపాధి అవకాశాలకు సవాళ్లు ఎదురవుతున్నాయి. కోవిడ్19 మహమ్మారి తర్వాత కార్మిక ఉత్పాదకత మునుపటి దశాబ్ద కనిష్ట స్థాయికి తిరిగి వచ్చింది. ముఖ్యంగా సాంకేతిక పురోగతులు మరియు పెరిగిన పెట్టుబడులు ఉన్నప్పటికీ ఉత్పాదకత వృద్ధి మందగించడం కొనసాగించిందని నివేదిక కనుగొంది. కారణం ఏమిటంటే గణనీయమైన మొత్తంలో పెట్టుబడులు సేవలు మరియు నిర్మాణం వంటివి తక్కువ ఉత్పాదక రంగాల వైపు మళ్లించబడ్డాయి. వ్యక్తిగత జీవనోపాధి మరియు వ్యాపారాలు రెండింటికీ ముప్పుగా పరిగణిస్తున్న శ్రామికశక్తి సవాళ్లను ఎదుర్కొంటుంది. వాటిని సమర్థవంతంగా మరియు వేగంగా పరిష్కరించడం చాలా అవసరం. నిరంతర ద్రవ్యోల్బణంతో పడిపోతున్న జీవన ప్రమాణాలు మరియు బలహీన ఉత్పాదకతలు ఎక్కువ మంది ప్రజలలో అసమానత పరిస్థితులును కలిగజేయడమే కాకుండా సామాజిక న్యాయం సాధించే ప్రయత్నాలను కూడా బలహీనపరిచే ప్రమాదం ఉందని నివేదిక తెలిపింది. సామాజిక న్యాయం లేకుండా ప్రపంచం ఎప్పటికీ స్థిరమైన పునరుద్ధరణను పొందలేదని ఐయల్ఒ డైరెక్టర్ జనరల్ గిల్బర్ట్ హౌంగ్బో హెచ్చరించారు. శ్రామిక శక్తి సవాళ్లను త్వరగా మరియు సమర్థవంతంగా పరిష్కరించాలని పిలుపునిచ్చారు.

# భారత్ చేరికతో సెంటిమెంట్ కోల్పోయిన తెలంగాణ

● తిరిగి టిఆర్ఎస్ గా మార్చాలని పెరుగుతున్న డిమాండ్ ● పేరు మార్చే యోచనలో అధిష్టానం
● సూచిస్తున్న తెలంగాణ వాదులు ● బారాస టిఆర్ఎస్ గా మారితే ఏమవుతుంది
● పార్లమెంట్ ఎన్నికల ముందే మార్చే అవకాశం ● పేరు మారిస్తే పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరిస్తారా?

విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో
9391618181

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పేరును తిరిగి తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)గా మార్చాలనే డిమాండ్ ఆ పార్టీ శ్రేణుల్లో వినిపిస్తుంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ ఓటమి తర్వాత ఈ డిమాండ్ మరింతగా పెరిగింది. ఈ మేరకు కొందరు గులాబీ పార్టీ ముఖ్యనేతలు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పార్టీ అధినేత కేసీఆర్ కొడుకు కేటీఆర్ వద్ద ఈ విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పార్టీ అధినేత కేసీఆర్ ఆలోచన ఏ విధంగా ఉండబోతుందనే చర్చ సాగుతుంది. పార్టీ పేరులో తెలంగాణ అనే పదాన్ని తొలగించడం వల్ల రాష్ట్రంలోని ప్రజలతో సంబంధం లేకుండా పోయిందని ప్రత్యర్థులు విమర్శలు చేశారని.. ఇది గత ఎన్నికల్లో పార్టీకి నష్టం చేకూర్చిందని వారు పేర్కొంటున్నట్టుగా గులాబీ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

అయితే కేసీఆర్ 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో ప్రత్యేక రాష్ట్ర సాధన లక్ష్యంగా పార్టీని స్థాపించారు. తెలంగాణ ఉద్యమం పేరుతోనే జరిగింది. దాంతో తెలంగాణ అంటే టిఆర్ఎస్ టీఆర్ఎస్ అంటే తెలంగాణ అన్న విధంగా కొనసాగింది. అయితే గులాబీ పార్టీ ఆవిర్భవించిన 13 ఏళ్ల తర్వాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాకారమైంది. తెలంగాణ సాధనలో ఇక్కడి ప్రజల పోరాటం, బీఆర్ఎస్తో పాటు కేంద్రంలోని యూపీఏ సర్కార్ తీసుకున్న నిర్ణయం కీలకంగా నిలిచాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ రెండు పర్యాయాలు అధికారం చేపట్టింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి రాగానే కెసిఆర్ టిఆర్ఎస్ ఉద్యమ పార్టీ కాదు ఫక్తు రాజకీయ పార్టీ అని ప్రకటించారు ఆ తర్వాత క్రమంలో ఇతర రాజకీయ పార్టీల నేతలను సైతం తన పార్టీలో కలుపుకొని అసలు సిసలైన రాజకీయాన్ని ప్రారంభించారు. 2014 సంవత్సరంలో సీట్లతో అధికారాన్ని కైవసం చేసుకున్నప్పటికీ టిడిపి వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ సిపిఐ నుండి గెలుపొందిన ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను టిఆర్ఎస్ లో కలుపుకున్నారు. 2018 లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో 80 సీట్లకు పైగా గెలుపొందినప్పటికీ టిడిపి పార్టీని టిఆర్ఎస్ లో విలీనం చేసుకున్నారు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను సైతం కెసిఆర్ తన పార్టీలో కలుపుకున్నారు

. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ లో విలీనం కావడంతో ప్రతిపక్ష హోదాను సైతం కోల్పోవాల్సి వచ్చింది. దీంతో తెలంగాణ రాష్ట్రంలో విజయాలతో ఉద్యమ పార్టీ కాస్తా రాజకీయ పార్టీగా మారిపోయింది. ఇక తాను చెప్పిందే వేదం అన్న విధంగా టిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు తాము జాతీయ పార్టీగా మారుస్తామని ప్రకటించారు. అయితే తెలంగాణలోనే కాకుండా జాతీయ రాజకీయాల్లో కూడా తనదైన ముద్ర వేయాలని ఆశపడిన కేసీఆర్. ఆ దిశగా అడుగులు వేశారు. ఈ క్రమంలోనే 2022లో టీఆర్ఎస్ పేరును కాస్తా బీఆర్ఎస్గా మార్చుతున్నట్టుగా ప్రకటన చేశారు.

ఆ తర్వాత పార్టీని ఇతర రాష్ట్రాల్లో విస్తరించేందుకు కూడా కేసీఆర్ ప్రయత్నాలు చేశారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్గా మార్చడం ఆ పార్టీలోని కొందరు నేతలకు ఇష్టం లేదనే ప్రచారం కూడా సాగింది. ఇక ప్రతిపక్షాలు ఏకంగా తెలంగాణ రాష్ట్ర సమితి భారత రాష్ట్ర సమితిగా అవతరించినందున తెలంగాణ బంధం విడిపోయిందని విమర్శించారు. అయితే ఇటీవలి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో గులాబీ పార్టీ పేరు మార్పుపై కూడా ప్రత్యర్థి పార్టీలు విమర్శలు గుప్పించాయి. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోగా అయితే పార్టీ ఓటమికి పేరు మార్పు కూడా ఒకటనే విశ్లేషణలు వెలువడ్డాయి. ఈ క్రమంలోనే పలువురు సీనియర్ నేతలు పార్టీ పేరును తిరిగి మార్చాలనే డిమాండ్ను వినిపిస్తున్నారని సమాచారం.

బీఆర్ఎస్ అధిష్టానం ప్రస్తుతం లోక్సభ నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి లోక్సభ నియోజవకవర్గం పరిధిలోని పార్టీ ముఖ్య నాయకులను ఆహ్వానిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల పరాజయానికి కారణాలను మేధోమథనం చేస్తూనే క్యాడర్ నుండి సూచనలను పొందుతున్నారు. అయితే ఈ అంతర్గత సమావేశాల్లో కొందరు నేతలు.. పార్టీ పేరు మార్పును ప్రస్తావిస్తున్నారు. సీనియర్ నేత కడియం శ్రీహరి కూడా ఇదే విధమైన ప్రస్తావన తీసుకొచ్చినట్టుగా తెలిసింది. ఎన్నికల్లో ఒడిదుడుకులు ఎదురైనా ప్రజలకు చేరువైన తెలంగాణ సెంటిమెంట్కు కట్టుబడి ఉండాలనే వివరించినట్లు తెలిసింది.

ప్రతి పార్టీ మీటింగ్లో కొంతమంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పేరు మార్చాలని సీనియర్ నాయకత్వాన్ని కోరుతున్నారు. తెలంగాణ లేకుండా పార్టీ పేరు ప్రజలతో సంబంధాలు తెగిపోయినట్లు కనిపిస్తోంది అని బీఆర్ఎస్ వర్గాలు తెలిపినట్టుగా పీటీఐ పేర్కొంది. ఈ విషయాలను పార్టీ ముఖ్యనేతలు.. అధినేత కేసీఆర్ వద్దకు చేరవేసినట్టుగా తెలుస్తోంది.

కానీ చాలా మంది కార్యకర్తలు ఇప్పుడు పార్టీ మార్పు తర్వాత తెలంగాణ ప్రజలతో భావోద్వేగ సంబంధాన్ని కోల్పోయారని భావిస్తున్నారు మరియు నవంబర్ 30 అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ పేలవమైన ప్రదర్శనకు ఇది ఒక అంశంగా భావిస్తున్నారు. కేసీఆర్ తన జాతీయ ఆశయాల సాధనలో తెలంగాణ సెంటిమెంట్ను విడనాడారని చెప్పుకోవడం ద్వారా ప్రతిపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్ ఈ డిస్కనెక్ట్ను తమకు అనుకూలంగా మార్చుకున్నాయని భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రైవేట్గా చెబుతున్నారు.

స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి ఇటీవల టీఆర్ఎస్లోకి తిరిగి వచ్చే అంశాన్ని స్వయంగా లేవనెత్తిన ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో ప్రజలు పెద్దగా ఆదరించలేదని అంగీకరించారు.

స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి ఇటీవల తెలంగాణ రాష్ట్ర సమితిలోకి తిరిగి వచ్చే అంశాన్ని స్వయంగా లేవనెత్తిన ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో ప్రజలు పెద్దగా ఆదరణ పొందలేదని అంగీకరించారు. పేరును తిరిగి టిఆర్ఎస్గా మార్చాలని పార్టీ కార్యకర్తలు మరియు నాయకుల నుండి అనేక అభ్యర్థనలు ఉన్నాయి.

ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో వరంగల్ జిల్లాకు చెందిన పార్టీ నాయకుల అభిప్రాయాన్ని నేను నాయకత్వానికి తెలియజేసాను అని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు వచ్చిన తర్వాత తెలంగాణ పదం అంటేనే తెలంగాణ రాష్ట్ర సమితిగా ఉన్న నేపథ్యంలో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు ఆదరించారు కానీ కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి కాస్త భారత రాష్ట్ర సమితిగా ఆవిర్భవించిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మూడోసారి ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. అయితే సెంటిమెంట్ పునాదుల మీద నిలబడ్డ తెలంగాణ రాష్ట్ర సమితి అధికారాన్ని




కోల్పోవడంతో చక్కదిద్దే పనిలో పడింది ఇందులో భాగంగా తాము మితిమీరిన విశ్వాసంతో ఎన్నికలకు వెళ్లామని కాంగ్రెస్ పార్టీ తమపై తప్పుడు ఆరోపణలతో ప్రచారం చేయడంతోనే గెలిచిందని, 32 యూట్యూబ్ ఛానల్ పెట్టి ఉంటే గెలుపొందే వారమని ఇక భవిష్యత్తులో కేడర్ కు దూరం కామని ఎమ్మెల్యే చుట్టూ పార్టీ తిరగడం కాదని పార్టీ చుట్టూ ఎమ్మెల్యే తిరిగే పరిస్థితి తీసుకొస్తామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులను ఉత్సాహం నింపే ప్రయత్నం చేస్తున్నారు అందులో భాగంగా టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ గా మారితే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు విశ్వసిస్తారా అన్న అంశం తెలియాలంటే పార్టీ పేరు మారాలి పార్లమెంట్ ఎన్నికలు రావాలి. అప్పుడే భారత రాష్ట్ర సమితి రాజకీయ భవిష్యత్తు తేలుతుందని చెప్పక తప్పదు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# రూ. 7.99 లక్షలకే కియా కొత్త సోనెట్ అడాస్



భారతదేశవు అగ్రగామి ప్రీమియం కార్మేకర్ కియా అత్యంత ప్రీమియం కాంపాక్ట్ ఎస్యువి - న్యూ సోనెట్ను దేశవ్యాప్తంగా రూ 7.99 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమయ్యే ప్రత్యేక ప్రారంభ ధరతో పరిచయం చేసింది. డిసెంబర్ 2023లో ఆవిష్కరించబడింది, కియా రెండవ అత్యధికంగా అమ్ముడైన ఆవిష్కరణ యొక్క ఈ తాజా పునరావృతం 25 భద్రతా లక్షణాలను కలిగి ఉంది, ఇందులో 10 స్వయంప్రతిపత్త ఫీచర్లతో అత్యుత్తమ అడాస్ మరియు బలమైన 15 హై-సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. ఈ వాహనం 70కి పైగా కనెక్ట్ చేయబడిన కార్ ఫీచర్లను కలిగి ఉంది, రూ 9.79 లక్షల నుండి ప్రారంభమయ్యే 5 డీజిల్ మాన్యువల్ వేరియంట్లతో సహా 19 విభిన్న వేరియంట్లతో విభిన్నమైన డ్రైవింగ్ అనుభవాలను న్యూ సోనెట్ అందిస్తుంది. సెగ్మెంట్-బెస్ట్ అడాస్లెవెల్ 1, 10 అటానమస్ ఫంక్షన్లను కలిగి ఉంది, ఇది టాప్-ఆఫ్-లో అందుబాటులో ఉంది.




## హైదరాబాద్‌లో చౌమాన్ రెండవ అవుట్‌లెట్

హైదరాబాద్: తూర్పు భారతదేశం నం. 1 చైనీస్ బ్రాండ్గా పేరుగాంచిన చౌమాన్, హైదరాబాద్లోని మాదాపూర్లో తన 2వ అవుట్లెట్ను గ్రాండ్గా ప్రారంభించినట్లు ప్రకటించింది. స్విగ్గీ - జమోటా కంటే చైనీస్ విభాగంలో అత్యధికంగా అమ్ముడైన బ్రాండ్గా గుర్తింపు పొందింది. . కోల్కతా స్టైల్ చిల్లీ చికెన్, కుంగ్ పావో చికెన్ వంటి కొన్ని సిగ్నేచర్ స్పెషల్ల కోసం ఎవరైనా ఎదురుచూడవచ్చు. , చౌమాన్ స్పెషల్ నూడుల్స్, మిక్స్ వెజ్ ఇన్ వైట్ సాస్, ప్రాన్ కా సియోంగ్, రోస్టెడ్ చిల్లీ పోర్క్, చిల్లీ ష్రిమ్ప్స్, బట్టర్ గార్లిక్ ప్రాన్ మరియు మరెన్నో రుచికరమైన వంటకాలు. చౌమాన్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి దేబాదిత్య చౌదరి మాట్లాడుతూ మాదాపూర్లోని మా రెండవ అవుట్లెట్తో చౌమాన్ యొక్క ప్రామాణికమైన రుచులను హైదరాబాద్ నడిబొడ్డుకు తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము. చౌమాన్ యొక్క నినాదం 'డెమోక్రటైజేషన్ ఆఫ్ ఫైన్ డైనింగ్ మరియు నైబర్హుడ్ డైనింగ్ ఎక్స్పీరియన్స్'పై ఉంది మరియు ఇప్పుడు ఎక్కువ మంది హైదరాబాదీలు ఈ వంటలలో మునిగిపోతారని మేము ఆశిస్తున్నామన్నారు.

### అమెజాన్ గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ 2024 లో

## ఐక్యూ ఓఓ ఆకర్షణీయమైన ఆఫర్లు




ఐక్యూ ఓఓ , అధిక-పనితీరు గల స్మార్ట్ఫోన్ బ్రాండ్, అమెజాన్ యొక్క గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ 2024 సందర్భంగా ఐక్యూ ఓఓ టాప్ రేటింగ్ ఉన్న జెడ్7 ఎస్ , జెడ్7 ప్రో, నియో 7 ప్రో, ఐక్యూ ఓఓ 12, నియో 7 వంటి స్మార్ట్ఫోన్లపై కొన్ని గొప్ప ఆఫర్లను అందించడానికి సిద్ధంగా ఉంది. అమెజాన్ప్రైమ్ సభ్యులు ఆనందించవచ్చు. 13 జనవరి, ఉదయం 12 నుండి ముందస్తు యాక్సెస్, ప్రధాన విక్రయం 13 జనవరి, రాత్రి 12గం. నుండి ప్రత్యక్ష ప్రసారం 18 జనవరి, రాత్రి 11:59 కి ముగుస్తుంది. ఈ ఐక్యూ ఓఓ స్మార్ట్ఫోన్లు కస్టమర్ల నుండి అద్భుతమైన సానుకూల స్పందనను పొందాయి, విక్రయం రోజున అమెజాన్లో అత్యధికంగా అమ్ముడవుతున్న/రేటింగ్ పొందిన 5జి స్మార్ట్ఫోన్లుగా నిలిచాయి. ఈ సాఫల్యం తన భారతీయ వినియోగదారులకు సాంకేతికత మరియు ఆవిష్కరణలలో అత్యుత్తమమైన వాటిని అందించడంలో బ్రాండ్ యొక్క తిరుగులేని నిబద్ధతను ప్రదర్శిస్తుంది.

### జెన్ ఏఐ హైప్‌ను అధిగమించడానికి

## తొంబై శాతం సీఈఓలు సిద్ధం

బోస్టన్ 2024-జనరేటివ్ ఏఐ (జెన్ ఏఐ ) 2023లో వ్యాపార పనితీరును మార్చేస్తుందని వచ్చింది. సంభావ్యత ఉన్నప్పటికీ, హైప్ను రియాలిటీగా మార్చడానికి నాయకులు కష్టపడుతున్నారు. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ యొక్క కొత్త నివేదిక ప్రకారం, 66% మంది ఎగ్జిక్యూటివ్లు ఇప్పటివరకు ఏఐ మరియు జెన్ ఏఐ లలో తమ సంస్థ యొక్క పురోగతిపై సందిగ్ధత లేదా పూర్తి అసంతృప్తిని కలిగి ఉన్నారు, వారి అసంతృప్తికి మూడు ప్రాథమిక కారణాలను ఉటంకిస్తూ: ప్రతిభ మరియు నైపుణ్యాల కొరత (62% ), అస్పష్టమైన ఏఐ మరియు జెన్ ఏఐ రోడ్మ్యాప్ మరియు పెట్టుబడి ప్రాధాన్యతలు (47%), మరియు బాధ్యతాయుతమైన ఏఐ మరియు జెన్ ఏఐ (42%)కి సంబంధించి వ్యూహం లేకపోవడం గా వెల్లడించింది. జెన్ ఏఐ యొక్క వాగ్దానాన్ని స్పష్టమైన వ్యాపార విజయంగా మార్చే సంవత్సరం ఇది అని బిసిజి సీఈఓ క్రిస్టోఫ్ ష్వైజర్ అన్నారు. సాంకేతికత చాలా త్వరగా మారుతున్నప్పుడు, విషయాలు ఎక్కడికి వస్తాయో వేచి చూడటానికి ఆసక్తి కలుగుతుంది. కానీ జెన్ ఏఐ తో, ప్రారంభ విజేతలు ప్రయోగాలు చేస్తున్నారు, నేర్చుకుంటున్నారు మరియు విస్తృత స్థాయిలో నిర్మిస్తున్నారు... అని అన్నారు.

### బంగారంపై పెట్టుబడులకు

## 13 శాతం రిటర్న్స్

ఫిక్స్డ్ డిపాజిట్లు, మ్యూచువల్ ఫండ్స్.. స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు, ఇతర పొదుపు పథకాలతో పోలిస్తే ఏయేటికాయేడు బంగారంపై పెట్టుబడులతో గ్యారంటీ రిటర్న్స్ లభిస్తున్నాయి. కానీ, 2023లో మాత్రం స్టాక్ మార్కెట్ల దూకుడుతో బంగారం టార్గెట్ మిస్ అయింది. దేశీయంగా రాజకీయ సుస్థిరత నేపథ్యంలో 2023లో ఈక్విటీ మార్కెట్లు సరికొత్త రికార్డులు నెలకొల్పాయి.

2023లో బంగారం తులం (24 క్యారెట్స్) ధర రూ.64,460లతో ఆల్ టైం గరిష్ట స్థాయిని తాకింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం 2081 డాలర్లు పలికింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ స్టాక్స్ మీద పెట్టుబడులపై 18 శాతం రిటర్న్స్ లభిస్తే, బంగారంపై పెట్టుబడులకు సుమారు 13 శాతం రిటర్న్స్ లభించాయి. ఆర్థిక మాంద్యం నేపథ్యంలో ఇన్వెస్టర్లు బంగారాన్ని ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్మెంట్ ఆప్షన్గా ఎంచుకున్నారు. ఆర్బీఐ సైతం 2023లో 800 మెట్రిక్ టన్నుల బంగారం కొనుగోలు చేయడం ముఖ్యమైన పరిణామం.

నిఫ్టీ-50 ఇండెక్స్లో పెట్టుబడులపై గత పదేండ్లుగా 14 శాతం రిటర్న్స్ వస్తే, గత 20 ఏండ్లలో 14.9 శాతం లాభాలు వచ్చాయి. కానీ, గత రెండు దశాబ్దాల్లో బంగారంపై పెట్టుబడులకు సగటున 11.2 శాతం రిటర్న్స్ మాత్రమే వచ్చాయి. ద్రవ్యోల్బణం ప్రభావాన్ని నియంత్రించేందుకు బంగారంపై పెట్టుబడులు పెడుతుంటారు. కానీ స్టాక్ మార్కెట్లలో పరిస్థితులను బట్టి నిఫ్టీలో పెట్టుబడులపై రిటర్న్స్ వస్తాయి.

అమెరికా బ్యాంకింగ్ రంగంలో సంక్షోభం, ఉక్రెయిన్పై రష్యా యుద్ధం, గాజాలో హమస్పై ఇజ్రాయెల్ దాడులు, ఆర్థిక మాంద్యం ప్రభావంతో మున్ముందు ఇన్వెస్టర్లకు బంగారం స్వర్గధామంగా కనిపిస్తుందని చెబుతున్నారు. ఇప్పటికే గరిష్ట స్థాయికి చేరుకున్న వడ్డీరేట్లను ఈ ఏడాది యూఎస్ ఫెడ్ రిజర్వ్ మూడు సార్లు తగ్గిస్తామని చెప్పడంతో బంగారం ధరలు మరింత పెరుగుతాయని బులియన్ విశ్లేషకులు అంటున్నారు.

# టాటా మోటార్స్ కస్టమర్ కేర్ మహోత్సవ్



ముంబై, : భారతదేశవు అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్, వాణిజ్య వాహన వినియోగదారుల కోసం సమగ్ర కస్టమర్ ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్ అయిన 'కస్టమర్ కేర్ మహోత్సవ్'ను ప్రకటించింది. 14 జనవరి నుండి 30 మార్చి 2024 వరకు షెడ్యూల్ చేయబడింది, ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఉన్న అన్ని అధీకృత టాటా మోటార్స్ సర్వీస్ అవుట్లెట్లలో జరుగుతుంది. కస్టమర్ కేర్ మహోత్సవ్ ఫ్లీట్ ఓనర్లు మరియు ట్రక్ డ్రైవర్లతో వారి అవసరాలు మరియు అభివృద్ధి చెందుతున్న ట్రెండ్లను అర్థం చేసుకోవడానికి వారితో గొప్ప నిశ్చితార్థానికి అనువైన వేదికగా ఉపయోగపడుతుంది. శిక్షణ పొందిన సాంకేతిక నిపుణుల ద్వారా ఖచ్చితమైన వాహన తనిఖీలు, ఎంపిక చేసిన టాటా జెన్యూన్ విడిభాగాలపై ఆకర్షణీయమైన తగ్గింపులు మరియు వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్ ఫ్లీట్ మేనేజ్మెంట్ సొల్యూషన్స్ వంటి విలువ ఆధారిత సేవలకు యాక్సెస్ వంటి అనేక ప్రయోజనాలను కూడా ఇది వినియోగదారులకు అందిస్తుంది. మరియు ఫ్లీట్ ఎడ్జ్, ఇతరులలో. సంపూర్ణ సేవా 2.0 చొరవ కింద వారి కోసం ప్రత్యేకంగా రూపొందించిన సురక్షితమైన మరియు ఇంధన ఆదా డ్రైవింగ్ పద్ధతులు, ఆరోగ్య తనిఖీలు, పరిశుభ్రత కిట్లు మరియు విలువ ప్రతిపాదనలపై సమగ్ర శిక్షణ నుండి డ్రైవర్లు ప్రయోజనం పొందుతారు.

టాటా మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మిస్టర్ గిరీష్ వాఘ్మాట్లాడుతే, టాటా మోటార్స్లో, మా వ్యాపారంలోని ప్రతి అంశంలోనూ కస్టమర్-కేంద్రీకృత ఇమిడి ఉంది. మా ఆఫర్లు మరియు సేవలు కస్టమర్ ఫీడ్బ్యాక్ యొక్క కఠినమైన చక్రాలకు లోనవుతాయి, పూర్తి శాంతిని నిర్ధారిస్తాయి. మా వినియోగదారులకు శ్రద్ధ వహించండి.

ఈ మహోత్సవ్ మా గొప్ప మరియు వైవిధ్యమైన సేవలను ప్రదర్శించడానికి, సరైన వాహన మరియు డ్రైవర్ ఆరోగ్య తనిఖీలను నిర్వహించడానికి మరియు కస్టమర్లు మరియు ఇతర వాటాదారులతో మా సంబంధాన్ని బలోపేతం చేయడానికి రూపొందించబడింది. మన దేశం మొత్తం విస్తరించి, ఈ మహోత్సవం జరుపుకుంటారన్నారు.

## రెనో11 సిరీస్‌ను ఆవిష్కరించిన ఒప్పో



ఒప్పో ఇండియా తన రెనో సిరీస్ తాజా ఎడిషన్, రెనో11 ప్రో 5జి మరియు రెనో11 5జిలను విడు దల చేసింది. ఈ రెండు పరికరాలలో ఒప్పో తన ప్రొప్రైటరీ సాంకేతికత హైపర్టోన్ ఇమేజ్ ఇంజిన్ను పొందుపరచగా, వివరణాత్మక సూక్ష్మ ఛాయాచిత్రాల కోసం, నాలుగు ఏళ్ల పాటు మెరుగ్గా పని చేసే బ్యాటరీల కోసం బ్యాటరీ హెల్త్ ఇంజిన్, సురక్షితమైన, వేగవంతమైన ఛార్జింగ్ కోసం సూపర్వ్యూక్ , అలాగే బ్యాక్గ్రౌండ్లో ఎటువంటి లాగ్స్ మరియు అంతరాయం లేకుండా దాదావు 30 యాప్స్ పని చేసేలా రూపొందించబడిన ట్రినిటీ ఇంజిన్ వీటిలో ఉన్నాయి. రెనో11 ప్రో 5జి రూ.39,999 ధరతో, జనవరి 18, 2024 నుంచి విక్రయానికి అందుబాటులో ఉంటుంది. రెనో11 5జి జనవరి 25, 2024 నుంచి రెండు స్టోరేజ్ వేరియంట్లు వరుసగా- రూ.29,999 (128 జిబి) మరియు రూ.31,999 (256జిబి) ధరకు రిటైల్గా లభిస్తుంది. ఈ స్మార్ట్ఫోన్లు ఫ్లిప్కార్ట్, ఒప్పో ఇ-స్టోర్ మరియు మెయిన్లైన్ రిటైల్ అవుట్లెట్లలో అందుబాటులో ఉంటాయి. వీటి విడుదల సందర్భంలో ఒప్పో ఇండియా ప్రొడక్ట్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ సావియో డిసౌజా మాట్లాడుతూ, రెనో11 సిరీస్ సాఫ్ట్వేర్ ఆవిష్కరణను ఎలా నిర్వచించగలదో హైపర్టోన్ ఇమేజ్ ఇంజిన్, బ్యాటరీ హెల్త్ ఇంజిన్ , సూపర్వ్యూక్ టిఎ మరియు కలర్ఓఎస్ వంటి యాజమాన్య సాంకేతికతలలో ఒప్పో నైపుణ్యానికి నిదర్శనం. హార్డ్వేర్ను తన సామర్థ్యానికి అనుగుణంగా ఉంటుంది. మా వినియోగదారులకు ఈ కొత్త స్మార్ట్ఫోన్లను అందుబాటులోకి తీసుకువస్తున్నందుకు మేము నిజంగా సంతోషిస్తున్నామన్నారు.

### పెట్టుబడిదారుల సహాయం కోసం

## కాయిన్ డిసిఎక్స్1 మిలియన్ డాలర్ల నిధి

బెంగళూరు, జనవరి 12 2024 , భారతదేశం ప్రముఖ ఎఫ్ఐయు నమోదిత భారతీయ ఎక్స్ఛేంజీ, కాయిన్ సిడిఎక్స్ ఆఫ్షోర్ ఎక్స్ఛేంజీల నుండి పెట్టుబడిదారులకు అసెట్ బదిలీలను సులభతరం చేయడానికి 1 మిలియన్ డాలర్ల ట్రెజరీ ఫండ్ను కేటాయించినట్లు ప్రకటించింది. జనవరి 9 మరియు 1, 2024 మధ్య చేసిన అన్ని క్రిప్టో డిపాజిట్లపై ప్రత్యేకమైన 1% బోనస్ను అందించడానికి 1 మిలియన్ ట్రెజరీ ఫండ్ ఉపయోగించబడుతుంది. కాయిన్ డిసిఎక్స్ వినియోగదారులు తమ క్రిప్టోను నాన్-కంప్లైంట్ ఆఫ్షోర్ ఎక్స్ఛేంజీల నుండి ఎఫ్ఐయు -నమోదిత ఎంటిటీలకు సురక్షితంగా తరలించాలనుకునే సమయంలో సంఘంతో సంఘీభావంగా నిలబడాలని లక్ష్యంగా పెట్టుకుంది.

కాయిన్ డిసిఎక్స్ , గ్రోత్ స్ట్రాటజీ, విపి మినల్ తుక్రాల్ మాట్లాడుతూ రెగ్యులేటరీ ఫ్రేమ్వర్క్లు మరియు స్థానిక చట్టాలకు అనుగుణంగా ప్రాధాన్యతనిచ్చే ప్లాట్ఫారమ్లను ఉపయోగించాలని మేము ఎల్లప్పుడూ పెట్టుబడిదారులను సూచిస్తున్నాము. భారతీయ క్రిప్టో పర్యావరణ వ్యవస్థలో బాధ్యతాయుతమైన సంస్థగా,, పెట్టుబడిదా రులు తమ అసెట్ లను ఎఫ్ఐయు-కాని ఆఫ్షోర్ ఎక్స్ఛేంజీల నుండి మార్చుకోవాల్సిన ఆవశ్యకతను మేము అర్థం చేసుకున్నాము. ఆ దిశలో 1 మిలియన్ ట్రెజరీ ఫండ్ ఒక ముందడుగు.

మేము భారతీయ క్రిప్టో స్పేస్లో సురక్షితమైన, అనుకూలమైన మరియు పరిణతి చెందిన, మిలియన్ల మంది భారతీయుల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేసే భవిష్యత్తు కోసం ఆకాంక్షిస్తున్నాము. పరివర్తన మరియు సమ్మిళిత ఆర్థిక భవిష్యత్తుకు సహకరించడమే మా లక్ష్యం. అని అన్నారు.

## మైక్రాన్ ఫౌండేషన్‌తో యునిసెఫ్ భాగస్వామ్యం



హైదరాబాద్ -- మైక్రోన్ టెక్నాలజీ, ఇంక్. మైక్రోన్ ఫౌండేషన్ మరియు యునిసెఫ్ ఇండియా మధ్య కీలక భాగస్వామ్యాన్ని ప్రకటించింది, దీని లక్ష్యంతో గ్రామీణ ప్రాంత పిల్లలకు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మరియు గణితం విద్యపై ఆసక్తిని పెంపొందించవచ్చు. మరియు తక్కువ-ఆదాయ సంఘాలు. మైక్రోన్ ఫౌండేషన్ యొక్క 408,000 అమెరికన్ డాలర్ల గ్రాంట్ ఎస్టిఈఎం అభ్యాసాన్ని మరియు కర్నాటక మరియు తెలంగాణలోని బలహీనమైన పిల్లలు మరియు యువత కోసం 21వ శతాబ్దపు నైపుణ్యాలను పెంపొందించడానికి దైహిక విధానాలను బలోపేతం చేయడంపై దృష్టి సారించిన యునిసెఫ్ కార్యక్రమాలకు నిధులు సమకూరుస్తుంది.

ఈ మద్దతుతో, అటల్ టింకరింగ్ ల్యాబ్లను మెరుగుపరచడానికి మరియు ఎస్టిఈఎం విద్యతో బాలికల నిశ్చితార్థాన్ని పెంచడానికి పాఠశాలల్లో తక్కువ-ధర మేకర్స్పేస్లను ఏర్పాటు చేయడానికి యునిసెఫ్ కర్ణాటక మరియు తెలంగాణ అంతటా ఉన్న పాఠశాలలతో భాగస్వామ్యం చేస్తుంది.

ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంపొందించడానికి మరియు విద్యార్థులకు మద్దతునిచ్చేందుకు అవసరమైన కొన్ని నిధులను అందించడం ద్వారాయునిసెఫ్ - ఎటిఎల్లను బలోపేతం చేయడానికి, విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించడానికి వాలంటీర్లతో నిమగ్నమవ్వడానికి బాలికల ప్రాప్యతను విస్తరించడానికి జ్ఞాన-భాగస్వామ్యం మరియు వరా ప్లను నిర్వహించడం ద్వారా ఈ గ్రాంట్ సహాయం చేస్తుంది.

## స్మార్ట్ 8ని ప్రారంభించిన ఇన్ఫినిక్స్




- మొబైల్ టెక్నాలజీ పరిశ్రమలో ప్రముఖ బ్రాండ్ అయిన ఇన్ఫినిక్స్, స్మార్ట్ సిరీస్కి సరికొత్త జోడింపును ప్రకటించినందుకు సంతోషిస్తోంది - ఇన్ఫినిక్స్ స్మార్ట్ 8. ధర రూ 7299 , స్మార్ట్ 8 మెరుగైన స్మార్ట్ఫోన్ అనుభవాన్ని అందించడం ద్వారా సెగ్మెంట్ కోసం కొత్త ప్రమాణాలను సెట్ చేసే విశేషమైన ఫీచర్లు.

ఈ ఇన్ఫినిక్స్ ఆవిష్కరణ, సొగసైన డిజైన్ మరియు అత్యుత్తమ కార్యాచరణకు నిదర్శనం , ఇది వినియోగదారు అనుభవాన్ని అపూర్వమైన ఎత్తులకు పెంచుతుంది. పనితీరు మరియు చక్కదనం యొక్క ఖచ్చితమైన సమ్మేళనాన్ని అందించడానికి రూపొందించబడిన ఈ పరికరం మునుపటి స్మార్ట్ సిరీస్ విడుదలల కంటే గణనీయమైన అప్గ్రేడ్లను పరిచయం చేసింది. ఇది 50ఎంపి ) డ్యూయల్ ఏఐ కెమెరా, 90 పంచ్- హోల్ డిస్ప్లే, 8ఎంపి సెల్ఫీ కెమెరా, సైడ్-మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సార్ మరియు డైనమిక్ ఎక్స్టెండ్ పాండబుల్ నాచ్ ఫీచర్తో కూడిన మ్యాజిక్ రింగ్తో వస్తుంది, సరసమైన స్మార్ట్ఫోన్లు ఏమి చేయగలవో పునర్నిర్వచించాయి.

## మచిలీపట్నంలో రిలయన్స్ ట్రెండ్స్ ప్రారంభం




భారత దేశంలో అతి పెద్ద మరియు వేగముగా వృద్ధి చెందుతున్న అప్పా రెల్, ఫుట్వేర్ మరియు యాక్సరీస్ ప్రత్యేక చైన్ రిలయన్స్ ట్రెండ్స్ మచిలీ పట్నం, వరం సెంట్రల్ మాల్ మల్టీప్లెక్స్ , కృష్ణా జిల్లా ప్రాంతంలో తమ మొదటి నూతన స్టోర్ ని ప్రారంభించింది. 12000 అడుగుల విస్తీర్ణం గల ఈ నూతన ట్రెండ్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత మరియు ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉంది.

అలాగే ఈ స్టోర్ మచిలీపట్నం ప్రాంతవు వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా, అందుబాటైన ధరలో మరియు తాము చెల్లించిన ధరకు అత్యధిక విలువని కలిగి ఉంది.

ఈ పట్టణానికి చెందిన కస్టమర్లు సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్ వేర్, మేన్స్ వేర్, కిడ్స్ వేర్ మరియు ఫ్యాషన్ యాక్సరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక మరియు గొప్ప షాపింగ్ అనుభవం కోసం ఎదురుచూడవచ్చు ప్రత్యేకమైన ప్రారంభోత్సవపు ఆఫర్ కింద రూ.3999 షాపింగ్ చేస్తే రూ.249 కి ఆకర్షనీయమైన బహుమతి పొందవచ్చు.

అంతే కాదు రూ.3999 కొనుగోలు పై వినియోగదారులు రూ.2000 విలువగల కూపన్లు పూర్తి ఉచితంగా పొందగలుగుతారు.




## అమెజాన్‌లో గ్రేట్ రిపబ్లిక్ డే సేల్

బెంగళూరు : జనవరి 13 నుండి జనవరి 18, 2024 వరకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ని అమేజాన్ ఇండియా ప్రకటించింది, ప్రైమ్ మెంబర్లకు జనవరి 13వ తేదీ ఉదయం 12:00 నుండి 11:59 వరకు 12 గంటలు ముందుగా యాక్సెస్ లభిస్తుంది. స్మార్ట్ ఫోన్లు, వినియోగదారు ఎలక్ట్రానిక్స్, కిరాణా, ఫ్యాషన్ బ్యూటీ అవసరాలు, హోమ్ కిచెన్, పెద్ద ఉపకరణాలు, వంటి శ్రేణుల్లో కళాకారులు నేత కార్మికులు, మహిళా వ్యాపారవేత్తలు, స్టార్టప్లు, బ్రాండ్లు మరియు టీవీలు మరియు మరిన్నింటిని స్థానిక పొరుగు దుకాణాలతో సహా విక్రేతలు అందించే మిలియన్ల కొద్దీ ఉత్పత్తుల నుండి కస్టమర్లు షాపింగ్ చేయవచ్చు. పండుగ వేడుకల్లో భాగంగా అమెజాన్.ఇన్లో రెడ్మీ నోట్ 13 5జి యొక్క సహ మద్దతుతో 'గ్రేట్ రిపబ్లిక్ డే సేల్'ని ప్రకటించింది. గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ సందర్భంగా, కస్టమర్లు రెడ్మీ స్మార్ట్ ఫోన్లు, ఇంటెల్ ల్యాప్టాప్లు, క్యాడ్బరీస్, లాక్మే, లోరియల్, ప్యాంపర్స్, డోవ్, వాసెలిన్, గార్నియర్, మేబిలైన్, టీసీఎల్ శామ్ సంగ్ నుండి టెలివిజన్లు, పెద్ద ఉపకరణాలు వంటి బ్రాండ్ల నుండి ఎల్జీ నుండి పెద్ద ఉపకరణాలు నుండి గొప్ప విలువైన ఆఫర్ల కోసం ఎదురుచూడవచ్చు.

### బాలాసోర్ రైలు దుర్ఘటన బాధితులకు

## డొనేట్‌కార్ట్ ఉపశమనం



జూన్ 2, 2023న, ఒడిశాలోని బహనాగ బజార్ రైల్వే స్టేషన్లో కోరమాండల్ ఎక్స్ప్రెస్ మరియు రెండు రైళ్లను ఢీకొన్న విపత్కర ప్రమాదం వినాశకరమైన పరిణామాలకు దారితీసింది, దాదావు 300 మంది ప్రాణాలు కోల్పోయారు మరియు 1,200 మందికి పైగా గాయపడ్డారు. ఈ విషాద సంఘటనకు ప్రతిస్పందనగా, డొనేట్కార్ట్, ద్రవ్య విరాళాలకు బదులుగా అవసరమైన సరఫరా విరాళాలను సులభతరం చేసే సామాజిక సంస్థ, స్వస్తి, ది హెల్త్ క్యాటలిస్ట్, అట్టడుగువర్గాల ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం అంకితమైన ప్రముఖ ప్రజారోగ్య లాభాపేక్షలేని సంస్థ. మరియు దుర్బల సమూహాలు, విపత్తు వల్ల ప్రత్యక్షంగా ప్రభావితమైన ప్రాణాలతో బయటపడిన వారికి కీలకమైన సహాయాన్ని అందించడం విశేషం.. స్వస్తి హెల్త్ క్యాటలిస్ట్ నేషనల్ సోషల్ ప్రొటెక్షన్ కో-ఆర్డినేటర్ భూపతి పండరీనాథన్ మాట్లాఉడూతూ మేము స్వస్తి వద్ద కమ్యూనిటీల ఆరోగ్యం మరియు శ్రేయస్సు, ముఖ్యంగా సంక్షోభ సమయాల్లో భరోసా ఇవ్వడానికి కట్టుబడి ఉన్నాము. డొనేట్కార్ట్తో కలిసి పనిచేయడం వల్ల బాలాసోర్ రైలు ప్రమాదంలో ప్రాణాలతో బయటపడిన వారి అత్యవసర అవసరాలకు వేగంగా స్పందించడానికి మాకు అనుమతి లభించింది. వారి పునరుద్ధరణ ప్రయాణంలో సహాయం చేయడానికి తక్షణ సహాయ నిబంధనల నుండి సమగ్ర మద్దతు వరకు తగిన సహాయం అందించడం మా దృష్టి అని అన్నారు.

## మారుతీ సుజుకి గాడి మిల్టీ హై ట్రూ వాల్యూపే ప్రచారం




న్యూఢిల్లీ మారుతి సుజుకి ట్రూ వాల్యూ, భారతదేశవు అత్యంత విశ్వసనీయమైన పూర్వ-యాజమాన్య కార్ బ్రాండ్, నాణ్యమైన ప్రీ-ఓన్డ్ కార్లను కొనుగోలు చేయడానికి మరియు విక్రయించడానికి ప్రముఖ వన్-స్టాప్ డెస్టినేషన్, వాటిలో భాగంగా రెండు కొత్త బ్రాండ్ ఫిల్మ్లను ప్రారంభించింది - సర్ ట్రూ వాల్యూ పే ప్రతిపాదన. కొత్త టివిసిలు ప్రతి అధిక నాణ్యత గల మారుతీ సుజుకి ట్రూ వాల్యూ కారు దాని ఫెయిర్లో ఎలా విక్రయించబడతాయో మరియు రాజీపడని యాజమాన్య అనుభవం కోసం చూస్తున్న కస్టమర్లకు ట్రూ వాల్యూని హైలైట్ చేస్తుంది. ట్రూ వాల్యూ యొక్క సాటిలేని ప్రీ-ఓన్డ్ కార్ కొనుగోలు అనుభవాన్ని హైలైట్ చేయడానికి రూపొందించబడింది, కొత్త 'గాడి మిల్టీ హై ట్రూ వాల్యూపే' క్యాంపెయిన్ ప్రీ-ఓన్డ్ వాహనాలను కొనుగోలు చేయడానికి ట్రూ వాల్యూని ఎంచుకున్నప్పుడు కస్టమర్లు ఆనందించే ప్రయోజనాలను ప్రదర్శిస్తుంది.

## ఇబుల్లియన్‌లో డిజిటల్ ప్లాటినం బహుమతులు

డిపిఐఐటి గుర్తింపు పొందిన మరియు హిందుస్థాన్ ప్లాటినం ఆధారితమైన ఒక వినూత్న మెటల్ టెక్ స్టార్ట్-అప్ ఇబుల్లియన్ ప్రైవేట్ లి. , దాని ప్లాట్ఫారమ్ - డిజిటల్ ప్లాటినం మరియు పల్లాడియంపై ప్రత్యేకమైన బహుమతి ఎంపికను ప్రవేశపెట్టింది. ఇప్పుడు, వినియోగదారులు కనీసం రూ.100/- నుండి స్నేహితులు మరియు కుటుంబ సభ్యులకు ప్లాటినం మరియు పల్లాడియంను బహుమతిగా ఇవ్వవచ్చు. ఇబుల్లియన్ ప్లాట్ఫారమ్ ద్వారా, వినియోగదారులు సాంప్రదాయ సిల్వర్ మరియు గోల్డ్తో పాటు ప్లాటినం మరియు పల్లాడియంలలో సజావుగా పెట్టుబడి పెట్టవచ్చు మరియు బహుమతిగా ఇవ్వవచ్చు. ఈ ఫీచర్ భౌగోళిక అడ్డంకులను ఛేదిస్తుంది, వ్యక్తిగతీకరించిన సందేశాల ద్వారా హృదయపూర్వక భావాలను నింపడానికి వినియోగదారులను అనుమతిస్తుంది. బిజినెస్ ఆపరేషన్స్ హెడ్ రాజీవ్ రంజన్ మాట్లాడుతూ డిజిటల్ ప్లాటినం మరియు పల్లాడియం గిఫ్ట్ యొక్క మార్గదర్శక ఫీచర్ను పరిచయం చేస్తున్నందుకు మేము గర్విస్తున్నాము. పరిశ్రమలో ట్రైల్బ్లేజర్లుగా, ప్రపంచానికి తలుపులు తెరిచే ఈ విశిష్ట అవకాశాన్ని అందించడం పట్ల మేము సంతోషిస్తున్నాము.

## చేనేతపై జీఎస్టి కంపెన్సేషన్ కోసం
# తెలంగాణలో ప్రత్యేక విధానాన్ని రూపొందిద్దాం

**కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చేనేత పై జీఎస్టి కంపెన్సేషన్ కోసం తెలంగాణలో ప్రత్యేక విధానాన్ని రూపొందిద్దామని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్మున్షీ అన్నారు. మాజీ ప్రభుత్వ విప్ ఇరావత్రి అనిల్ కుమార్ తో కలిసి అఖిల భారత పద్మశాలి సంఘం చేనేత విభాగం అధ్యక్షులు యర్రమాద వెంకన్న గాంధీభవన్ లో దీపా దాస్మున్షీ ని కలిసి రాహుల్ గాంధీ భారత్ జొడో యాత్ర సందర్భంగా ఇచ్చిన జీఎస్టీ కంపెన్సేషన్ గురించి మరియు జీరో జివస్టి ఉద్యమం★ గురించి సవివరంగా వివరించడం జరిగింది. దీనిపై దీపా దాస్మున్షీ స్పందిస్తూ జీఎస్టీ పన్ను కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిది కనుక మనము చేనేత కళాకారులకు ఇచ్చే ఐదు శాతం జీఎస్టీ పరిహారం కోసం తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక విధానాన్ని రూపొందిద్దామని తెలిపారు. ఈ మేరకు తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో, ఢిల్లీ పెద్దలతో చర్చించి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. జీరో జీఎస్టీ ఉద్యమంలో భాగంగా చేనేత మహా వస్త్ర లేఖ పై ఇప్పటివరకు ఎంతమంది పార్లమెంటు సభ్యులు సంతకాలు చేశారనే విషయాన్ని ఆమె అడిగి తెలుసుకున్నారు.



## కీలక అంశాలపై భేటీ
# ఢిల్లీలో ముఖ్యమంత్రి బిజీ బిజీ



**● మల్లికార్జున ఖర్గేతో సమావేశమైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ● భేటీలో పాల్గొన్న రాహుల్ గాంధీ, దీపాదాస్ మున్షీ ● పార్టీ పెద్దలతో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు, నెలరోజుల పాలన, మంత్రివర్గ విస్తరణ, పార్లమెంట్ ఎన్నికలపై చర్చ ● త్వరలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించే అవకాశం**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సాయంత్రం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశమయ్యారు. ఈ భేటీలో ఏఐసీసీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ కూడా పాల్గొన్నారు. ఖర్గేతో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారుపై సీఎం రేవంత్ రెడ్డి చర్చించినట్లుగా తెలుస్తోంది. త్వరలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించే అవకాశముంది. రేవంత్ రెడ్డి ఢిల్లీలో బిజీబిజీగా గడిపారు. ఏఐసీసీ సమావేశంలో పాల్గొనడానికి ముఖ్యమంత్రి ఢిల్లీకి ఒకరోజు ముందుగానే చేరుకున్నారు. శనివారం రోజు కేంద్రమంత్రి పీయూష్ గోయల్తో, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్తో సమావేశమయ్యారు. మంత్రివర్గ విస్తరణతో పాటు నెలరోజుల పాలనపై కూడా ఆయన అధిష్టాన వర్గం పెద్దలకు వివరించారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలపై కూడా చర్చించారు. గవర్నర్ కోట ఎమ్మెల్సీలుగా మరియు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా ఎవరెవరిని తీసుకుంటే ప్రాధాన్యత ఉంటుందో ముఖ్యమంత్రి వివరించినట్లు సమాచారం. అదేవిధంగా మంత్రివర్గంలో తీసుకుపోయే ఆరుగురు మంత్రుల పేర్లపై కూడా ప్రాథమికంగా ఒక అవగాహనకు వచ్చినట్లు చెబుతున్నారు. ఢిల్లీ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి విదేశీ పర్యటనకు వెళ్తారు .ఈనెల 22వ తేదీన హైదరాబాద్కు తిరిగి వస్తారు. మన విదేశీ పర్యటనపై కూడా హైకమాండ్ కు సమాచారాన్ని ముఖ్యమంత్రి అందించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అనుసరించి కూడా ప్రాథమికంగా చర్చ జరిగింది.



# ఇండియా కూటమి కన్వీనర్గా ఖర్గే?

**● నేతల వర్చువల్ సమావేశంలో ప్రతిపాదన! ● త్వరలోనే స్పష్టత వస్తుందన్న నేతలు ● సీట్ల సర్దుబాటు, భవిష్యత్తు వ్యూహరచన ● భారత్ జోడో న్యాయ యాత్రలో భాగస్వామ్యం**

న్యూఢిల్లీ... ప్రతిపక్ష ఇండియా కూటమి సారథ్య బాధ్యతలను ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు అప్పగించాలని శనివారం నిర్వహించిన కూటమి నేతల వర్చువల్ భేటీలో ప్రతిపాదన వచ్చిందని సమాచారం. నేతల వర్చువల్ సమావేశంలో ప్రతిపాదన! మమత, కేజ్రీవాల్తో చర్చల అనంతరం తుది నిర్ణయం ఇండియా కూటమి నేతల వెల్లడి న్యూఢిల్లీ : ఇండియా కూటమి కన్వీనర్గా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేరు ప్రతిపాదనకు వచ్చినట్టు విశ్వసనీయంగా తెలిసింది. సీట్ల సర్దుబాటు, భవిష్యత్తు వ్యూహరచన, ఆదివారం నుంచి ప్రారంభం కానున్న రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్యాత్రలో భాగస్వామ్యం తదితర అంశాలపై ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యాయి.

ఈ సందర్భంగా ఖర్గే పేరును కన్వీనర్ పదవికి నేతలు ప్రతిపాదించినట్టు సమాచారం. తొలుత జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్కుమార్ పేరు వచ్చినప్పటికీ.. ఆ బాధ్యతలు స్వీకరించేందుకు ఆయన సిద్ధంగా లేరని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. అయితే.. కన్వీనర్ పోస్టుపై బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ, సమాజ్వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్తో చర్చించిన తర్వాత స్పష్టత వస్తుందని నేతలు చెబుతున్నారు. గతేడాది డిసెంబర్లో జరిగిన ఇండియా కూటమి నేతల సమావేశంలో ఖర్గే పేరు కూటమి ప్రధాని అభ్యర్థిగా ప్రకటించాలని మమతా బెనర్జీ ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఈ ప్రతిపాదనకు ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సైతం మద్దతు పలికారు. ఇదిలా ఉంటే.. శుక్రవారం వివిధ రాష్ట్రాలకు చెందిన పార్టీ లోక్సభ సమన్వయకర్తల సమావేశం నిర్వహించిన ఖర్గే.. ప్రజలకు మరింత దగ్గరయ్యేలా పని చేయాలని సూచించారు.

తొలుత గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఢిల్లీ, గోవా, దాద్రా నాగర్ హవేలీ, డామన్ అండ్ దయ్యూ నేతలతో సమావేశమైన ఖర్గే.. అనంతరం ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, చండీగఢ్, జమ్ముకశ్మీర్, లద్దాఖ్ నేతలతో సంప్రదింపులు జరిపారు.

# వారిది రెండు అంశాల ఎజెండా

**● వర్చువల్ మీటింగ్స్ మాత్రమే నిర్వహించగలరు ● ఇండియా కూటమిపై జేపీ నడ్డా సెటైర్స్**



న్యూఢిల్లీ... వచ్చే లోక్సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ ను ఓడించడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ఏర్పాటు చేసుకున్న ఇండియా కూటమిపై బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా సెటైర్లు వేశారు. లోక్సభ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై చర్చించేందుకు శనివారం ఉదయం ఇండియా పార్టీల నేతలు వర్చువల్ విధానంలో సమావేశం కావడాన్ని నడ్డా ఎద్దేవా చేశారు. వర్చువల్ కూటమి వర్చువల్ సమావేశాలు మాత్రమే నిర్వహించగలదు అని ఆయన ఎగతాళి చేశారు. ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలందరిదీ రెండు అంశాల ఎజెండా అని నడ్డా విమర్శించారు. వారి కుటుంబాలను, ఆస్తులను కాపాడుకోవడమే వారికి ముఖ్యమని ఆరోపించారు. ఢిల్లీలో జరిగిన బీజేవైఎం మీటింగ్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశ అభివృద్ధి.. యువత, రైతులు, మహిళల సాధికరత.. పేదరిక నిర్మూలన కోసం ప్రధాని మోదీ పనిచేస్తుంటే.. ప్రతిపక్ష పార్టీలు మాత్రం ప్రధాని మోదీని గద్దె దించడం లక్ష్యంగా పెట్టుకున్నాయని ఆయన మండిపడ్డారు. కరుణానిధి, ప్రకాశ్సింగ్ బాదల్ ఇప్పుడు లేరని, వాళ్లు ఎల్లప్పుడూ తమ పిల్లల రాజకీయ భవిష్యత్తు కోసమే ఆరాటపడ్డారని జేపీ నడ్డా ఆరోపించారు. ఇప్పుడు మమతాబెనర్జీ, శరద్పవార్, ఫరూఖ్ అబ్దుల్లా, ఎంకే స్టాలిన్ తదితరులు కూడా తమ వారసుల కోసమే తాపత్రయపడుతున్నారని విమర్శించారు. ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ తన భార్య, లోక్సభ సభ్యురాలు డింపుల్ యాదవ్ పొలిటికల్ ఫ్యూచర్ కోసం ఆరాటపడటం లేదా..? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతల్లో చాలామందిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని.. వారంతా సీబీఐ, ఈడీ దర్యాప్తులను ఎదుర్కొంటున్నారని నడ్డా తెలిపారు. పైగా ఆ అవినీతిపరులంగా దర్యాప్తు సంస్థలపైనే దూషణలకు దిగుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్గాంధీ కూడా బెయిల్పై బయట తిరుగున్నారని చెప్పారు.

## పీవోకేలో బ్రిటిష్ రాయబారి పర్యటనపై
# భారత్ తీవ్ర అభ్యంతరం

కశ్మీర్: పాకిస్థాన్ లోని బ్రిటన్ హైకమిషనర్ జానె మారియట్ ఇటీవల పాక్ ఆక్రమిత కశ్మీర్ లో పర్యటించారు. జనవరి 10న పీవోకేలోని మీర్పూర్ ప్రాంతానికి వెళ్లారు. దీనిపై భారత విదేశాంగ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని తెలిపింది. బ్రిటిష్ హైకమిషనర్, యూకే విదేశాంగ కార్యాలయ సిబ్బంది పీవోకేలో పర్యటించడాన్ని భారత్ తీవ్రంగా పరిగణించింది. భారత సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘించే ఈ చర్య ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఈ ఉల్లంఘనపై మా ఆందోళనను భారత్లోని బ్రిటిష్ హైకమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం.

జమ్మూకశ్మీర్, లద్దాఖ్ ఎప్పటికీ భారత్లోని అంతర్భాగాలే అని కేంద్ర విదేశాంగ శాఖ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. జానె మారియట్ పీవోకే పర్యటనపై పాక్ మీడియా కథనాలు ప్రచురించింది.

బ్రిటన్లో పాక్ సంతతికి చెందినవారిలో 70శాతం మంది మీర్పూర్ నుంచే ఉన్నారు. అందుకే, ఆమె ఇక్కడ పర్యటించారు అని పాక్ మీడియా పేర్కొంది. కాగా.. గతంలో పాక్లోని అమెరికా రాయబారి డొనాల్డ్ బ్లోమ్ కూడా పీవోకేలో పర్యటించిన విషయం తెలిసిందే.

## అమెరికాను భయపెడుతున్న
# శీతల తుపాను..

**2000 విమానాల రద్దు! - 2,400 విమానాలు ఆలస్యం**



షికాగో: అమెరికాను శీతాకాల పెను తుపాను భయపెడుతోంది. మిడ్వెస్ట్, దక్షిణ ప్రాంతాల్లో దాదావు 2,400 విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, మరో 2000 సర్వీసులను రద్దు చేసినట్లు అక్కడి ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్సైట్ పేర్కొంది. దీంతో విమానాశ్రయాల్లో వేలాది మంది ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు. షికాగోలోని ఓ-హారే అంతర్జాతీయ విమానాశ్రయంలో 40 శాతం విమానాల ల్యాండింగ్, టేకాఫ్ను రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు. షికాగో మిడ్వే ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్లో 60శాతం ఇన్బౌండ్, ఔట్ బౌండ్ విమానసేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఈ తుపాను ప్రభావం డెన్వర్, మిలాఫ్కీ మిచెల్ అంతర్జాతీయ విమానాశ్రయాలపైనా ఉన్నట్లు అక్కడి అధికారులు తెలిపారు. తుపాను ప్రభావంతో అమెరికా తూర్పు భాగంలో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చలిగాలుల తీవ్రత వల్ల దాదావు 150 మిలియన్ల మందికి పైగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు అక్కడి ప్రభుత్వ అధికారులు తెలిపారు. గ్రేట్ లేక్స్ ప్రాంతం (లేక్ సుపీరియర్, లేక్ మిచిగాన్, లేక్ హురాన్, లేక్ ఎరియే, లేక్ ఒంటారియో) లో దాదావు 2,50,000 ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని చెప్పారు. ఇల్లినాయ్లోనూ ఇదే పరిస్థితులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయానికే తుపాను షికాగో నగరంలోకి ప్రవేశించింది. దీని కారణంగా కొన్ని ప్రాంతాల్లో అర అడుగు మేర మంచు పేరుకుపోయింది. అమెరికాలోని కొన్ని ప్రాంతాల్లో మంచు తుపాను విరుచుకుపడే అవకాశం ఉండగా.. దక్షిణాన సుడిగాలులు (టోర్నడోలు) విజృంభిస్తాయని వాతావరణ శాఖ ఇదివరకే హెచ్చరించింది. ఈ వారం ప్రారంభంలో పెను తుపాను వల్ల అమెరికా తూర్పు భాగంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి లక్షల సంఖ్యలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఆ చేదు అనుభవాన్ని మరచిపోకముందే మరో తుపాను భయాందోళనలకు గురి చేస్తోంది.

## ఆటో డ్రైవర్ల ఉసురు తగులుద్ది
# రూ. 15 వేల భృతి ఇవ్వండి

**● మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మంచి పథకమే ● ఒక స్కీముతో ఇంకొకరికి ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత సర్కారుదే ● మాజీ మంత్రి హరీశ్ రావు**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులను రోడ్డన పడేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మంచి కార్యక్రమమే అయినా ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించడం అంతే ముఖ్యమని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణాలతో ఆటో కార్మికులు తమ కుటుంబాలను పోషించుకోలేని స్థితిలో ఉన్నారన్నారు. అంతేగాక, ఆటో డ్రైవర్లకు ప్రతి నెల రూ.15 వేల జీవన భృఎతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా డిగ్రీ కాలేజీ గ్రౌండ్లో ఆటో డ్రైవర్ల ఆటల పోటీలను శనివారం హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులు కొద్ది రోజులుగా నిరసనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా వారికి తగిన న్యాయం చేయాలన్నారు.

ప్రభుత్వం ఒకరికి మంచి చేస్తూ ఇంకొకరి ఉసురు పోసుకోవద్దని హరీశ్ రావు హితవు పలికారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మంచి కార్యక్రమమే అయినప్పటికీ బస్సులు దొరక్క ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మారుమూల గ్రామాలకు మరిన్ని బస్ సౌకర్యాలు పెంచాలన్నారు. ఆటో కార్మికులకు నెలకు 15వేల జీవన భృఎతి కల్పించాలని, లేదంటే వారు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని హరీశ్ రావు పేర్కొన్నారు. ఆటోవాలాల జీవితంలో పండుగ వాతావరణం కనుమరుగైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తమ బాధలు గట్టెక్కుతాయని అనుకున్నారని.. కానీ వచ్చిన వారం రోజులకే ఇలా రోడ్డున పడతామని అనుకోలేదంటున్నారని చెప్పారు. మరోవైపు, మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యాలు పెంచాలని ప్రభుత్వాన్ని హరీశ్ రావు కోరారు.

## అన్నగారి స్పూర్తి..
# బాబు ఆశయం నా లక్ష్యం

**● రైతులు, ప్రజల అభ్యున్నతి తనకు ముఖ్యం ● పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకు ఉపాధి కల్పనకు ప్రణాళిక ● టిడిపి ద్వారా ప్రజలకుసేవలందించేందుకు సిద్ధం ● అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం ● బాపట్ల ఎంపిగా పోటీచేసి ప్రజలకు అండగా నిలుస్తాను ● వైభవంగా విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పరిచయ కార్యక్రమం**



సూర్యప్రతినిధి, ఒంగోలు: ఎన్టీఆర్ సూర్తితో.. చంద్రబాబు ఆశయ సాదనే తన లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు.. రాష్ట్రాభివృద్ధిలో పసుపుజెండాకు అండగా తాను అడుగులు వేస్తున్నారు.. విజనరీ లీడర్ చంద్రబాబు బాటలో నడిచేందుకు ప్రజలకు సేవలను అందించేందుకు బాపట్ల ఎంపి అభ్యర్థిగా పోటీచేయాలని భావిస్తు టిడిపి అభివృద్ధిలో తన వంతుగా ముందుకు వస్తున్నారు విశ్రాంత ఐఆర్ఎస్ ప్రసాదరావు. బాపట్ల పార్లమెంటు నియోజకవర్గస్థాయిలో రైతుల దళితుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా ఎన్టీఆర్ స్పూర్తి చంద్రబాబు ఆశయ సాధనకై బాపట్ల పార్లమెంటు స్థానం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేయాలని పార్టీ టికెట్ ఆశిస్తున్నట్లు విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు అన్నారు. శనివారం బాపట్ల పట్టణంలో క్రిస్టియన్ భవన్ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ఏర్పాటుచేసిన ప్రజాపరిచయ వేదిక పై ఆయన మాట్లాడారు.

బాపట్ల పార్లమెంటు పరిధిలో బాపట్ల, రేపల్లె ,వేమూరు, చీరాల, పర్చూరు ,అద్దంకి, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో ప్రజలు గుర్తెరిగిన వ్యక్తిగా వృత్తిపరంగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజాసేవకు పునరంకితమవుతామన్నారు. ప్రధానంగా వ్యవసాయ రంగంపై ఆధారపడిన బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గంలో రైతులు గిట్టుబాటు ధర లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి ప్రధానంగా మయన్మార్, ఆస్ట్రేలియా నుండి వ్యవసాయ ఉత్పత్తులు భారతదేశానికి దిగుమతి చేసుకోవడమే ప్రధాన కారణం అన్నారు. దేశంలో రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకుండా పోయిందన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విశాలంగా విస్తరించి ఉన్న సముద్ర తీరానికి అనుసంధానంగా పరిశ్రమలు నెలకొల్పి ఆర్థికంగా యువతను బలోపేతం చేసేందుకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. అనేక సమస్యలతో సతమవుతవుతున్న బాపట్ల సమస్యల వాడిని పార్లమెంటు లో వినిపించేందుకు బాపట్ల ఎంపి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం చంద్రబాబు కల్పిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

పార్లమెంటులో ఏడు నియోజకవర్గాల్లో ప్రజలకు నాయకులను పరిచయం చేసుకుందామని ఈ ప్రజా పరిచయ వేదికను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా జనసేన జిల్లా జనసేన పార్టీ జిల్లా సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన అంతమొందించేందుకు టిడిపి పార్టీ ఎంపీ అభ్యర్థి గా సుందర్ రావు పోటీ చేస్తే వారి విజయానికి జనసేన పూర్తి సహకారం అందిస్తుందన్నారు . తొలుత పట్టణంలో చీలు రోడ్డు సెంటర్ నుండి ఓపెన్ టాప్ జీపు పై ప్రజలకు అభివాదం చేస్తూ ప్రసాదరావు పరిచయ వేదిక ప్రాంగణానికి చేరుకున్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ మహిళా అధ్యక్షురాలు తేళ్ల అరుణ, టిడిపి రాష్ట్ర ఎస్ఎస్ఎల్ ప్రధాన కార్యదర్శి దేవత సుందర రావు, కోటి ఆనంద్, సంతనూతలపాడు టిడిపి నాయకులు రంప తోటి అంకారావు, కంచర్ల సతీష్, దేవరపల్లి బాబురావు, సత్తెనపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ మొక్కపాటి రామచంద్రరావు, సత్య పల్లవి, గోవిందరావు, చింతగుంపల ప్రాంత టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మెదక్ ఎంపిగా పోటీ చేస్తా

## తెలంగాణ కోసం పదవీ త్యాగం చేశాను

**● ప్రత్యేక రాష్ట్రం కోసం పవిత్ర ఉద్యమం చేశా ● అన్ని వర్గాలతో సంబంధాలున్నాయి ● పార్టీ అధిష్టానం టికెట్ కేటాయిస్తే మెదక్ ఎంపిగా గెలిచి పార్టీకి బహుమతిగా ఇస్తా ● మాజీ ఎమ్మెల్సీ ఆర్. సత్యనారాయణ**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆరేళ్ల ఎమ్మెల్సీ పదవిని త్యాగం చేసిన ఆర్. సత్యనారాయణ భారత రాష్ట్ర సమితి నుండి మెదక్ పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. 30 ఏళ్ల జర్నలిస్ట్ అనుభవం, ఎన్నో ఉద్యమాలు నిర్మించిన పోరాటయోధుడు, బహుజనుల పక్షాన నిరంతరం శ్రమించిన ధీరుడు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం పోరాటం చేసిన ఆర్. సత్యనారాయణ తెలంగాణకు జరిగిన అన్యాయం, అసమానతలపై ఎన్నో కథనాలు రాసి తెలంగాణ పక్షపాతిగా నిలిచారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే ట్యాగ్తో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమంలో భాగంగా బుద్ధిజీవుల పక్షాన తెలంగాణ విద్యావంతుల వేదికకు అనుబంధంగా మంజీరా రచయితల సంఘంలో బాధ్యునిగా ఉంటూ ఎన్నో సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి ఎంతో మంది మేధావులను ప్రత్యేక తెలంగాణ వైపు నడిపించారు.

స్వతహాగా మెదక్ జిల్లా వరిగుంతం గ్రామానికి చెందిన ఆర్. సత్యనారాయణ ఉన్నత విద్యను అభ్యసించారు. సమాజానికి సేవలందించాలనే సదుద్దేశ్యంతో జర్నలిజంలో ప్రవేశించారు. జర్నలిస్టుగా తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఎన్నో కథనాలు రాసి అవార్డులు, రివార్డులు సాధించారు. అన్నింటికి మించి తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. 2001లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించిన కెసిఆర్కు అనుంగు శిష్యుడిగా ఉన్నారు. కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి వ్యూహాత్మకంగా జర్నలిస్టుగా ఎంతో అనుభవం ఉన్న ఆర్. సత్యనారాయణను టిఆర్ఎస్ పార్టీ బరిలోకి దింపింది. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్రెడ్డి హయాంలో సైతం భారీ ఆధిక్యంతో గెలుపొంది ఆర్. సత్యనారాయణ తెలంగాణ వాదానికి ఊపిరి పోశారు. ఆ తదుపరి రాజకీయ వ్యూహంలో భాగంగా పార్టీ అధినేత కెసిఆర్ ఆదేశాలతో ఆరు సంవత్సరాల ఎమ్మెల్సీ పదవిని 9 నెలలకే రాజీనామా చేశారు. మెదక్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షునిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేసిన ఆర్. సత్యనారాయణ జిల్లా కేంద్రం సంగారెడ్డిలో ఉద్యమాన్ని నిర్మించి సమైక్యవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించారు.

ఆ తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ ఎలాంటి పదవీ దక్కలేదు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత టిఎస్పిఎస్ సభ్యునిగా అవకాశం కల్పించారు. కానీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పరాజయం కావడంతో తన పదవికి రాజీనామా చేసి త్యాగ నిరతిని నిరూపించుకున్నారు.

అయితే త్వరలో జరగబోయే మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం టిఆర్ఎస్ నుండి పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్రావులకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను మొదటి నుండి తెలంగాణ పక్షపాతిగానే ఉన్నానని తెలంగాణ రాష్ట్ర సమితిలో అధినేత సూచన ప్రకారం ఎమ్మెల్సీ పదవిని సైతం త్యాగం చేశానని గుర్తు చేశారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో అన్ని వర్గాలతో సంబంధాలున్నాయన్నారు. తనకు బిసి సామాజిక వర్గాల ఓట్లు అధికంగా ఉండగా తన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన లక్ష ఇరవై వేల ఓట్లు ఉంటాయని తెలిపారు. పార్టీ అధిష్టానం తనకు టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# అంబేడ్కర్ స్మృతివనం అపూర్వం



శ్రీకాకుళం, సూర్య బ్యూరో ప్రతినిధి : విజయవాడ స్వరాజ్ మైదానంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ స్మృతివనాన్ని ఈ నెల 19న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రారంభిస్తారని వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో పార్టీ ఎస్సీ సెల్ విభాగా నేతలతో కలిసి మాట్లాడారు. 18.81 ఎకరాల స్థలంలో రూ.400 కోట్లతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అంబేడ్కర్ స్మృతివనం, కాంస్య విగ్రహ నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని చెప్పారు. అంబేడ్కర్ విగ్రహం ఎత్తు 125 అడుగులు కాగా, పాదపీఠం ఎత్తు 85 అడుగులు అని, దీంతో మొత్తం విగ్రహం ఎత్తు 210 అడుగులు ఉంటుందన్నారు. ప్రపంచంలో ఇదే అత్యంత ఎత్తయిన అంబేడ్కర్ విగ్రహం అన్నారు. స్మృతివనంలోని అంబేడ్కర్ ఎక్స్పీరియన్స్ సెంటర్, కన్వెన్షన్ సెంటర్, మినీ థియేటర్, ఫుడ్ కోర్టు, చిన్నారులకు ప్లే ఏరియా, గార్డెన్లు, మ్యూజిక్ ఫౌంటెయిన్, వాటర్ ఫౌంటెయిన్లు కూడా సీఎం జగన్ ప్రారంభిస్తారని వివరించారు. స్మృతివనం ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర పండుగలా నిర్వహిస్తున్నారన్నారు. ప్రపంచంలోనే అద్భుతమైన కళాఖండంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతివనాన్ని తీర్చిదిద్దారని, విజయవాడకే సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచే అంబేడ్కర్ విగ్రహ ప్రారంభ మహోత్సవానికి రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది హాజరవుతున్నారని తెలిపారు. జిల్లా నుంచి హాజరయ్యేందుకు ప్రతినిధులు బ్యాండానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసామని పేర్కొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలోనే ఉద్యోగులకు గుర్తింపు

● సమస్యలను పరిష్కరిస్తున్న ప్రభుత్వం మాదే ● దశాబ్దాల కష్టాలకు జగనన్న పరిష్కారం చూపుతున్నారు ● 108,104 వాహనాల ఉద్యోగులకు అండగా ఉంటాం ● సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం ● రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ● 108, 104 వాహనాల సిబ్బందితో మంత్రి చర్చలు ● సానుకూలంగా స్పందించిన ఉద్యోగ సంఘాల నాయకులు ● సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటన



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రభుత్వ ఉద్యోగులందరికీ తగిన గుర్తింపు, గౌరవం దక్కేలా వైసీపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. పలు సమస్యల పరిష్కారం కోరుతూ 104 , 108 వాహనాల ఉద్యోగులు తాజాగా సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈ నెల 22 నుంచి సమ్మె నిర్వహించాలని ఉద్యోగులు నిర్ణయం తీసుకోవడంతో ఆయా ఉద్యోగ సంఘాల నాయకులతో మంత్రి విడదల రజిని చర్చలు జరిపారు. గుంటూరు కొరిటెపాడు రోడ్డు చంద్రమౌళి నగర్లోని తన కార్యాలయంలో మంత్రి విడదల రజిని ఉద్యోగులతో శనివారం ఈ చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ 108, 104 వాహనాల ఉద్యోగులను ఆప్కాస్ లో చేర్చాలనే వినతిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి దృష్టికి తీసుకెళతామని చెప్పారు. 104, 108 ఉద్యోగులకు ప్రభుత్వ నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని సంఘాల నాయకులు కోరగా.. వెంటనే ప్రతిపాదనలు తయారుచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఉద్యోగులు కోరుతున్నవాటిలో ప్రధానమైన శ్లాబ్ పద్ధతిని వెంటనే అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి నెలా ఉద్యోగులకు క్రమం తప్పకుండా జీతాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు 104, 108 ఉద్యోగుల జీతాలను సమయానికి అందించేవికావని పేర్కొన్నారు. ఇప్పుడు ప్రతి నెలా జీతాలు విడుదల చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇకపై కూడా ప్రతి నెలా మొదటి వారంలోని ఉద్యోగులందరికీ జీతాలు అందేలా కృషి చేస్తామన్నారు.

**ఉద్యోగులకు ఏ కష్టం రాకుండా చూస్తున్నాం**

మంత్రి విడదల రజిని మాట్లాడుతూ 108 ఉద్యోగులు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అత్యవసర సేవలు అందించే విషయంలో 108 సిబ్బంది చేస్తున్న కృషి ఎంతో గొప్పదని చెప్పారు. జగనన్న ప్రభుత్వంలో ఉద్యోగులకు ఏ కష్టం రాకుండా చూసుకుంటున్నామని తెలిపారు. 104, 108 ఉద్యోగులకు అండగా ఉంటామని, ఏ సమస్య లున్న మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా 104, 108 వాహనాలను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చేశారని కొనియాడారు. ఈ రోజు ఈ రెండు వాహనాలు మన దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఏపీలో మెరుగైన సేవలను ప్రజలకు అందిస్తున్నాయని తెలిపారు. ప్రజలకు ఎలా రాజీ లేకుండా సేవచేస్తున్నామో, అలానే ఉద్యోగులకు కూడా ఏ సమస్యలు రానీకుండా పనిచేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి సానుకూలంగా స్పందించారని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారని ఉద్యోగ సంఘాల నాయకులు సమావేశం అనంతరం తెలిపారు. సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నామన్నారు. మంత్రిని కలిసిన వారిలో 108 ఉద్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బి.కిరణ్కుమార్, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.మహేష్, సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.శ్రీనివాసరావు, 104 ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వి.ఫణికుమార్, ఉపాధ్యక్షుడు రాంబాబు, అరబిందో సంస్థ నుంచి ప్రాజెక్టు మేనేజర్ ఎంవీ సత్య నారాయణ, జోనల్ మేనేజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జులైలో జీతాలు పెంచుతాం అంగన్వాడీలు సమ్మె విరమించాలి



ఏపీలో ఓవైపు అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తుండగా, మరోవైపు మున్సిపల్ కార్మికులు కూడా డిమాండ్ల సాధన కోసం ఉద్యమిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వానికి ఉద్యోగుల పట్ల సానుభూతి ఉందని తెలిపారు. జులైలో అందరికీ ఆమోదయోగ్యమైన విధంగా వేతనాలు పెంచుతామని వెల్లడించారు. యూనియన్లు ఇప్పటికైనా ఆలోచించి సమ్మె విరమించుకోవాలని సజ్జల పిలుపునిచ్చారు. అంగన్వాడీ కార్యకర్తలకు నేరుగా విజ్ఞప్తి చేస్తున్నాం... ఇది జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం. పూర్తిగా పేదల పక్షపాత ప్రభుత్వం. ఉద్యోగుల పట్ల, ముఖ్యంగా అంగన్వాడీ కార్యకర్తల పట్ల మరింత ఆదరణ కలిగిన ప్రభుత్వం. మీరు కూడా ప్రభుత్వంలో భాగమే. మీ బాధ్యతను మీరు సక్రమంగా నిర్వర్తించకపోతే... సమాజానికి అందాల్సిన సేవలు అందవు కాబట్టి దయచేసి అర్థం చేసుకోండి. వెంటనే సమ్మెను విరమించాలని యూనియన్లకు, యూనియన్ల ప్రతినిధులకు, అంగన్వాడీ కార్యకర్తలకు, సహాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాం అంటూ సజ్జల ప్రభుత్వ గళం వినిపించారు.

# మేరీమాత మహోత్సవంలో పాల్గొన్న నారా లోకేష్



● బిసి నేత నాగేశ్వరరావుతో యువనేత భేటీ ● మంగళగిరి అభివృద్ధికి సహకారం కోరిన నారా లోకేష్

మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : తాడేపల్లి రూరల్ కుంచనపల్లి ఆర్సిఎం అధ్వర్యంలో నిర్వహించిన మేరీమాత మహోత్సవాల్లో యువనేత నారా లోకేష్ పాల్గొన్నారు. శనివారం సాయంత్రం కుంచనపల్లి గ్రామానికి వెళ్లిన లోకేష్ కు మత పెద్దలు సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం ప్రార్థనల్లో పాల్గొన్న లోకేష్ కు చర్చి ఫాదర్ ఆశీర్వచనం అందించారు. తర్వాత ఉండవల్లిలో ప్రముఖ బిసి నేత వల్లభాపురం నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రజకులు ఎదుర్కొంటున్న పలు వృత్తిపరమైన సమస్యలను నాగేశ్వరరావు యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు. లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా తాను చేపట్టిన యువగళం పాదయాత్రలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిగా అధ్యయనం చేశానని చెప్పారు.

గత టిడిపి ప్రభుత్వం రజకులతోపాటు ఇతర చేతివృత్తుల వారికోసం ఆదరణ పథకం ద్వారా 90శాతం సబ్సిడీతో పనిముట్లు అందించిందని గుర్తుచేశారు. ఇందుకోసం రూ.964 కోట్లు వెచ్చించామని చెప్పారు. ప్రభుత్వం మారే సమయంలో కొనుగోలుచేసిన పనిముట్లను ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం లబ్ధిదారులకు అందించకుండా పాడుబెట్టిందని చెప్పారు. టిడిపి-జనసేన ఆధ్వర్యంలో రాబోయే ప్రజాప్రభుత్వం రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తుందని తెలిపారు.

రజక వృత్తిపనిపై ఆధారపడిన వారి కోసం అత్యాధునిక సమీకృత దోబీఘాట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. మంగళగిరి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే ప్రణాళికలు తమవద్ద ఉన్నాయని, ఇందుకు మీవంతు సహాయ, సహకారాలు అందించాల్సిందిగా లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# భోగి మంటలతో సంక్రాంతికి భోగ భాగ్యాలు వెల్లివిరియాలి



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : భోగి మంటలతో ఈ సంక్రాంతికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుటుంబ సభ్యులందరి ఇళ్లల్లో భోగ భాగ్యాలు వెల్లివిరియాలని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆకాంక్షించారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినాల సందర్భంగా తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఏడాది పంటలు పుష్కలంగా పండి రైతులకు సుఖ సంతోషాలు కలగాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలని, భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్త సంవత్సరం అందరికీ మంచి జరిగే విధంగా మార్పులు జరగాలని తెలిపారు.

**తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: సంక్రాంతి పండుగ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు తెలియజేశారు.తెలుగు వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భోగి, సంక్రాంతి,కనుమ పండుగల సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశ విదేశాలలో నివసిస్తున్న తెలుగు వారందరికి ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో శుభాకాంక్షలు చెప్పారు.ఈ పండుగలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంతంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.అందరికి అష్టైశ్వర్యాలు సిద్ధించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు అభిలషించారు.పతంగులు ఎగరేసేవాళ్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,రోడ్లపై పరుగెత్తవద్దని,ఒక భవనంపై నుంచి వేరే భవనాలపైకి గంతులేయడం, విద్యుత్ తీగలు,స్థంభాలకు దూరంగా ఉండాలని చిన్నారులు,యువతకు ఎంపీ రవిచంద్ర హితవు పలికారు.

# అంగన్వాడీల జీతాలు పెంచాలి



● సంక్రాంతి పూట ప్రభుత్వం సమ్మెకు ముగింపు పలకాలి ● రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి ● అంగన్వాడీల ఆందోళనకు మద్దతు పలికిన జేడీ. లక్ష్మీనారాయణ, చలసాని శ్రీనివాస్, తమ్మారెడ్డి భరద్వాజ, సత్యారెడ్డి, సిహెచ్. బాబురావు తదితరులు ● వేతనాలు పెంచాలని మంత్రి బొత్సతో ఫోన్లో విజ్ఞప్తి చేసిన జెడి.లక్ష్మీనారాయణ, చలసాని శ్రీనివాస్

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : విజయవాడ ధర్నా చౌక్ లోని అంగన్వాడీల నిరవధిక సమ్మె 33వ రోజు దీక్షా శిబిరంలో జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు జేడీ లక్ష్మీనారాయణ, ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్, ప్రముఖ సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, ఆంధ్రసేన నాయకులు సినీ నిర్మాత సత్యారెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబురావు తదితర నేతలు పాల్గొని అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అంగన్వాడీలు టీచర్లకు 3000, ఆయాలకు 2000 అయినా కనీసం వేతనం పెంచాలని చేసిన విజ్ఞప్తి న్యాయ సమ్మతమైనదన్నారు. పెరిగిన ధరవరల్లో వేతనాలు పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు. గత 33 రోజులుగా పట్టుదలగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీల ఆవేదన ప్రభుత్వం అర్థం చేసుకోవాలని, ఇప్పటికైనా మొండిపట్టు వీడాలి, వేతనాలపై నిర్దిష్ట ప్రతిపాదనలతో ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. సంక్రాంతి సందర్భంగా అయినా సమ్మెను ప్రభుత్వమే విరమింప చేయాలి, పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. వేతనాల పెంపుపై నిర్దిష్ట ప్రతిపాదన లేకుండా సమ్మెను విరమించాలని కోరటం సమంజసం కాదు. అంగన్వాడీలను తొలగిస్తామని, ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేస్తామని బెదిరింపులకి పూనుకోవటం సరికాదన్నారు. అంగన్వాడీల ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం. ప్రభుత్వంతోనూ, మంత్రులతోనూ చర్చిస్తాం, వేతనాలు పెంచాలని కోరుతాం, మా వంతు కృషి చేస్తాం. నిత్యం ధరల పెరుగుతుండగా ఐదు సంవత్సరాల వరకు వేతనాలు పెంచకూడదని ప్రభుత్వం వాదించడం సమంజసం కాదని పేర్కొన్నారు. అంగన్వాడీల కష్టానికి తగు వేతనం ఉండాలన్నారు. ప్రజల, అంగన్వాడీల కష్టాలను ప్రభుత్వ అర్థం చేసుకోవాలి తప్ప, ప్రభుత్వం ఇబ్బందులను అంగన్వాడీలు అర్థం చేసుకోవాలని చెప్పడం అర్థరహితం అన్నారుఎం లక్ష మంది అంగన్వాడీలను విధుల్లోంచి తొలగిస్తామని చెప్పటం అప్రజాస్వామికం. రాజకీయ దృష్టితో కాకుండా న్యాయ సమ్మతమైన టువంటి ఆందోళనగా దీనిని చూడాలన్నారు. వేతనాలు పెంచితే అందరూ సమ్మెలు చేస్తారని చెప్పటం తగదు. సమ్మెలు చేయాల్సిన పరిస్థితి రాకుండానే సమస్యల పరిష్కరించడం ప్రభుత్వాల బాధ్యత. ఆందోళనలు, సమ్మెలు చేయడం కార్మికుల, ప్రజల హక్కు . ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సమ్మెలు, ఆందోళనలకు మద్దతు తెలిపిన వైసిపి, నేడు సమ్మెలు చేయకూడదనే ద్వంద్వ వైఖరి తగదు. ఇప్పటికైనా ప్రభుత్వమే చొరవ తీసుకోవాలి, సమ్మెకు ముగింపు పలకాలి. లేని ఎడల అంగన్వాడి సంఘాలు చేపట్టే ఆందోళనకు మా సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పోతిన వెంకట రామారావు, అంగన్వాడి నేతలు బేబీ రాణి, సుబ్బారావమ్మ, సుప్రజ, గజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలోకి బొప్పన భవ కుమార్



విజయవాడ , సూర్య బ్యూరో ప్రతినిధి : వైఎస్సార్సీపీ విజయవాడ అధ్యక్షుడు బొప్పన భవ కుమార్ తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ నెల గుడివాడ లో జరగనున్న చంద్రబాబు మీటింగ్ లో టీడీపీ లో చేరనున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో వంగవీటి రాధాకృష్ణ శనివారం భవ కుమార్ కార్యాలయానికి వెళ్లి రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలు, రాజకీయ భవిష్యత్తు గురించి చర్చించారు. కాగా భవ కుమార్ 2014 లో వైసీపీ కార్పొరేటర్ గా పనిచేశారు. 2019 లో విజయవాడ తూర్పు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి పాలయ్యారు. తరువాత నామినేటెడ్ పదవులు ఆశించి భంగపడ్డారు. భవ కుమార్ ను బుజ్జగించే క్రమంలో పార్టీ విజయవాడ నగర అధ్యక్ష పదవి ఇచ్చి శాంతింపజేశారు. నామినేటెడ్ పదవుల పంపకం విషయంలో తనకు అన్యాయం జరిగిందని భావించిన నాటి నుంచి ఒకింత కినుక వహించిన భవ కుమార్ పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం తగ్గించడంతో నగరంలో జరిగే పార్టీ కార్యక్రమాలకు సైతం దూరంగా ఉంటూ వచ్చారు. ఈ క్రమంలో రాజకీయంగా మంచి భవిష్యత్తు కల్పిస్తామనే టీడీపీ భరోసాతో వైఎస్సార్సీపీ వీడుతున్నట్లు తెలిసింది.

# అప్పన్న ఆలయంలో ఉత్సవాల నిర్వహణ ప్రశంసనీయం


● స్వామి, అమ్మవార్ల అలంకరణలు అపురూపం
● భక్తులకు మరిన్ని మెరుగైన సదుపాయాలు కల్పించండి



పెందుర్తి, సూర్య బ్యూరో ప్రతినిధి : దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరహాలక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో పలు ఉత్సవాలు నిర్వహణ అత్యంత అపురూపమని విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర సరస్వతి స్వాములు కొనియాడారు. అందుకు ఇటీవల జరిగిన ముక్కోటి ఏకాదశి, పగల్ పత్, రాపత్ ఉత్సవాలు విజయవంతము కావడం ప్రధాన కారణం అన్నారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు , విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు సింహాద్రి నాథుడు అలంకరణలతో ప్రత్యేకము గా రూపొందించిన 2024 క్యాలెండర్ ను శనివారం శారదాపీఠాధిపతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వరూపానందేంద్ర మాట్లాడుతూ సింహాద్రినాథుడు అలంకరణలు క్యాలెండర్ రూపంలో ప్రచురించి వాటిని భక్తులకు అందజేయడం అత్యంత అభినందనీయమన్నారు. ఇలా చేయడం వల్ల భక్తుల్లో ఆధ్యాత్మిక భక్తి భావం మరింతగా పెరుగుతుందన్నారు. సింహగిరిపై జరుగుతున్న పలు అభివృద్ధి పనుల వివరాలు తెలుసు కోవడము తో పాటు భక్తులకు మరిన్ని మెరుగైన సదుపాయాలు కల్పించే దిశగా కృషి చేయాలని గంట్ల శ్రీనుబాబుకు స్వామీజీలు సూచించారు. స్వామి అమ్మవార్లకు ధనుర్మాసంలో నిర్వహిస్తున్న అలంకరణలు, పూజలు అపురూపంగా ఉన్నాయని వారు కొనియాడారు.

# టీడీపీ,జనసేన తొలి జాబితా సిద్ధం

## సంక్రాంతికి విడుదల?



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీలో ఎన్నికల రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. సీఎం జగన్ వైసీపీ అభ్యర్థుల కసరత్తు తుది దశకు చేరింది. గెలుపే ప్రామాణికంగా, సామాజిక సమీకరణాలే కీలకంగా జగన్ అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. జగన్ ఓటమి లక్ష్యంగా పొత్తుతో బరిలోకి దిగుతున్న టీడీపీ, జనసేన తొలి జాబితా విడుదలకు నిర్ణయించాయి. బీజేపీతో పొత్తు పైన స్పష్టత రాకపోయినా..వైసీపీ నుంచి ఎన్నికల అడుగులు వేగంగా పడుతున్న వేళ తాము ముందుకు వెళ్లాలని డిసైడ్ అయ్యాయి.

**ఉమ్మడి అభ్యర్థుల ప్రకటన :** వైసీపీలో అభ్యర్థుల ఖరారు అవుతున్న వేళ తాము వేగంగా స్పందించాలని చంద్రబాబు, పవన్ నిర్ణయించారు. రెండు పార్టీల మధ్య సీట్ల ఒప్పందం పైన సూత్రప్రాయంగా నిర్ణయానికి వచ్చారు. జనసేనకు 20-25 సీట్లు ఇస్తామని టీడీపీ ప్రతిపాదించగా, 40 సీట్ల వరకు దక్కించుకోవాలని పపన్ ప్రయత్నిస్తున్నారు. ముందుగా రెండు పార్టీల నుంచి సీట్లు ఖాయమైన అభ్యర్థులతో సంక్రాంతి రోజున తొలి జాబితా విడుదల చేయాలని చంద్రబాబు, పవన్ నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. అందులో భాగంగా.. ఇప్పటికే సిట్టింగ్ లకు తిరిగి సీట్లు ఖాయమని చంద్రబాబు హామీ ఇచ్చారు. అటు జనసేన నుంచి సీనియర్లకు తొలి జాబితాలో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మరోసారి మార్పు అవసరం లేని నియోజకవర్గాల అభ్యర్థులను తొలి జాబితాలో ప్రకటించేందుకు సిద్ధమయ్యారు.

***తొలి జాబితా సిద్ధం :*** తొలి జాబితాతో కుప్పం- చంద్రబాబు, మంగళగిరి -లోకేశ్, టెక్కలి - అచ్చెన్నాయుడు, కనిగిరికి ఉగ్ర నరసింహారెడ్డి, తిరువూరుకు శ్యావల దేవదత్, ఆచంటకు పితాని సత్యనారాయణ, ఆళ్లగడ్డకు భూమా అఖిలప్రియ, బొబ్బిలికి బేబి నాయన, తునికి యనమల దివ్య, వెంకటగిరిలో కురుగుండ్ల రామకృష్ణ, గుడివాడ- వెనిగళ్ల రాము, గంగాధర నెల్లూరుకు డాక్టర్ థామస్ పేర్లు ఇప్పటికే ఖరారయ్యాయి.కమలాపురం -పుత్తా నరసింహారెడ్డి, అరకు- దన్ను దొర, మండపేట- వేగుళ్ల జోగేశ్వరరావు, పీలేరు- నల్లారి కిశోర్ కుమార్రెడ్డి, ఉరవకొండ- పయ్యావుల కేశవ్, కోవూరు- పోలంరెడ్డి దినేశ్ రెడ్డి, పత్తికొండ- కేఈ శ్యాంబాబు, గోపాలపురం - మద్దిపాటి వెంకటరాజు, పొన్నూరు- ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, మాడుగుల - పీవీజీ కుమార్, ఉంగుటూరు - గన్ని వీరాంజనేయులు పేర్లు తొలి జాబితాలో ఉండే అవకాశం ఉంది.

**ఎవరెక్కడ :** ఇక, జనసేన నుంచి 10 మంది వరకు తొలి జాబితాలో ప్రకటించే ఛాన్స్ కనిపిస్తోంది. పవన్ కల్యాణ్ భీమవరం నుంచి పోటీ చేయటం ఖాయమని చెబుతున్నారు. తెనాలి - నాదెండ్ల మనోహర్, తణుకు -విడవడ రామచంద్రరావు, తాడేపల్లిగూడెం -బొల్లి శెట్టి శ్రీనివాస్ , నరసాపురం - బొమ్మిడి నాయకర్, కాకినాడ రూరల్ - పంతం నానాజీ , పిఠాపురం - ఉదయ శ్రీనివాస్. రామచంద్రపురం -చిక్కం దొరబాబు, గజపతివురం - పడాల అరుణ , గాజువాక -సుందరవు సతీష్, భీమిలి - పంచకర్ల సందీప్ లేదా పెందుర్తి -పంచకర్ల రమేష్ బాబు, ఎలమంచిలి -సుందరవు విజయ్ కుమార్, ముమ్మిడివరం -పీతాని బాలకృష్ణ పేర్లు ఖరారయినట్లు విశ్వసనీయ సమాచారం. చివరి నిమిషంలో మార్పులు చేర్పులు జరిగితే మినహా ఈ జాబితాను ఇరు పార్టీల అధ్యక్షులు ప్రకటించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.

# 5 వేల మంది పేదలకు సంక్రాంతి కానుక పంపిణీ

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : సంక్రాంతి పండుగ సందర్భంగా 5000 మంది పేదలకు 15 రకాల నిత్యవసర సరుకులతో కూడిన కిట్లను జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాసుద్దీన్ (ఐజా) అందజేశారు.శనివారం భవానిపురంలోని మసీదే రజా దగ్గర ఏర్పాటు చేసిన భారీ కార్యక్రమంలో ఆయన ఈ సరుకులను పేదలకు ఒక క్రమ పద్ధతిలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గయాసుద్దీన్ మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం తాను ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏటా హిందువులకు సంక్రాంతి కానుక, ముస్లింలకు రంజాన్ తోఫా, క్రిస్టియన్లకు క్రిస్మస్ కానుకలను వరుసగా అందజేస్తున్నామని చెప్పారు. ఇచ్చిన మాట కోసం ఎన్ని ప్రయాసలకైనా ఓర్చి ఈ కానుకలను అందజేస్తున్నట్లు ఐజా వివరించారు. ప్రతి పేదవాడు తమ పండుగలను సంతోషంగా చేసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కానుకలను ఏటా అందజేయడం జరుగుతుందని గయాసుద్దీన్ చెప్పారు. కార్యక్రమం ప్రారంభానికి ముందుగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు, విజయవాడ నగర ప్రజానీకానికి ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, ఐజా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు. ఐజా అందజేస్తున్న సంక్రాంతి కానుకను తీసుకునేందుకు వేలాదిగా ప్రజలు తరలి రావడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భవానిపురం పోలీసులు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.






# భోగభాగ్యాలనిచ్చే భోగీ పండుగ

**సంక్రాంతి పండుగ వచ్చిందనగానే భోగి మంటలు, హరిదాసు, ముగ్గులు, రేగుపళ్లు, ఆటపాటలు, గాలిపటాలు ఇలాంటివి గుర్తుకు వస్తాయి. భోగి మంటల చుట్టూ చేరి ఆట పాటలతో సందడి చేస్తారు. ఆ తర్వాత భోగి మంటలపై పాత్రలతో నీళ్లు వేడిచేసుకుని అందులో కొన్ని నల్లటి నువ్వులు, రేగిపండ్లు వేసుకొని ఇంటిల్లిపాది స్నానాలు చేస్తారు. ఇలా చేయడం ద్వారా శుభ ఫలితాలు కలుగుతాయని పెద్దలు అంటుంటారు. ఇలా భోగి రోజు ఉదయమంతా భోగి మంటలు, నువ్వులు, పల్లీలతో చేసిన పులగం, పాయసం లాంటి తీపి వంటకాలు చేసుకుని ఆరగిస్తూ బంధుమిత్రులందరితో సందడిగా గడిపితే.. ఆ రోజు సాయంత్రం చిన్న పిల్లలపై భోగి పండ్లను పోస్తారు. ఇప్పటికీ చాలా మందికి భోగి రోజు చిన్న పిల్లలపై భోగి పండ్లు ఎందుకు పోస్తారో తెలియదు? మీరు ఆ జాబితాలో ఉన్నారా? అయితే పండుగ స్టార్ట్ అయ్యేదే భోగి మంటలతో. మరి ఆ భోగి రోజు ఎందుకు మంటలు వేస్తారో, దాని వల్ల లాభం ఏముంది? సినిమాల్లో ఓ సంబురంలా చూపించే భోగి వేడుకలు నిజంగా అలాగే జరుగుతాయా? ఇలాంటి అంశాలు ఇప్పుడు తెలుసుకుందాం.**

చాంద్రమానం పాటించే తెలుగువారు సౌరమానం ప్రకారం జరిపే పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు జరుపుకునే సంక్రాంతి సంబరాలలో మొదటిది బోగి పండగ. ఇది ఇతర పండుగల వలె తిథి ప్రధానమైనది కాదు. ఇది ధనుర్మాసానికి, దక్షిణాయనానికి ఆఖరు రోజు, మకర సంక్రమణానికి పూర్వపు రోజు. రైతులకు పంట పర్యాయాలు ముగిసి ఈపండుగ నాటికి ఇంటికి వచ్చేస్తాయి. వాళ్ళకు వ్యవసాయపు పనులు రద్దీ తగ్గి సుఖంగా కాలక్షేపం చేయడానికి వలసిన విశ్రాంతి లభించే కాలమిది. చేతి కందిన పంటను అనుభవించడానికి తెచ్చుకుని భోగభాగ్యాలు అనుభవానికి రైతులకు వీలు కలిగించే పండుగ ఇది.

కనుకనే "భోగి" అని పేరు వచ్చింది. గోదా దేవి తిరుప్పావై రచన పూర్తి చేసిన ముప్పయవ నాడు రంగనాధుడు ప్రత్య క్షమై, ఆమెను వివాహమాడ తానని, సకల భోగాలు సమకూరుస్తానని చెప్పి, వివాహ మాడగా, వివాహ తంతు పూర్తికాగానే ఆమె స్వామి వారిలో ఐక్యం పొందుతుంది. అందుకే భోగి అని ఈ పర్వదినానికి పేరు. జన సామాన్యానికి భోగ భాగ్యాలు ఇచ్చే రోజని ప్రతీతి. బోగినాడు మేఘాధిపతియైన ఇంద్రపూజ చేయడం అనవాయితీ. బోగినాడు బలి చక్రవర్తి అణగిన దినంగా చెపుతారు. సాంప్రదాయాచరణ ప్రకారం ఈనాడు బోగిపీడ నివారణకై తెల్లవారగానే అభ్యంగన స్నానం చేయడం విధాయక కృత్యం

తెలుగు ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకొనే పెద్ద పండగ సంకాంత్రి. చిన్న, పెద్దా తేడా లేకుండా మూడు రోజుల పాటు ఈ పండగ సంబరాల్లో మునిగితేలుతారు. ఇకపోతే సంక్రాంతి ముందు రోజున భోగిని జరుపుకుంటారు. గ్రామాల్లో ఈ రోజున కుటుంబ సభ్యులందరూ తెల్లవారు జామునే లేచి భోగి మంటలు వేస్తారు. పాత వస్తువులన్నీ ఆ మంటల్లో వేసి.. అంతా మంచి జరగాలని కోరుకుంటారు. ధనుర్మాసంలో వచ్చే భోగికి భోగి పర్వం, భోగభాగ్యాలను తీసుకువచ్చే పండుగ అని పేరు. ఈ పండుగ వస్తుందంటే రెండు రోజుల ముందే చిన్న, పెద్ద అందరూ కలిసి మంట వేసేందుకు కలప గురించి ఎలా అని ఆలోచించడం మొదలుపెడతారు.





ఊరు శివారు ప్రాంతంలో పాత పడిన కర్రలను తీసుకువస్తారు. సేకరించిన తరవాత పండుగ ముందు రోజు రాత్రికి అన్ని సిద్ధం చేసుకుంటారు. తెల్లవారుజామున అందరూ నిద్ర లేచి, నలుగు పిండితో స్నానం చేసి భోగి మంటను వేస్తారు.

భోగి మంటల దగ్గరకు పెద్దలు, చిన్నవారు వచ్చి చలి మంట కాచుకుంటారు. మరికొందరు గొబ్బెమ్మలను, పిడకలను వేస్తారు. మంటలు పెద్దవిగా రావడానికి మామిడి, రావి, మేడి తదితర ఔషధ మొక్కల ఆకులను వేస్తారు. మంటల్లో కాలిన ఆ ఔషధ మొక్కల గాలి పీల్చిడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. దీంతో మనసు ప్రశాంతగా మారి

## చెడు దృష్టి, దిష్టి తొలగిపోతుంది

అదే కాకుండా భోగి పండ్లు పోయడం ద్వారా తమ పిల్లల మీద ఉన్న చెడు దృష్టి, దిష్టి తొలగిపోతుందని ప్రజల విశ్వాసం. ప్రతి ఒక్కరి తలపై భాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుందట.. ఇలా పిల్లల తలపై భోగి పండ్లు పోసి దాని ప్రేరేపితం చేస్తే.. వారిలో జ్ఞానం పెరుగుతుందని, ఆరోగ్యంగా జీవిస్తారని పెద్దల నమ్మకం.సంక్రాంతి– నాలుగు రోజుల పండగంట! మీకు తెలుసా మరి?ఈ సంప్రదాయం వెనుక ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు.. ఇక ఐదేళ్ల లోపు పిల్లలకి ఈ భోగి పళ్లను పోస్తారు. ఈ వయసు ఉన్న పిల్లల్లో ఇమ్యూనిటీ పవర్ చాలా తక్కువగా ఉంటుంది. అలాగే జీర్ణవ్యవస్థ, ఊపిరితిత్తులూ చాలా బలహీనంగా ఉంటాయి. ఈ సమయంలో పోసే భోగి పళ్లు నిజంగా చిన్న పిల్లల పాలిట అమృతంలా పనిచేస్తాయని చెప్పుకోవచ్చు. ఎందుకంటే రోగనిరోధక శక్తిని పెంచే విటమిన్ సి రేగుపళ్లలో అధికంగా ఉంటుంది. అదేవిధంగా రేగు పళ్లు జీర్ణసంబంధమైన వ్యాధులను నివారించేందుకు, ఉదరసంబంధ ఇబ్బందుల నుంచి ఉపశమనం కలిగించేందుకు చాలా బాగా యూజ్ అవుతాయి. ఇదండీ భోగి రోజు పిల్లలపై రేగుపళ్లు పోయడంలో ఉన్న అసలు సంగతి. కాబట్టి మీరు కూడా ఈ భోగి రోజు మీ పిల్లలపై తప్పకపోయండి.

## భోగి పళ్లను ఎలా తయారుచేస్తారంటే..

భోగి అనగానే చాలా మందికి భోగి మంటలతో పాటు పిల్లలకు పేరంటం చేసి వారి మీద పోసే రేగుపళ్లు గుర్తుకువస్తాయి. అవే రేగుపళ్లు కాస్తా ఆ రోజు భోగి పళ్లుగా మారుతాయి. ఈ భోగిపండ్ల కోసం రేగుపండ్లు, బంతిపూల రెక్కలు, చెరుకుగడలు, చిల్లర నాణేలు కలిపి వాడతారు. ఇకపోతే కొందరు శనగలు కూడా ఈ పండ్లలో కలుపుతారు. ముందుగా పిల్లలకు కొత్త దుస్తులు వేసి వారిని అందంగా రెడీ చేస్తారు. ఆ తర్వాత అందరూ కలిసి పిల్లలకు హారతి ఇచ్చి దిష్టి తీయిస్తారు. అనంతరం సిద్ధం చేసుకున్న భోగి పండ్లను గుప్పిట నిండుగా తీసుకుని పిల్లల చుట్టూ మూడు సార్లు తిప్పి వారి తల మీద పోసి ఆశీర్వదిస్తారు. ఇలా పోసిన పండ్లను ఎవరూ తినరు. అయితే ఈ



## భోగి పళ్లు(రేగుపళ్లు) ఎందుకు వేస్తారంటే

భోగి పళ్లు: ఐదేళ్లలోపు పిల్లలకే ఈ భోగి పళ్లు(రేగుపళ్లు) ఎందుకు వేస్తారంటే వారికి రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. ఇలాంటి వారికి ఈ పళ్లు అమృతంగా పని చేస్తాయి. ఎందుకంటే ఇందులో విటమిన్ 'సి' ఉంటుంది. పళ్లు తలపై నుంచి వేయడం వల్ల శిరస్సులో ఉండే బ్రహ్మరంధ్రం ప్రేరేపితమైన జ్ఞానం పెరుగుతుందని పెద్దల భావన. పళ్లతో పాటు బంతిపూల రెక్కలు వేస్తారు. ఎందుకంటే క్రిమికీటకాలు దరిచేరవని, ఎలా అంటే బంతిపూల ప్రాథమిక లక్షణం క్రిములను చంపడమే. దీంతో పాటు ఇవి చర్మానికి తగలడం వలన చర్మ సంబంధిత వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అదేంటంటే..భోగి రోజున రేగి పళ్లను పిల్లల తల మీద పోడం వల్ల శ్రీమన్నారాయణుడి దివ్య ఆశీస్సులు లభిస్తాయని ప్రజలు భావిస్తారు. అంతే కాకుండా.. పురాణాల ప్రకారం.. బదరీ వనంలో పరమ శివుడిని ప్రసన్నం చేసుకునేందుకు నరనారాయణులు ఘోర తపస్సు చేశారట. ఆ టైమ్లో వారి తపస్సుకు మెచ్చిన దేవతలు వారి తలల మీద బదరీ పళ్లను కురిపించారని నానుడి. ఈ బదరీ పళ్లనే రేగు పండ్లు అని కూడా పిలుస్తారు. అప్పటి సంఘటనకు గుర్తుగా చిన్నపిల్లలను నారాయణుడిగా భావించి సంక్రాంతి ముందు రోజు భోగి పండ్లను పోసే సంప్రదాయం వచ్చిందని ప్రతీతి.



మనలో ఉన్న చెడు లక్షణాలు, అలవాట్లు వదిలేస్తామని పూర్వీకుల భావన. కానీ ప్రస్తుతం అందరూ ముందు రోజు వాహనాల టైర్లు సంపాదించి మంటలను వేస్తున్నారు. దీని వల్ల ఆరోగ్యానికే కాదు, వాతావరణానికి కూడా హానికరం. ఈసారైన మంటల్లో టైర్లు వాడకుండా ఉండేలా చూడండి. ఇంకా భోగి మంటల్లో ఇంట్లో ఉండే పాత వస్తువులు మంటల్లో వేస్తాం. వాటిల్లో ఉండే చెదలు లాంటి పురుగులతో మనకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకే ఈ సంప్రదాయాన్ని పెద్దలు తీసుకువచ్చారు. ఇక తెల్లవారిన తర్వాత చిన్న పిల్లల సందడి మొదలవుతుంది. ఎందుకో తెలుసా రేగుపళ్లతో చిన్నారులకు దిష్టి తీస్తారు. ఐదు సంవత్సరాల్లోపు ఉండే పిల్లలకు ముత్తైదులందరూ రేగుపళ్లు, చెరుకు ముక్కలు, బంతి పూల రెక్కలు, చాక్లెట్లు పెట్టి దిష్టి తీస్తారు. దీంతో వాటిని తీసుకునేందుకు పిల్లలందరూ సంతోషంగా వారికి నచ్చింది తీసుకుంటారు. రేగుపళ్లే ఎందుకుంటే సాక్షాత్తు నారాయణుడే రేగు చెట్టు కింద ఆశ్రమాన్ని ఏర్పాటు చేసుకుని, ఆ ఫలాన్ని తింటూ తపస్సు చేశాడని చెబుతారు. దీనికి ప్రతీకగా పిల్లలను నారాయణుడుగా భావించి రేగుపళ్లు వేసే సంప్రాదాయం వచ్చింది.



సూర్య

features@suryaa.com








**కలియుగ ప్రత్యక్షదైవమైన శ్రీవేంకటేశ్వరస్వామివారి సన్నిధిలో జరిగే ప్రతి అంశం భక్త కోటికి అమితాసక్తికరమైనదే. స్వామి వారి పూజలు, కైంకర్యాలు, ప్రసాదాల నివేదనలు వరకు అన్నీ ఆగమశాస్త్రం ప్రకారమే సాగుతుంటాయి. జగద్రక్షకుడైన శ్రీవారికి నిత్యం ఎన్నో రకాల ప్రసాదాలను నివేదిస్తున్నారు. బోజ్ఞానం ప్రకారం ఆలయంలో ఘంట మోగుతున్న సమయంలో ఉదయం.. బాలభోగం, మధ్యాహ్నం.. రాజభోగం, రాత్రి. శయనభోగం సమర్పిస్తారు. తిరుమల శ్రీవారు ఎంత ప్రసిద్ధో ఆయన లడ్డూ ప్రసాదం కూడా అంతే ఫేమస్. దానికి ఉన్న డిమాండ్ ఇంతా అంతా కాదు. భక్తులు శ్రీవారి దర్శనానికి ఎంత పోటీ పడతారో, అదే రీతిలో లడ్డూ ప్రసాదానికి పోటీ పడతారు. ఆయా సేవలను బట్టి చక్కెర పొంగలి, కట్టు పొంగలి తదితర నైవేద్యాలు పెడతారు. మొత్తంగా 50 రకాల ప్రసాదాలు స్వామివారికి వినియోగిస్తారు. అయితే, శ్రీవారికి కమ్మటి దోసెలు, ఘాటైన మిరియాల అన్నం నైవేద్యంగా పెడతారనే విషయం తెలుసా ! ఇలా ప్రతి పూట అనేకానేక ప్రసాదాలను స్వామి వారికి ఆరగింపు చేస్తున్నారు. సర్వజగద్రక్షకుడైన స్వామి వారికి నివేదించే ప్రసాదాలను ఎవరు వండాలి? ఎలా వండాలి? ఎవరు నివేదించాలి? ఎంత పరిమాణంలో తయారు చేయాలి? అనే ఆసక్తికర అంశాలపై జనం ఆసక్తిగా యోచిస్తారు కూడా.. ఇందుకు సంబంధించిన వివరాలు మీ కోసం ప్రత్యేకం...**

ఆగమశాస్త్రాన్ని అధ్యాయాలుగా సుప్రభాతం నుంచి ఏకాంత సేవ వరకు ఆగమోక్తమైన కార్యక్ర మాలు నిత్యం తిరుపతి వెంకన్నకు జరుగుతాయి. ఈ క్రమంలోనే శ్రీవారికి నివేదన చేసే ఎన్నో ప్రసాదాల గురించి వర్ణించడం మనతరం కూడా కాదు. తిరుమల అంటే అందరికీ లడ్డూ ప్రసాదం గుర్తుకొస్తుంది. ఆయా సేవ లను బట్టి... చక్కెర పొంగళి, పెరుగన్నం ప్రసాదాలూ స్వామి వారికి సమర్పిస్తారనీ తెలుసు. మరి... వెంకన్నకు కమ్మని దోసెలు పెడతారని తెలుసా? ఘాటైన మిరియాల అన్నం వండి వడ్డిస్తారని



తెలుసా? ఇవి మాత్రమే కాదు... ఏడుకొండల వాడికి పూట పూటకూ ఒక మెనూ.. రుతువులను బట్టి ఆహారం! స్వామి వారికి సకల విధమైన నైవేద్యం! వైఖానస ఆగమోక్తమైన అచార నియమాలతో శ్రీనివాసునికి దాదా వు 50 రకాల ప్రసాదాలను విని యోగిస్తున్నారు. దర్శనానంతరం పులిహోరా, పొంగలి, దద్దోజనం తదితరా లు భక్తులకు అంద జేస్తారు. అర్జిత సేవలు పొందే భక్తులకు వడ, దోశ, జిలేబి, మహాలడ్డూ వంటి ప్రసాదాల పరిచయం ఉంటుంది. అయితే, శ్రీవారికి అనునిత్యం షడ్రసోపేతమైన పదార్థా లతో నిత్య నైవేద్యం జరుగుతుంది.

## ప్రసాదాల తయారీ

సర్వజగద్రక్షకుడైన ఏడుకొండలవాడికి నైవేద్యం ఎప్పుడు పెట్టాలి, ఏమి పెట్టాలి, ఏ పదార్థాలు ఏ కొలతలతో ఉండాలి, ఎవరు వండాలి, ఎలా పెట్టాలి, ఎవరు పెట్టాలి వంటివన్నీ ఆగమశాస్త్రంలో స్పష్టంగా పేర్కొన్నారు.అచ్చంగా దాని ప్రకారమే తిరుమలలో ప్రసాదాల తయా రీ, సమర్పణ జరుగు తుంది. ప్రసాదాలతయారీ కోసం మామిడి, అశ్వత్థ, పలాస వృక్షాల ఎండు కొమ్మలనే ఉపయోగిస్తారు. పాలు గారే చెట్ల కొమ్మలు, ముళ్ల చెట్లుగానీ వంటకు వినియోగించరు. ప్రసాదం వండేవారు వంట సమయంలోగానీ, తర్వాతగానీ వాసన చూ డరు. వాసన సోకకుండా ముక్కు, నోటికీ అడ్డుగా వస్త్రం పెట్టుకుంటారు. ఇక... శ్రీవారికి సమర్పించేదాకా బయటి వారెవరూ దానిని చూడకూడదని చెపుతారు.

## నైవేద్యం పెట్టేది ఇలా

ప్రసాదం సమర్పించడానికి ముందు గర్భాలయాన్ని నీళ్ళతో శుద్ధి చేస్తారు. గాయత్రీ మంత్రం జపి స్తూ నీళ్లు చల్లుతారు. వండిన ప్రసాదాలను మూత పెట్టిన గంగాళాల్లో దేవుడి ముందు ఉంచుతారు. స్వామి, ప్రసాదాలు, నైవేద్యం సమర్పించే అర్చకుడు మాత్రమే గర్భగుడిలో ఉంటారు. గర్భాలయం తలుపులు మూసే స్తా రు. విష్ణు గాయత్రి మంత్రం పఠిస్తూ అర్చకుడు ప్రసాదాల మీద నెయ్యి, తుల సి ఆకులు చల్లుతారు. కుడిచేతి గ్రాసముద్రతో ప్రసాదాన్ని తాకిన అర్చకుడు స్వామి కుడి చేతికి దానిని తాకించి, నోటి దగ్గర తాకుతారు. (స్వామికి గోరు ముద్దలు తినిపించడం అన్న మాట.) పవి త్ర మంత్రాలు ఉచ్ఛరిస్తూ అన్నసూక్తం నిర్వర్తిస్తా రు. చరాచర సృష్టికి కర్త అయిన స్వామి నైవేద్యం సమర్పించడం అంటే, సృష్టిలో ఆకలితో ఉన్న సమస్తాన్నీ సంతృప్తి పరచడమే. ఈ విధంగా స్వామి ని వేడుకుంటూ, ముద్ద ముద్దకీ నడుమ ఔషధగుణాలున్న ఆకులు కలిపిన నీటిని సమర్పిస్తారు. నైవేద్యం సమర్పించేంత వరకూ ఆలయంలో గంట మోగుతూనే ఉంటుంది. ఇది స్వామికి భోజనానికి పిలువుగా దీనిని భావిస్తారు. రోజుకు మూడు పూటలా స్వామికి నైవేద్యం సమర్పిస్తారు. ఉదయం ఆరు, ఆరున్నర గంటల మధ్య బాలభోగం సమర్పిస్తారు. పది, పదకొండు గంటల మధ్య రాజభోగం, రాత్రి ఏడు - ఎనిమిదింటి మధ్య శయనభోగం సమర్పిస్తారు. తిరుమల గర్భగుడిలోని స్వామి మూల విగ్రహం ఎత్తు 9.5 అడుగులు. దీనికి అనుగుణంగానే స్వామికి ఏ పూట ఎంత పరిమాణంలో ప్రసాదం సమర్పించాలో కూడా శాస్త్రంలో నిర్దేశించారు. నైవేద్యం సమర్పించిన తర్వాత భక్తులకు దీనిని పంచుతారు. ప్రత్యేక రోజులలో ప్రత్యేక నైవేద్యాలు కూడా సమర్పిస్తారు.







## ఎన్ని రకాలో

శ్రీవారికి రోజూ జరిగే నిత్య సేవల విరామ సమయంలో వివిధ రకాలైన నివేదనలు జరుగుతుం టా యి. ప్రభాత సమయంలో శ్రీవారికి జరిగే సుప్రభాత సేవలో నవనీతం, గోక్షీరంతో తయా రు చేసిన పదార్థాలను నివేదిస్తారు. తోమాలసేవ పూర్తయ్యాక నల్లనువ్వులు, బెల్లం, శొంఠితో నివేదన, సహ స్రనామార్చనసేవ తర్వాత మీగడ, వెన్న, పెరుగుతో తయారు చేసిన అన్నాన్ని వినియోగి స్తారు. రోజువారిగా చిత్రాన్నం, దద్దోజ నం, క్షీరాన్నం, కదంబం, పాయస నివేదిస్తారు.మధ్యహ్న అరా.దనలో నాదుకం, లడ్డూ, దోశ, వడ, అప్పం, నివేదిస్తా రు. రాత్రి మిరియాలతో తయారు చేసిన మరీచ్యాన్నం, ఉడాన్నం, నివేది స్తారు. రాత్రి ఏకాం తసేవలో గసగసాలతో తయారు చేసిన పాలు, నెయ్యిలో వేయించిన జీడిపప్పు, పాయస నివేదనం జరు గుతుంది. మూలమూర్తికి జరిగే నివేదనలే కాక ప్రత్యేకంగా వారవు నివేదనలు కూడా ఉన్నాయి. వీటితో అనేక రకాల మధుర ఫలాలలను సైతం స్వామివారికి నివేదనలుగా సమర్పిస్తారు.

### వకుళాదేవి పర్యవేక్షణలో

గర్భాలయ ప్రాకారంలోని ఆగ్నేయ మూల లోని వంటశాలలో సిద్ధం చేసిన ప్రసాదా లను స్వామి వారికి నివేదించాలని శాస్త్రం తెలిపింది. ఈ వంటకాలన్నీ కట్టెల పొయ్యి పై మాత్రమే తయారు చేస్తారు. ఈ అన్న ప్రసా దాల తయారి పోటులో జరిగే వంట కాలను శ్రీనివాసుడి మాతృమూర్తి వకుళాదే వి పర్యవేక్షిస్తారని ఆలయ చరిత్ర చెబుతో ంది. పోటు పక్కనే వకుళాదేవి ఆలయం ఉంది.

### స్వామివారికి గోరు ముద్దలు

నైవేద్యం సమయం లో స్వామి వారిని శిశువుగానే పరిగ ణించాలని ఆగమ శాస్త్రం ఘోషిస్తోంది. పిల్లలను లాలించి.. బుజ్జగించి గోరు ముద్ద లను తినిపించినట్లుగా నైవేద్యం పెట్టాలి. ఈ అనుభూతితోనే స్వామి వారికి నివేదన చేస్తారు.. మిగిలిన సమయంలో స్వామి వారిని ప్రభువుగా భావించి కైంకర్యాలు చేస్తారు.

### లడ్డూ ప్రసాదం

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదం గురించి వేరే చెప్పాలా.. స్వామివారి దర్శనానికి భక్తులు ఎంత ప్రాధాన్యం ఇస్తారో, అంతే ప్రాధాన్యం లడ్డూ ప్రసాదానికి ఇస్తారు. అయితే, శ్రీవారికి ఎన్నో కైంకర్య సేవలు ఉంటాయి. ఆయా సేవలను బట్టి చక్కెరపొంగలి, కట్టు పొంగలి, పెరుగన్నం లాంటి ప్రసాదాలు స్వామివారికి సమర్పిస్తారు. అయితే, వెంకన్నకు కమ్మటి దోసెలు, ఘాటైన మిరియాల అన్నం నైవేద్యంగా పెడతారనే విషయం చాలా మందికి తెలియదు. ప్రతి నిత్యం శ్రీవారి కైంకర్య సేవకు ఓ మెనూ ఉంటుంది. రుతువులను బట్టి ఆహారం ఉంటుంది.

### మధుర ఫల ప్రసాదం

రుతువులను బట్టి నైవేద్యాల్లో మార్పు ఉండదు కానీ స్వామివారి అలంకారం, ప్రసాదాల నివేదనల్లో మాత్రం ఆయా రుతువుల్లో లభించే ఫల, పుష్పాలు వినియోగిస్తారు. వార్షికోత్సవాల్లో ఆయా రుతు వుల్లో లభించే మధుర ఫలాలను



నివేదిస్తారు. ఇవి అన్ని శ్రీవారి ఉద్యాన వనాల నుంచే సేకరించేం దుకు వీలుగా తిరుమల తిరుపతి దేవస్థానం భారీగా వివిధ ఫల వృక్షాలను పెంచుతోంది.

### స్వామి మెనూ ఇదీ

ఉదయం సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపిన తర్వాత అప్పుడే తీసిన చిక్కని వెన్న నురుగు తేలే ఆవుపాలు సమర్పిస్తారు. తోమాల, సహస్రనామ అర్చన సేవల తరువాత నువ్వులు, సొంఠి కలిపిన బెల్లం నైవేద్యంగా పెడుతారు. ఆ తరువాత బాలభోగం సమర్పిస్తారు. దీంతో ప్రాతఃకాల ఆరాధన పూర్తవుతుంది. సర్వదర్శనం మొదలవుతుంది. అష్టోత్తర శతనామ అర్చన తర్వాత రాజభోగం సమ ర్పణ జరుగుతుంది. మళ్లీ సర్వదర్శనం మొదలవుతుంది. సాయంకాల ఆరాధన తర్వాత గర్భాల యం శుద్ధి చేసి... స్వామిని తాజా పూలతో అలంకరిస్తారు. అష్టోత్తర శతనామ అర్చన తర్వాత శయనభోగం సమర్పిస్తారు. అంతటితో అయిపోయినట్టు కాదు! అర్ధరాత్రి తిరువీశం పేరుతో బెల్ల వు అన్నం (శుద్ధాన్నం, గూడాన్నం) పెడతారు. ఇక పవళించే సమయం దగ్గరపడుతుంది. ఏకాంత సేవలో భాగంగా నేతిలో వేంచిన బాదం, జీడిపప్పులు వంటివి, కోసిన పండ్ల ముక్కలు, వేడి పాలు స్వామికి సమర్పిస్తారు.

### ప్రసాదం పరమ ఔషధం

బియ్యం, ధాన్యాలు, ఆవు పాల పదార్థాలు, ఔషధ గుణాలున్న వస్తువులు, వనస్పతులు, లవంగాలు, యాలకులు, తులసి, మిరియాలు... ఇవన్నీ శ్రీవారి ప్రసాదాల తయారీకి వినియోస్తారు. హింసలేని ప్రపంచాన్ని కోరుకున్న మహర్షులు నిర్దేశించిన ప్రసాదాలు ఇవి! ప్రసాదం అంటే ఆకలి తీర్చే ఆహారం కాదు! ప్రసాదాల్లో అనేకమైన ఔషధ గుణ పదార్థాలు ఉంటాయి. ఇవి మనిషిలో సాత్వికభావనను పెంపొందిస్తాయి. ఆధ్యాత్మిక చింతనను కలిగిస్తాయి. దినుసుల మోతాదు మహర్షులు నిర్దేశించిందే. ప్రసాదాలను స్వీకరించిన భక్తుల్లో భక్తిభావం పెరిగి.. కోపం, మోహం, మదం, ఈర్ష్య, హింస తొలగిపోతాయి. సహోదరభావం, విశ్వమానవ కల్యాణం కాంక్షించే గుణాలు అలవడతాయి. అదే శ్రీవారి ప్రసాద మహత్మ్యం అన్నది భక్తుల నమ్మకం కూడానూ.

### లడ్డూకు లైసెన్స్

తిరుమల వెంకన్న ప్రసాదం అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది లడ్డునే. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన శ్రీవారి లడ్డు ప్రసాదానికి కొత్త లైసెన్స్ లభించింది. గతంలో లైసెన్స్ అవసరం లేదని టీడీపీ అధికారులు తేల్చి చెప్పినప్పటికీ ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం లైసెన్స్ పొందటం విశేషం. అయితే, స్వామివారికి ఎం తో ప్రీతిపాత్రమైన కొన్ని ప్రసా దాలు కేవలం ఆలయ అధికారు లకు పరిమితం చేయడం సరి కాదు. భక్తులకు వీటని అందిం చాలని కోరుకుంటున్నారు.

– సత్యగోపాల్,
హైదరాబాద్

## శ్రీవారికి మూడు పూటలా ప్రసాద వై'భోగం'

రోజుకు మూడు పూటలా స్వామివారికి నైవేద్యం సమర్పిస్తారు. వాటిని బాలభోగం, రాజభోగం, శయనభోగం గా పిలుస్తారు.

★ఉదయం బాలభోగం : మాత్రాన్నం, నేతి పొంగలి, పులిహోర, దద్యోజనం, చక్కెర పొంగలి, శకాన్నం, రవ్వ కేసరి

మధ్యాహ్నం రాజభోగం : శుద్ధాన్నం (తెల్ల అన్నం), పులిహోర, గూడాన్నం, దద్యోజనం, శీర లేక చక్కెరన్నం

★రాత్రి శయనభోగం : మరీచ్యఅన్నం (మిరియాల అన్నం) దోసె, లడ్డు, వడ, శాకాన్నం(వివిధ కూరగాయలతో కలిపి వండిన అన్నం)

★అల్పాహారాలు : లడ్డు, వడ, అప్పం, దోసె



# సూర్య సినిమా




## కమల్ హాసన్237కు దర్శకులుగా మాస్టర్స్ అన్బరివ్

ఉలగనాయగన్ కమల్ హాసన్, ప్రస్తుతం దిగ్గజ దర్శకుడు మణిరత్నం డైరెక్షన్ లో మోస్ట్ అవైటెడ్ గ్యాంగ్ స్టర్ యాక్షనర్ థగ్ లైఫ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ జరుగుతోంది. మరోవైపు కమల్ హాసన్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కమల్హా సన్237కు సంబధించిన ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. కమల్హాసన్ 237కు ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్లు అన్బరివ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ విషయాన్ని కమల్ హాసన్ తెలియజేస్తూ.. 'ఇద్దరు ప్రతిభావంతులు, వారి కొత్త అవతార్లో కమల్ హాసన్237 దర్శకులుగా చేరడం గర్వంగా ఉంది. మాస్టర్స్ అన్బరివ్... రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్కి తిరిగి స్వాగతం' అని ట్వీట్ చేశారు. కమల్ హాసన్, ఆర్ మహేంద్రన్ తమ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే మరిన్ని వివరాలు తెలియజేయనున్నారు మేకర్స్.



## గుంటూరుకారంను ఫ్యామిలీతో సహా ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తున్నారు



సూపర్ స్టార్ మహేష్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృాఎష్ణ(చినబాబు) ప్రతిష్టాత్మకంగా నిర్మించిన భారీ చిత్రం గుంటూరు కారం . శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటించారు. హై ఎక్స్పెక్టేషన్స్ నడుమ సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైన ఈ చిత్రం తొలి రోజున రూ.94 కోట్ల వసూళ్లను సాధించింది రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో... నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. రాత్ర ఒంటి గంట షోస్ మిక్స్ డ్ టాక్ వచ్చింది. నేను క్రాస్ చెక్ చేసుకోవటానికి సుదర్శన్ థియేటర్ కి వెళ్లి సినిమా చూశాను. మహేష్ బాబుగారి క్యారెక్టర్ ను బేస్ చేసుకుని చేసిన సినిమా గుంటూరు కారం. తల్లీ, కొడుకు మధ్య ఉండే ఫ్యామిలీ ఎమోషనల్ మూవీ. కుటుంబం అంతా కలిసి చూసి ఎంజాయ్ చేసే సినిమా ఇది. క్లైమాక్స్ లో వచ్చే ఎమోషన్. చివరలో వచ్చే మాస్ సాంగ్ ఇలా అన్నింటిని ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. పండుగ తర్వాత సినిమా ఎంత కలెక్ట్ చేసిందనేది తెలుస్తోంది. మరో నాలుగు రోజులు పండుగ ఉంటుంది. బాగుండే సినిమాను ఎవరూ ఆపలేరు. అది చరిత్ర. ప్రతి ఏడాది సంక్రాంతికి నిర్మాతల మధ్య చిన్న పాటి వార్స్ అనేవి జరుగుతుంటాయి. ఇది వ్యాపారం. ఎక్కడ బిజినెస్ చాలెంజెస్ మాత్రమే ఉంటాయి.వరికీ ఎవరూ శత్రువులు లేరు అన్నారు.

# సీసా మూత ఇప్పమంటున్న నా సామిరంగ



కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్టైనర్ నా సామిరంగ. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెన్తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేసింది. పోస్టర్లు, టీజర్, ట్రైలర్కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి అందించిన పాటలు చార్ట్ బస్టర్గా అలరిస్తు న్నాయి. తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి 'సీసా మూత ఇప్పు' పాటని విడుదల చేశారు. కీరవాణి ఈ పాటని వుట్ ట్యాపింగ్ నెంబర్గా కంపోజ్ చేశారు. ఆస్కార్ లిరిసిస్ట్ చంద్రబోస్ అందించిన లిరిక్స్ మాస్ ని అలరించేలా వున్నాయి. మల్లికార్జున్, రేవంత్, సాయిచరణ్, లోకేష్, హైమత్, అరుణ్ కౌండియా కలసి ఈ పాటని చాలా హుషారుగా ఆలపించారు. ఈ పాటలో నాగార్జున డ్యాన్స్ మూ మెంట్స్ మాస్ని కట్టి పడేస్తున్నాయి. నాగార్జునతో అల్లరి నరేష్, రాజ్ తరుణ్ కలసి డ్యాన్స్ చేయడం ప్రేక్షకులకు కన్నుల పండగలా వుంది. ఈ పాటకు థియేటర్స్ దద్దరిల్లిపోవడం ఖాయం. మంచి ప్రేమ కథ, స్నేహం, భావోద్వేగాలు, మాస్, యాక్షన్ ఎలిమెంట్స్ కూడిన 'నా సామిరంగ' సంక్రాంతికి పర్ఫెక్ట్ మూవీ. ఈ చిత్రంలో నాగార్జున సరసన ఆశికా రంగనాథ్ కథానాయికగా నటిస్తోంది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్పై శ్రీనివాస చిట్టూరి హై బడ్జెట్తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవన్ కుమార్ సమర్పిస్తున్నారు.

## అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి ఆహ్వానం

అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ నిర్మాత అభిషేక్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ది కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2 వంటి పాన్ ఇండియా బ్లాక్బస్టర్లను అందించిన అభిషేక్ అగర్వాల్ .. పాన్ ఇండియా స్థాయిలో రూపొందించబడే కొన్ని ఎక్సయిటింగ్ ప్రాజెక్టను లైన్ అప్లో ఉంచారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి ఆహ్వానం అందుకున్నారు అభిషేక్ అగర్వాల్.



ఈ మహత్తర కార్యక్రమానికి ఆహ్వానించబడిన వారిలో మెగా స్టార్ చిరంజీవి, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, రెబల్ స్టార్ ప్రభాస్ వంటి ప్రముఖులు వున్నారు. ఈ ఆహ్వానం అందుకోవడం గౌరవంగా వుందని పేర్కొన్నారు నిర్మాత అభిషేక్ అగర్వాల్. అయోధ్యలోని శ్రీరామ మం దిర ప్రాణప్రతిష్ఠకు ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నాను. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రానికి వెళ్లి చరిత్రను తిలకించడం గొప్ప భాగ్యం. నా జీవితం భగవాన్ శ్రీరామునిచే ఆశీర్వదించబడింది, మర్యాద పురుషో త్తముని అపూర్వ ఘట్టాన్ని చూసే అవకాశాన్ని నాకు కల్పించింది" అని ట్వీట్ చేశారు నిర్మాత. ఇది ప్రతి హిందువు, భారతీ యుడు గర్వించదగ్గ సందర్భం. అయోధ్యలో రామ మందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జనవరి 22న జరగనుంది.



## హను-మాన్.. ఇది ప్రేక్షకుల విజయం

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హను-మాన్'. యంగ్ హీరో తేజ సజ్జ కథానాయకుడిగా ప్రైమ్షో ఎంటర్టైన్మెంట్పై కె నిరంజన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా చాలా గ్రాండ్గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అద్భుతంగా అలరించి ఎపిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. ఈ నేపథ్యంలో హీరో తేజ సజ్జా విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. చాలా ఆనందంగా వుంది. అన్నిచోట్ల నుంచి ఎక్స్ట్రార్డినరీ రెస్పాన్స్ వస్తోంది. ప్రేక్షకులంతా చాలా గొప్ప ఆదరిస్తున్నారు. బయట భాషల నుంచి వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే చాలా సర్ప్రైజింగా వుంది. నేను ఎవరో తెలుగు ప్రేక్షకులకు పరిచయం వుంది. కానీ ఇతర భాషల వారికి నేనెవరో కూడా తెలీదు. ఇలాంటి వారి నుంచి వస్తున్న గొప్ప స్పందన చాలా సంతోషాన్ని ఇస్తోంది. ఇంత ఎక్స్ ట్రార్డినరీ ఓపెనింగ్స్, నెంబర్స్ చూస్తుంటే చాలా ఆనందంగా వుంది. హనుమాన్ నా కెరీర్ లో బెంచ్ మార్క్ చిత్రంగా నిలిచిపోతుంది. ఈ విజయం ప్రేక్షకులందరిది. అందరూ గొప్పగా ఆదరించారు. మంచి సినిమా వస్తే ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారనేదానికి హను-మాన్ నిదర్శనం. ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు. ఏదో ఒక దైవశక్తి మమల్ని నడుపుతుందని బలంగా నమ్ముతున్నాను. చివరి పది రోజులుగా అసలు ఒత్తిడి తీసుకోలేదు. ప్రతిది అనుకున్నట్లుగా జరుగుతుందని నమ్మకం పెట్టుకున్నాం. ఇప్పుడు థియేటర్స్ ప్రతి ఆటకి పెరుగుతున్నాయి. ఇది తప్పకుండా నాలుగు వారాలు పైగా రన్ వుండే చిత్రమని ముందే బలంగా నమ్మాం. ఈ వారం చూడని మరో వారం ఖచ్చితంగా చూస్తారని భావించాం. మా నిర్మాత నిరంజన్ రెడ్డి మాపై చాలా నమ్మకం ఉంచారు. దర్శకుడు, నిర్మాత నమ్మకం చూసి నేను మరో చిత్రం కమిట్ అవ్వలేదు. ఈ మధ్యలో ఏదైనా చిత్రం చేస్తే దాని ప్రభావం ఎంతో కొంత హనుమాన్ పై పడే అవకాశం వుంది. అలాంటి అవకాశం లేకుండా బలంగా నమ్మి హనుమాన్ చేశాను. ప్రేక్షకులతో కలసి ప్రిమియర్స్ చూశాను. వారి అద్భుతమైన స్పందన చూసి నా బరువంతా దిగిపోయినట్లు అనిపించింది. విజయాన్ని ఆస్వాదిస్తూనే సినిమాని ఇంకా ఎక్కువ మంది ఆడి యన్స్కు చేరువ చేయడానికి గురించి ఆలోచిస్తున్నాం. బెంగళూరు, చెన్నై, ముంబై వెళ్తున్నాం. యూస్ వెళ్ళే ఆలోచన కూడా వుంది. హను మాన్ అన్నీ ఒరిజినల్ గా చేసినవే. అండర్ వాటర్ సీక్వెన్స్, క్లైమాక్స్ లో గాల్లో వుండే సీక్వెన్స్ ఇవన్నీ రియల్గా చేశాం. ఎయిర్ సీక్వెన్స్లో పొద్దున్న మేకప్ వేసుకొని రోప్ ఎక్కితే మళ్ళీ సాయంత్రానికి దిగేవాడిని.



## సంక్రాంతి భామ ప్రీతి అసరానీ





## 19 నుంచి నితిన్ ఎక్స్ట్రానరీ మ్యాన్ స్ట్రీమింగ్

నితిన్ హీరోగా నటించిన కమర్షియల్ ఎంటర్ టైనర్ ఎక్స్ట్రార్డినరీ మ్యాన్ డిజిటల్ ప్రీమియర్ కు రెడీ అయ్యింది. ఈ సినిమా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో ఈ నెల 19వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఎక్స్ట్రానరీ మ్యాన్ సినిమాను శ్రేష్ఠ్ మూవీస్, రుచిరా ఎంటర్ టైన్ మెంట్స్ సంయుక్తంగా నిర్మించాయి. సుధాకర్ రెడ్డి, నికితా రెడ్డి



నిర్మాతలుగా వ్యవహరించారు. వక్కంతం వంశీ దర్శకత్వం వహించారు. శ్రీలీల హీరోయిన్ గా నటించగా..ఇతర కీలక పాత్రల్లో రాజశేఖర్, రావు రమేష్, బ్రహ్మాజీ, సంపత్ రాజ్ కనిపించారు. గత నెల 8వ తేదీన థియేటర్స్ లో రిలీజైంది ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమా. జూనియర్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీలోకి వచ్చిన అభినయ్ అనే ఓ కుర్రాడు హీరోగా ఎదిగేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేశాడు అనేది ఈ సినిమా కథ. కామెడీ, మంచి మ్యూజిక్, యాక్షన్ ఎలిమెంట్స్ తో తెరకెక్కిన ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమా ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేసింది. ఇప్పుడు డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో మరింత మంది ఆడియెన్స్ కు ఈ సినిమా రీచ్ కానుంది.




TFPC
TELUGU FILM PRODUCERS COUNCIL
తెలుగు చలనచిత్ర పరిశ్రమ

## తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి

మైత్రి మూవీస్ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్పి వారు హనుమాన్ సినిమా 12-01-2024 నుండి ప్రదర్శన కొరకు తెలంగాణాలో కొన్ని థియేటర్లు వారితో అగ్రిమెంటు చేయడం జరిగింది. కానీ ఆ థియేటర్ల వారు ఈ అగ్రిమెంటు ను బేఖాతరు చేస్తూ నైజాం ఏరియా థియేటర్ల లో ఈ సినిమా ప్రదర్శన చేయ లేదు. దీని విషయమై మైత్రి మూవీస్ డిస్ట్రిబ్యూటర్స్ మరియు నిర్మాత నిరంజన్ రెడ్డి గార్లు ఫిర్యాదు చేయడం జరిగింది. థియేటర్లు అగ్రిమెంటు ప్రకారం హనుమాన్ సినిమా ప్రదర్శన చేయకపోవడం వలన డిస్ట్రిబ్యూటర్లకు, నిర్మాతలకు అపార నష్టం జరిగింది. కాబట్టి ఈ థియేటర్లు వెంటనే హనుమాన్ సినిమా ప్రదర్శనను ప్రారంభించడంతో పాటు ఇప్పటి వరకు జరిగిన నష్టం భరించాలి.

థియేటర్ల వారి ఇటువంటి చర్యల వలన తెలుగు సినిమా పరిశ్రమ మనుగడకే ప్రమాదం. థియేటర్లు వారు చేసిన ఈ చర్యను తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి తీవ్రంగా ఖండిస్తూ మరియు ఇటువంటి అనైతిక చర్యలను నిరసిస్తూ నమ్మకం నైతికత నిబద్ధత న్యాయం ఆధారంగా ముందుకు నడిచే యావత్ తెలుగు చిత్ర పరిశ్రమ న్యాయానికి విరుద్ధంగా వ్యవహరించిన సదరు ప్రదర్శకులు వారి పూర్వ ఒప్పందాన్ని గౌరవిస్తూ హనుమాన్ సినిమాకి సత్వర న్యాయం చేయాలనీ తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి కోరుచున్నది.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**